ఈ సంపుటిలో

రక్తస్పర్శ

ఇతర కథలు

'శారద'

'హంస' ప్రచురణలు

ప్రథమ ముద్రణ
నవంబరు 1955
రూపాయి పావలా
వై శ్రీ ప్రెస్ —
విజయవాడ - 2

ప్రతులకు:
దేశికవితామండలి, విజయవాడ-

వింతలోకం

ఆ వేళ పత్రికకోసం లేదా, రామారావుగారికోసమో ఎదురుచూస్తూ కూర్చున్నాను. ఎందు వేరంటే - వారాం రావైనా, పత్రికైనా ఒకటే. అడ్వర్‌టైజ్ మెం లగాయితు తాజా వార్తలక్రింద కాళీస్థలంవరకూ ప్రతి వొప్పజెప్పగల మనిషి వాడు. మా ఆవిడ ఉదయం పను లలో నిమగ్నమైవుంది. ఆమె లోకం అంతవరకే పరి మితమైవుంది. అలాగు ఆలోచిస్తే, ఎవరిలోకపు పరి మితులు వాళ్లకే వుంటాయి గావును! యుద్ధాలు చేసే వారికి ప్రపంచమంతా యుద్ధరంగంగా కనపడవచ్చు. సెక్సుసినిమాలు చూసేవారికి ప్రపంచం అంతా గాద గర్తెలతో నిండివున్నట్లు తోచవచ్చు. రాష్ట్రీయ రాజ కీయాలలో మునిగితేలే వారికి, ఇంకోలోకం కనపడక పోవచ్చు.

నాకైతే, ప్రొద్దున్నే పత్రిక చదవడం, పదిగంటలు కాగానే కాసిని మెతుకులు వేసి ఆరకుండా బ్యాంకికి పరిగెత్తటం; ఐదుగంటలకు తిరిగి, ఇల్లూ, భార్యా; తర్వా తొ ఒక్కొక్కనాడు సినిమా - ఇంతే!

అయింది. పత్రిక యింకా

[illegible] రొప్పుతూ [illegible]తూ సరిగేస్తు

[illegible]చేతిలో పత్రిక నలిగి [illegible]యి, ఓమూల

[illegible]స్తోంది.

రామారావు సన్న కుర్చీలోనుండి [illegible]జం పట్టుకుని లేవనెత్తి నిల్చోబెట్టి, "ఏరా! ఏమిటి ఇంకా ఇక్కడ కూర్చున్నావు? మావాళ్లు ధోరణిలో నే వున్నావా?... ఏం చేస్తున్నావురా... నువ్వు! ఈ మూలల [illegible] కూర్చుని జపం చేస్తున్నావా – లోకం మునిగిపోతూ ఉన్నా?" అన్నాడు. రాజకీయ నాయకులు అప్పుడప్పుడు ఉద్రేకంతో ఇట్లానే ఉపన్యసిస్తూ ఉంటారు. ఆ జపం [illegible] [illegible]నుకుందేమోనని, "[illegible] [illegible]శేషం ఏ [illegible] – ఈ [illegible]? ... అన్నట్టు [illegible] ఇవాళే [illegible] అమర్చారటగా! [illegible] యుద్ధం ప్రారంభించారేమో కొంపతీసి?" అని అడిగాను ఒక్కంగున.

[illegible] ఏదో అనబోయి [illegible] అనిప [illegible] రామారావు [illegible] [illegible] [illegible] నుంచుం[illegible].

రామారావు కాఫీగ్లాసు తీసుకొ[illegible]. పత్రిక [illegible] [illegible] చదివా[illegible]. "[illegible] [illegible] [illegible] [illegible] గ్రహాలలో [illegible] [illegible]."

అప్పటివరకూ నిశ్శబ్దంగా వున్నానుగాని, ఈ మాట వినగానే ఉలిక్కిపడి "ఏమిటి! పూర్తిగా చదువు" అన్నాను. పత్రిక మొదటిపేజీ అంతా ఆ వార్తా సంబంధించే వున్నది.

రామారావు నన్ను ఎగతాళి చేస్తున్నట్టు ఒక మాపు చూసి చదవసాగాడు. "బొంబాయి, కలకత్తా, మద్రాస్, చికాగో, లండన్, మాంచెస్టర్, బెర్లిన్, పారిస్, మాస్కో, టోకియో, చుంకింగ్ మొదలైన ప్రధాన నగరాలలోగల నక్షత్ర పరిశోధనాలయాలలో కొన్ని సూక్ష్మమైన వాతావరణ సూచక యంత్రాలు నిన్నరాత్రి అకస్మాత్తుగా ఆగిపోయినాయి. అవి ఇలా ఆగిపోవడం భూమ్యాకర్షణమీద సూర్యునిగల ప్రభావం తగ్గటాన్ని నిరూపిస్తున్నదని ప్రపంచ విజ్ఞానవేత్తలు భావిస్తున్నారు. ఇందుకు కారణం ఇంకా బోధపడక పోయినా, ఈ పరిస్థితివల్ల భూమికి, సౌరకుటుంబంలోని ఇతర గ్రహాలకీ, వాటి ఉపగ్రహాలకీ అత్యంత ప్రమాదం సంభవించగలదని కొన్ని ప్రాంతాలలోని విఖ్యాత శాస్త్రజ్ఞులు ప్రకటించారు. విజ్ఞాన శాస్త్రజ్ఞులలో అగ్రగణ్యుడూ, ఖగోళ పరిశోధకులలో నిపుణుడూ అయిన [illegible]......కేసు చికాగోలో [illegible] [illegible] వివరించారు. సూర్యునికి కొన్ని కోట్లమైళ్ళ

దూరంలోవున్న ఒకనక్షత్రం ఊహించనిగాని కొన్ని కారణాలవల్ల సూర్యునివైపుగా రావడంవల్ల, ఆ నక్షత్రపు ఆకర్షణకి లోబడి, సూర్యుడు అతివేగంగా శూన్యంలోకి పారిపోతున్నట్టు కనుక్కోబడింది. సూర్యుడు ఇప్పటికీ ఆ నక్షత్రం వైపుగా ప్రయాణంచేస్తూ, తనచుట్టూ పరిభ్రమిస్తూన్న గ్రహాలనుగూడా లాక్కుపోతున్నాడు. కాని, సూర్యుని ఆకర్షణ శక్తికి పరిమితి, నిర్దిష్టస్థానం ఉన్నవి. ఆ స్థానాన్ని సూర్యగోళం కొద్దిరోజులలో దాటుతుందని అంచనా వేయబడింది. ఇందువల్ల సౌర కుటుంబంలోని గ్రహాలన్నిటిలోనూ 'జీవం' తో కలకలలాడుతూవున్న భూమికి ముఖ్యావసరమైన ఉష్ణం క్షణక్షణం తరిగిపోతున్నది; రెండు మూడు రోజులలోగాని, వారంరోజులలోగాని భూమిపై అతి భయంకరమైన మంచు తుఫాను సంభవించగలదని ఊహించబడుతున్నది. లక్ష సంవత్సరాలక్రితం భూమికి ఇలాంటి హిమయుగం గడచింది. ఈ పరిస్థితుల్లో మనుష్యులు బతకడం అసంభవం."

రామారావు, పత్రిక చదివి వినిపించి, "పద! ఇవ్వాళ, ఆలోచించటమా రేడియో 'X' బకోశ్య సారి ఈ వార్తల్ని వినిపిస్తుందిట. ఇక్కడేం చేస్తాం. పద" అన్నాడు.

నేను బయల్దేరబోతూంటే మా ఆవిడ "ఏమండి, ఇల్లూ వాకిలీ ఏంగావాలండీ ఇట్లా వానితేసి.. తే?" అని

ఏడుపు గొంతుకతో అంది. దానికి దిగులుగా వుంది యీ సమాచారం విన్న తర్వాత.

నేను ఎక్కడలేని ఫిలాసఫీ ఉపదేశించకపోతే ఆవిడ ప్రాణం నిలిచేట్టు కనుపించలేదు. "హూంతూ... పిచ్చిదానా! ప్రపంచంలో జనకోటి [illegible] ఈ సమయంలో [illegible], నే నున్నా! [illegible]? వాకిలేముంది? ... అది సరేగాని [illegible] కానియ్యి..." అని మామూలు ఫిలాసఫీ చెప్పి రామారావు వెంట బయల్దేరా. వాతావరణంలోని [illegible] మార్పు బయట అడుగు పెట్టింతర్వాతగాని బోధపడలేదు. అది చలికాలపు వేసవి. అప్పుడు ఉదయం 11 గంటలు. ఎండ నెత్తి మాడ్చేస్తుండాలసింది. కాని, శీతాకాలపు సాయంత్రంలా గాలి చలి వేస్తూవుంది. రామారావు నేనూ ఒకర్నొకరం ఐదునిమిషాలపాటు నిర్ఘాంతపోయి చూసుకున్నాం. వెళ్ళి ఇండ్లకెళ్ళి రెండు ఉల్లెన్ స్వెట్టర్లు తొడుక్కుని బయల్దేరాం. [illegible] ఈ [illegible] చెప్పలేకపోయింది.

౨

[illegible]

యేమో! మానవుడు లక్షల సంవత్సరాలుగా విశేష శ్రమకోర్చి నిర్మించిన ఈ నాగరికత ఇలా ధ్వంసం కావలసిందేనా? భీకర జంతుసముదాయాన్ని ఎదుర్కొంటూ, నశిస్తూ, మధ్యమధ్య భూకంపాలు, అగ్ని ప్రమాదాలు తప్పించుకుంటూ, మానవుడు మెల్లిగా అనంత కాలపరిణామంలో తన వ్యగ్రకోపాల్ని అణచుకొని, సహనమూ సాంఘిక బుద్ధి బలపర్చుకుని నిర్మించిన ఈ నాగరిక సౌధం చిహ్నమైనా మిగలకుండా నశించవలసిందేనా !

రామారావు ఆకాశంవేపు చూశాడు. నేనూ చూశాను. సరిగ్గా ఆ క్షణాన ఈ భూమిమీద కొన్ని లక్షలమంది వివిధ ప్రదేశాల్లో అలా చూస్తూ వుండి వుంటారు. ఆకాశం నీలంగానూ నిర్మలంగానూ ఉంది. కాని - ఏవో విపరీతమైన కాంతులు అటూ యిటూ ఊహాతీతమైన వేగంతో సంచరిస్తున్నాయి. సూర్యుడు నడినెత్తిమీదవున్నా, తాపమూ లేదు, వెనకటంత కాంతీ లేదు. ఏమిటో ఈ ప్రళయం!

సరిగ్గా రేడియోలో ఇదే సందేశం వినిపించింది. పెద్ద బజారంతా కిక్కిరిసిపోయింది. ప్రజలు ఆదుర్దాగా, కళ్ళు పెద్దవిచేసుకుని రేడియో లౌడ్‌స్పీకర్ని చూస్తూ వాళ్ళంతా చెవులు వేసుకొని వింటున్నారు. వాళ్ళల్లో

నే నెరిగినపాళ్ళెంలోవుంది వున్నారు. గొంపసీయులైన పెద్దలూ, ఇతరుల్ని లెక్కచెయ్యని నాస్తిక్యా, వ్యాపారంలో లక్షలార్జించిన లక్షీస్వరూపులూ దేవాలయాలకి ఆస్తులు రాసిచ్చిన పుణ్యాత్ములూ అందరూ, అన్ని రకాల గర్వాలూ విడిచి ప్రళయం కోసం ఎదురు చూస్తు న్నారు. ఈ నిలువనోయలేకున్న ఆస్తినీ, దాచుకొన్న డబ్బునీ, కట్టి చుకొన్న మేడల్ని [illegible] నాణ్ని, భావ్యాన్ని - ప్రళయానికి [illegible] దిగులుపడుతూ చూస్తున్నారు. [illegible]; "భూమికీ ఇంత ప్రమాదం సంభవిస్తుందని ప్రపంచం అనుకున్నదానికన్నా ఇంకా ఎక్కువగా [illegible]. సూర్యగోళం విస్ఫోట [illegible] రాళ్ళంలోకి పారిపో [illegible] ఈ వేళ ఎవరికి [illegible] తెలుస్తున్నది. [illegible] ఫ్రాన్సు, అమెరికా సయుక్త రాష్ట్రాలూ, రష్యా, చైనా, ఇండో చీనా ప్రభుత్వాల అధినేతలు నేడు ఉదయం [illegible] ఇండోచీనా యుద్ధాన్ని ఆపివేశారు. [illegible] యూరపు నుంచి భయానకమైన వార్తలు వస్తున్నాయి. అంతర్జాతీయ శాస్త్రజ్ఞుల సలహా యూరపు [illegible], అమెరికన్, రష్యన్ [illegible], రాజ్యాలు, [illegible] ధ్రువ [illegible], [illegible] నా [illegible] కి పారిపో [illegible]

ఆకాశమంతా విమానాలతో నిండిపోయింది. ఇంగ్లండ్ ఉత్తర భాగంలోనూ, స్కాట్‌లాండ్‌లోనూ మంచు తుఫాను అప్పుడే ప్రారంభమైంది. ఉత్తరధృవ ప్రాంతానికి సమీపానగల ప్రదేశాలన్నీ ప్రాణి నిలవడానికి వీల్లేని భయంకర హిమపాతానికి లోనయినాయి అని తెలుస్తున్నది. దూరప్రాచ్యంలో ఏ ప్రాంతం నివాసయోగ్యం అన్న విషయం అతి రహస్యంగా వుంచబడింది" రేడియో వార్తా ప్రసారం పూర్తికాగానే ప్రజాసమూహం కలవరపడుతూ తమఇళ్ళకు పోతున్నారు. పదేసిమంది గుంపులుగా కలిసి రొటీన్ పనులు మరిచిపోయి ద్వేషాలూ స్వార్థాలూ వొదులుకుని ఏమిటి - ఏం జరుగుతుంది? ఇందులోంచి తప్పించుకొనే మార్గం లేదా? అని ఆలోచిస్తున్నారు.

మే మిద్దరమూ ఆకాశంవేపు చూస్తూ, మనస్సుకూ ఊహాలకీ అందని ఈ అనంత విశ్వాన్ని గురించి ఆలోచిస్తూ, మా మిడిమిడిజ్ఞానాన్ని మా చుట్టూ చేరి వింటున్న పదిమందికీ పంచిపెట్టుతున్నాం. ఆకాశం ఎక్కడకెక్కడ నల్లబడుతూవుంది. గాలిహోరు ఎక్కువ అవుతోంది. గగనపథమంతా ఏవో విచిత్రగతులతో, నిరతి వేగాలతో ప్రయాణించే నెబ్యూలాలతో గందరగోళంగా వుంది. ఏ క్షణాన వుత్పాతం జరుగుతుందో అని ఒళ్ళు గగుర్పొడుస్తూవుంది.

మేము ఒక హోటల్లోకి వెళ్లి కణకణలాడుతున్న కుంపటిదగ్గిర కూర్చున్నాం. బయట ఏదో ఘోష విన పడుతోంది. కొండలు కదులుతున్నప్పుడు, సముద్రాలు పొంగినప్పుడు ఇలాంటి శబ్దాలే వినిపిస్తాయేమో! రామా రావు మెల్లిగా రామనామ స్మరణ ప్రారంభించాడు. నాకు నవ్వొచ్చింది.

“ఏంటా నవ్వుతావు!” అని గదిమాడు రామా రావు.

నాకు చాలా కసిగా ఉంది. “ప్రపంచములో జీవ రాసులు అన్నీ నశించినా ఈ ప్రళయంలో నీ ఒక్కడి పాపాలు మాత్రం పోవాలని నువ్వు రాముణ్ణి ప్రార్థించటం చాలా ఆశ్చర్యంగా తోస్తుంది! ఇన్ని లక్షల జీవరాసుల్లో, మానవుడి పాపాలూ, పుణ్యాలూ లెక్కలు తయారుచేస్తూ శిక్షలు విధిస్తూ, తనని స్మరించిన వాళ్ళకే తనవల్ల మాత్రం క్షమిస్తూ కూర్చోవటమేనా నీ రాముడికి ఉద్యోగం? దేవుడు దుష్టుల్ని మాత్రమే శిక్షించాలనే నియమం గల వాడైతే, ఈ ప్రళయం ఏమిటి? చెప్పు!” అని నిల దీశాను.

[illegible] తలెత్తి చూసి, “[illegible] [illegible]!” [illegible].

"అలాగని - పాపం చేసేవాణ్ణి చెయ్యనివ్వ వేం? చచ్చేవాణ్ణి చావనియ్యక మందులకోసం మంత్రాల కోసం పరిగెడుతావేం? కాస్త అన్నం దొరిగేప్పకే కర్మ అని చూసుకుంటావ్! భేష్" అని వదనకి ఫుల్‌స్టాప్ పెట్టి "పద, ఇంటికిపోదాం. చలి ముసురుకొంది. మంచు తుపాను ఏ నిముషాన ముంచుకువస్తుందో! ఆఖరుసారిగా ఇల్లూ వాకిలీ ఒకసారి చూసుకోవాలి. లే! ఈ గాలి ఇంకా ఎక్కువ అయితే మనం బయటకైనా వెళ్ళలేం" అన్నాను. రామారావు మాట్లాడకుండా బయల్దేరాడు. వాడింకా పెళ్ళి పెటాకులూ కాలేదు. దూరపు బంధువులున్నారుగాని ప్రస్తుతం నా అన్నవాళ్ళెవరూ లేరు. ఆస్తి చాలినంతవుంది. వాడికి నిన్నటిదాకా ఎంత ఆశ - జీవితం మీద! పెళ్ళిచేసుకోవాలని, పిల్లల్ని కనాలనీ, లోకాన్నేదో ఉద్ధరించాలనీ బోలెడు ఆశయాలతో ఎప్పుడూ కలవరిస్తూండేవాడు. అవన్నీ ఏమైనాయి ఇప్పుడు! నాకుమాత్రం! - నాకూ కోర్కెలున్నై. నాకొక్కడికేనా! లోకంలో ప్రతివాడికీ, సన్యాసుడు లగాయతు సంసారివరకూ, మోక్షార్థుల మొదలుకొని మాపూరి మునిసిపల్ ఉద్యోగులవరకూ అందరికీ తీరని కోర్కెలున్నాయి. అవన్నీ ఏమైపోయినాయి! ఒక్కొక్కళ్ళ చూంటే పావల్నించేసి! వెన్నెల ఘోషిస్తున్నాం. చాలు, ఏ కారణము! యుద్ధప్రయత్నాలు, రాజకీయులు, నాయకులు,

పుణ్యాత్ములూ, జర్నలిస్టులూ, సైంటిస్టులూ, ప్రధాన మంత్రులూ అంటూ ఒక్కసారిగా,...నశించవలసిందే!

ఆలోచనలు తెగవు. కాని, మెల్లిగా తెంచు పని ఇంట్లోకొచ్చి పడ్డాం. మా ఆవిడ పలుకరించింది. ఉష్! తలుపు మూసేదాకా మేం మూకస్వరం ప్రయోగం చెయ్యాల్సి వచ్చింది. పైశాచికంగా పిస్తోంది. అప్పటికింకా సాయంత్రం ఆరుగంటలన్నా కాలేదు - అయినా చీకటి దట్టంగా వ్యాపించింది. భోజనానికి కూర్చుంటూ రామారావు రేడియోకి చెవులు ఒగ్గి పెట్టుకున్నాడు. నాకూ విచారం ఆగలేదు. పైకి ఏమనం ఏడవలేము గాని ఆ రాత్రల్లా మౌనంగా భయపడుతూ కూర్చున్నాం. బైట హోరుగాలి. ఆకాశంలో గ్రహ గోళం క్షణంక్షణం అధికమౌతూంది. ఆరాత్రి ఈ విశాలమైన సుందరప్రకృతినీ నశింపచేసే ప్రతీ వ్యక్తి ఘోర సంఘ మరణాన్ని ఎదురుచూస్తూ మేలుకొని గడుప్పున్నాడు. ఉన్న మహారాజులు విమానాల్లో రాకెట్లలో ధ్రువప్రాంతంలోగల ఏదో రహస్యప్రదేశానికి వెళ్ళిపోతున్నారట. స్వార్థం. మనిషి అంతరించేవరకూ స్వార్థం నశించదుగాబోలు. కాని ప్రతివాడికీ [illegible], మన వంటి ఇంకా [illegible] ఆ [illegible]!

3

గంటలు గడిచి తెల్లవారిందని ఊహించుకుని బైటికి వెళ్ళటానికి ఉద్యుక్తులమైనాం. కొద్దిగా చీకటితగ్గి వెల్తురు వొచ్చింది తూర్పున. కిటికీ సందుల్లోంచి సూర్య బింబాన్ని ఆతుర్దాగా చూశాను. ఎర్రటి అగ్నిగోళంలా కన్పిస్తూంది. ఇదివరకు గ్రహణంరోజున మసిపూసిన అద్దం పెట్టుకొని చూస్తే అట్లా కనపడేది. గాలివేగంగాని, చలి ఉష్ణోగ్రతంగాని ఒక్క రవ్వకూడా తగ్గలేదు. పైగా ఎక్కువౌతున్నాయి. కిటికీ సందుల్లోంచి కనిపిస్తున్నంత మేర ఆకాశం అంటూ లెక్కలేనన్ని జాజ్వల్యమాన మైన ఉల్కలు - జ్యోతిర్మయమైన నెబ్యూలాలు సమూహంగా నిండి భయంకరంగా వుంది. కొన్ని గంటలసేపు యీ గాలి యింకా యిలాగే వుంటే రక్తం గడ్డకట్టి ఎక్కడి ప్రాణి అక్కడే జడమైపోతుంది. ఇంకొక ఇంకో సంగతి జ్ఞాపకం వొచ్చింది. పత్రికలు వొస్తాయా ఇవ్వాళ?...ఎలా వొస్తాయి? కాని రావాలనేకోర్కె మాత్రం పోలేదు. మామూలుగా వచ్చే పత్రికల వార్తలు, [illegible] కదా! ఎట్లాగైనా ధైర్యం చిక్కబట్టుకుని [illegible]

గూడా తాగాలాయె. హోటల్ యజమాన్లు ఎన్ని ప్రళయాలు సంభవించినా కాఫీ అందిస్తారనిగా — ప్రతీతి!

రామారావు నా పక్కనే కూర్చున్న కిటికీలోనుంచి ఆకాశంవేపు చూస్తున్నవాడల్లా—ఉలిక్కిపడి "చూడు... చూడు..." అన్నాడు కంగారుగా. ఒక బ్రహ్మాండమైన తేజోమండలం — భూమిమీదికి అతివేగంగా వొచ్చి పడిపోయింది. దానివల్ల ఏమైనా ప్రమాదం జరిగిందో లేదో అప్పుడు నేను ఊహించలేనుగాని, అదొక ఉల్క—అని మాత్రం పోల్చుకున్నాను. రామారావు మెల్లిగా లేచి నిలబడి "పేపరుకోసమన్నా బజారుకి పోవాలిగదా! కనీసం ఎక్కడైనా రేడియో ఐనా వినాలా!" అన్నాడు.

"నిజమే" అన్నాను.

మా ఆవిడ, "ఎక్కడికీ పోవద్దండీ. మీకు పుణ్యం వుంటుంది..." అని ఏడ్పు లంకించుకుంది. ఆవిణ్ణి అతి కష్టంమీద సముదాయించి, ఎప్పుడో కొన్న పాలడబ్బా పుణ్యమా అని కాస్త కాఫీ కాయించుకు తాగి రెండు ముఖాలకు దుప్పట్లు కప్పుకుని జాగ్రత్తగా బయల్దేరాం. నీరెండ కాస్తూవుంది. ఇంచుమించు వెన్నెలలాగుంది. గాలి ఈదురుకు పూరిళ్ళూ, రేకుల షెడ్లూ ఎగిరిపోయినాయి గావును, నిరాశ్రయులైన ప్రజలం దాబాల్లో చేరి చలికి వొణుకుతున్నారు. ఏ క్షణానైనా సంభవించగల మృత్యు

ప్రకోపం స్పష్టంగా వుంది జీవకోటి. మాకన్న సాహసవంతులు ఇప్పటికే బజారులో హోటల్స్‌లోకి చేరారు. రేడియో చాలా గొడవ గొడవగా వినిపిస్తూ వుంది. వాతావరణం సరిగా వుంటేనే అంతంత మాత్రంగా వినిపించే రేడియో ప్రసారాలు విపరీతమైన ఈ గందరగోళంలో సరిగా వినిపించమంటే ఎలా? ఎలాగో... రేడియోలో వినిపించిన మాటల్ని కూర్చుకుని అర్థం చేసుకుంటున్నాం. అధ్యక్షుడు ప్రజలకి వేడి కాఫీ అందిస్తున్నాడు. అదంతా ప్రజలమీద ప్రేమవల్ల కాకపోవచ్చు. కాని-ఏమయితేనేం? కాఫీ ఇస్తున్నాడు గనక అతన్ని లోలోపల అభినందించాం. భవిష్యత్తు అనేది ఏమీ లేదని స్పష్టమైనప్పటికీ కూడా మనిషికి యింకా భవిష్యత్తుమీంద గల విశ్వాసానికి ఆశ్చర్యపడుతూ, రేడియో వార్తలు వింటున్నాం.

"దూరప్రాచ్యానికి, వెళ్ళాలని బయల్దేరిన మూడు పి.ఏ.ఏ. విమానాలు, ఉధృతమైన హిమోత్పాతానికి గురై ఛిన్నభిన్నమైపోయినట్టు తెలుస్తూంది. ఇప్పటికే ఉత్తర అమెరికా, యూరోప్, ఇంగ్లండ్, రష్యా, చైనాల్లోని ఉత్తర ప్రాంతపు భూభాగాలు దట్టమైన మంచుతో కప్పబడిపోయినాయి... సోదరులారా! మీకు దగ్గరలో కొండగుహలు ఉన్నట్లయితే తక్షణం వాటిల్లోకి వెళ్ళి

పోండి. బతికితే బతకవచ్చు. కాని నిశ్చయంగా చెప్ప లేము. వెళ్ళండి...ఢిల్లీనుంచి రేడియో ప్రసారం ఇంతటితో విరమిస్తున్నాం..." అరక్షణంసేపు ఆగిపోయిన రేడియో గొంతుక మళ్ళీ ఆరంభించింది: "హిమాలయ పర్వతశ్రేణిలో అసాధారణంగా వీస్తున్న మంచుతుపానువల్ల గంగా సింధు మైదానం, దట్టమైన మంచు పట్టి..." రేడియో ప్రసారం ఆగిపోయింది.

౪

మనుష్యులు, గందరగోళంగా పారిపోతున్నారు ఈ క్షణంలో వీళ్ళకి ఏ ఆశయమూ, ఆదర్శమూ లేదు. ఎక్కడికి పోవాలో ఏం చెయ్యాలో తెలియదు. అక్కడ్నుంచి పారిపోవటమే వాళ్ళ లక్ష్యంగా సుస్పష్టంగా కనిపిస్తోంది. అందరు సమానంగా పరిగెడుతున్నారు. పిక్క బలం లేని ముసలివాళ్ళూ, చిన్న పిల్లలూ, అనాథలు రోగ[illegible]కొంటూ, [illegible]; చీకటి, ఆకాశంనిండా పరచుకున్న కాంతుల; ఎర్రని సూర్యుడు కొండెక్కిన దీపంలా కనిపిస్తు[illegible] వెన్నెలలా వుంది ఎండ.

వాళ్ళని కబళిస్తున్న ఆ మృత్యుభూతానికి మాత్రం తరతమభేదాలు లేవు. కులాలు, దేశాలూ, జాతులూ ఖండాలూ, అనే భేదం లేకుండా, ఆ సర్వ మృత్యువునుండి తప్పించుకోవాలని కాలాన్ని దూరంలో జయించాలనో లేక దూరాన్ని కాలంలో జయించాలనో పరుగెత్తుతున్నారు అంతా! బలహీనులు, రోగిష్టులు, గాలితలూ, మృత్యుదేవతకి మొదటే బలిఅయి పోతున్నారు. మంచు కనుగునూ, ఇళ్ళనూ, రోడ్లనూ, హిమమయం చేస్తున్నది. పక్షులు ఎగిరేవి ఎగురుతున్నట్టే నేలకూలి పోతున్నాయి.

ఉత్తరాన్నించి, మంచు తుపాను సాగింది. ఇక... ఈ నాగరికత, ఈ ఆటంబాంబులు, నూరు ఇరవైఐదు అంతస్థుల మేడలు, కోటీశ్వర్ల కృత్రిమ సంస్కృతులూ, ఉద్గ్రంథాలు, అన్నీ సమాధే!

నేనూ రామారావు జనసమూహంలో విడి పోయ్యాం. నేను, పరుగెత్తుతున్నాను. భార్య ఏమైందంటారా?...ఏమో! నాకేం జ్ఞాపకం లేదు. [illegible]మాత్రం ఆ జనసముద్రంలో పడి [illegible] [illegible] వెళ్ళ దూరంలోవున్న కొండకేసి [illegible]ను.

కున్న నిముషం వరకూ నాకు బాగా జ్ఞాపకం వున్నది... అప్పుడు సూర్యుడు అస్తమిస్తున్నాడు. ఉత్తరదిశ అంతా నల్లగా, మంచుగోడ ముద్ద కట్టినట్లుంది.

౨౨

నేను మెల్లిగా మేల్కొన్నాను. సంవత్సరాల తరబడి పెట్టెలో ఉంచిపెట్టిన శవం, మేల్కొంటే ఎలా వుంటుందో? – అట్లా వుంది నాకు. నెత్తని సూర్య రశ్మికి చుట్టూరా కొండల్లా పేరుకొనివున్న మంచు కరిగి కృష్ణలై, గోదావరులై ప్రవహిస్తోంది. గుహలోకి కొద్ది కొద్దిగా వేడి వెలుగూ వస్తున్నాయి. గుహాద్వారం దగ్గర మంచు కరిగిపోయి బయట ప్రపంచం కనిపిస్తోంది. పూర్తి మేరంతా ఒకటే తెల్లని మంచు మైదానం. సూర్యకాంతికి వెండిలా మెరుస్తోంది. నే నిందులో ప్రవేశించేప్పుడు ఎంతటి సుందరప్రకృతి వుండేది! మైళ్ళ తరబడి పంట పొలాలు, ఇళ్ళూ వాకిళ్ళూ, సస్యకరమైన మనుష్యులు, అందమైన ఆడవాళ్ళు, ముద్దొచ్చే పిల్లలు, ప్రశాంతంగా జీవిస్తూ, తిండికోసం బట్టకోసం, ఒకర్తో ఒకరు పోటీ పడుతూ, స్వప్నాలలో నశిస్తూ... అబ్బ... ఎన్నెన్ని కాలాలు!

ఆ [illegible] కలలాగు తోస్తోంది; నేను కళ్ళు తెరిచేటప్పటికి ఎం[illegible]

ఎట్లా బతకగలిగాను? నా వందప్రశ్నలకు ఎవరు సమాధానం చెప్పగలరు? మెలుకువ వచ్చింది; ఆకలి తగుల్కుంది. మైకంలో వున్నంతసేపు ఆకలి లేదు. మనస్సు పనిచెయ్యడం మొదలు పెట్టగానే, జీర్ణకోశం కూడా మేల్కొంది కాబోలు. మెల్లగా రాతిగోడ నానుకుని లేచినుల్చున్నాను. మొదట్లో కాళ్లుచేతులు, నెత్తురుగడ్డ కట్టినందువల్ల సరిగ్గా స్వాధీనంకాక అవస్థపడ్డాను....నే నొక్కర్తెనా?...ఇంకెవ్వరూ లేరా? ఇంతకన్న మరణమే మేలు. ఎవరైనా...కనీసం ఒక్కరైనా తోడు లేకండా బతుకు భరించటం ఎలా? ఈ ఒంటరితనం ఎంత దుర్భరం!

నా వెనక సన్నగా మూలుగు, అడుగుల చప్పుడూ వినిపించాయి. చప్పున వెనక్కి తిరిగి చూశాను. అక్కడొకరు అక్కడొకరుగా ఐదుగురు వ్యక్తులు లేచి నాకు మల్లేనే లెదుపుకుంటూ గుహాద్వారందగ్గర కొస్తున్నారు.

గుహాద్వారం బయట రాతిబండలు స్వచ్ఛంగా కడిగినట్లు పడుచుకుని వున్నాయి ఎండలో. కాస్త ఎండకు [illegible] కాస్తుంటేనేగాని రక్తప్రసారం బాగా [illegible] [illegible]చింది. నా వెనకాల వస్తున్న ఐదుగురూ [illegible] బిత్తరచూపులు చూస్తూ, గుహబైటికి వచ్చి బండలమీద కూర్చున్నారు. వాళ్లల్లో నలుగురు పురుషులు; ఒక స్త్రీ.

వాళ్ళ ముఖవైఖరులు పరీక్షించి నా జ్ఞాపకశక్తిని బట్టి ఒకరూ భారతీయులు కారని తెలుసుకో గలిగాను. వాళ్ళని పలకరించాలి.

ఇంతలో అందరిలోకీ ముసలివాడయిన ఒకాయన నన్ను సంజ్ఞచేసి పిలిచాడు; నేను వెళ్ళగానే వాళ్ళదగ్గిర కెళ్ళి కూర్చున్నాను. మేం ఒకర్నొకరు చూసుకున్నాం చాలాసేపు. మా అందరి కళ్ళ వెంటా నీళ్లు ధారలు కట్టాయి. పద్నిమిషాలదాకా ఎవరమూ మాట్లాడలేక పోయాం.

అదొక అపూర్వ సమావేశం!

వాళ్ళల్లో ముసలాయన జ్యూ సుప్రసిద్ధ ఖగోళ శాస్త్రజ్ఞుడు. రెండో వ్యక్తి ఒకాయన చైనీయుడు ఇతను డాక్టర్; మూడో ఆయన రష్యను - ఒక సుప్రసిద్ధ వ్యవసాయ క్షేత్రానికి అధ్యక్షుడు. నాలుగో ఆయన అమెరికన్ మెకానిక్. ఐదో వ్యక్తి స్త్రీ; మంచి రచయిత్రి; ఆంధ్ర దేశీయురాలు.

మేం ఒకర్నొకరం పరిచయం చేసుకున్నాం; ఇక్కడే [illegible] ఎట్లాగ [illegible] సమస్య.

యూదీయుడు శాస్త్రవేత్త [illegible] [illegible], "నా [illegible]..." [illegible]

ఓ శతాబ్దంపైనే ఐవుంటుంది...కాని మనం ఇంకా బతికున్నాం..."

చైనీయ డాక్టర్ అంటున్నాడు: "బహుశా రెఫ్రిజిరేటర్‌లో, ఏర్ కండిషన్డు గదిలో వుంటున్నట్లు—మనమీ గుహాలో భద్రంగా వున్నామేమో!"

"ప్రపంచంలో చాలాచోట్ల ఇలాగే అక్కడక్కడ కొంతమంది యింకా బతికి వుండవచ్చుగద!" అని అడిగాను.

జ్యోతి సైంటిస్టు తన జర్మన్ యాసలో ఇలా అన్నాడు: "లేదు. అసంభవం; మేము ఐదుగురం సాన్ ఫ్రాన్సిస్కోనుంచి ఆ హెలికాపర్‌లో బయల్దేరేసరికే—ఆకాశంలో విపరీతమైన మార్పులు వచ్చాయి. మేము పసిఫిక్ దాటిన రెండుగంటలకల్లా, చంద్రగోళం భూమి మీదికి పడిపోయింది...మా విమానం బలవంతంగా ఇక్కడ దిగిపోయింది. ప్రస్తుతం ఆశియా ఖండపు దక్షిణ ప్రాంతాలు మాత్రం – అదీ చాలా కొద్ది పాటిగా మాత్రమే – సురక్షితంగా మిగిలాయి. మిగతావన్నీ చంద్రపాతంలో, పొంగిన పసిఫిక్ మహాసముద్రంలో మునిగి పోయాయి."

రష్యన్ సమష్టి వ్యవసాయ క్షేత్ర నిపుణుడు కొంచెం క్షోభితుడై లేచి నిలబడి ఇలా అన్నాడు:

నిద్రలో గడిచింది వంద సంవత్సరాలుగాని, రెండువందల సంవత్సరాలుగాని,...మనం ఇకముందు ఏం చెయ్యాలో ఆలోచించాలి!"

చైనీస్ డాక్టర్ దాన్ని బలపరుస్తూ, "అవును... మానవుడికి మొదటి అవసరం తిండి; ఇప్పుడు ఎల్లా లభిస్తుందో ఆలోచించాలి" అన్నాడు.

ఇంగ్లీషు వనిత, "మనం ప్రయాణంచేసిన హెలికాప్టర్ గుహవెనక పడివుండాలి. మనం సురక్షితంగా ఉన్నామూ అంటే, అదీ వుండవచ్చుని గదా అనుకోవాలి?... వెళ్ళిచూద్దాం. అందులోకూడా..." అని అంటోంది.

ఆమె చెప్పీ చెప్పకముందే మేమంతా గుహ వెనకభాగానికి దారితీశాం. దాదాపు రెండుమైళ్ళు నడిచాం. ఒకచోట మంచు కొండలా పేరుకుని అప్పుడే కరుగుతోంది...మేం, చేతులతోనూ, రాళ్ళతోనూ, నాలుగైదు గంటలుసేపు కష్టపడి హెలికాప్టర్ పక్క ద్వారాన్ని తియ్యగలిగాం. అమెరికన్ మెకానిక్ లోపలికి వెళ్ళి డబ్బాల్లో నిల్వవున్న పళ్ళూ, మాంసం, ఆయుధాలు, ఇతర పనిముట్లు బయటపడేశాడు. మేం ఓ బండమీంద కూర్చుని డబ్బాలు ఊడగొట్టి చూశాం.

ఆహారపదార్థాలు ఏమీ చెడలేదు. అప్పుడు తయారు చేసినట్టే ఉన్నాయి.

రకరకాల జాతులకీ-మేమే ఏకైక ప్రతినిధులుగా మిగిలాం-ప్రకృతి విలయం కారణంగా, ఏకకుటుంబమైనాము. విపరీతమైన ఆకలితో భోంచెయ్యసాగాం. అమెరికన్ విమానంలో దొరికిన సిగరెట్టు లైటర్లతో, నిప్పు చేశాం. ఇంగ్లీషువనిత కాఫీ పెట్టింది. ఘుమఘుమలాడే కాఫీ తాగేసరికి మాకు ఏనుగుబలం వచ్చింది.

సమస్యలు పర్వతాకారం దాల్చి నుంచున్నాయి మా ఎదుట; నిర్జీవ ప్రకృతి మాముందు విశాలమై భోరుమంటూ కన్పిస్తూవుంది. ఈ డబ్బాతిండి సామాగ్రితో ఎన్నిరోజులు గడపగలం? ఈ మంచుకరిగే దెప్పుడు? సస్యాలు ఫలించేదెప్పుడు? మేము అందాకా బతికేదెట్లాగు?...

నేను ప్రశ్నించాను. ఒక నిమిషం అందరూ ఒకరి మొహాలు ఒకరం చూసుకున్నాం.

రష్యను వ్యవసాయకుడు తన జ్ఞాపకాల్ని నెమరు వేసుకున్నాడు ఐదునిమిషాలసేపు. ఈలోగా, జర్మన్-యూదీయుడు శాస్త్రజ్ఞుడు తన జేబులోనుంచి చిన్న దూరదర్శిని పైకితీసి, దాని సాయంతో ఆకాశంవంక-సూర్యుని వంకచూసి, తన గడియారాన్ని సరిచేసుకుంటున్నాడు.

రష్యన్ గొంతు సవరించుకొని ఇలా అన్నాడు: "నేనొకటి మాత్రం నమ్మకంగా చెప్పగలను. రష్యాలో ఒకప్పుడు ఉత్తర ధృవప్రాంతంలో సస్యాలను పరిశీలించటానికి వెళ్ళాను. అక్కడ అప్పుడే ఉధృతమైన చలికాలం గడిచి వసంతం వచ్చింది. బండరాళ్ళమీద మంచు కరిగిపోగానే కొన్నిరకాల కుక్కగొడుగులు - మొలిచాయి. చాలా పెద్దసైజువి! తింటానికి చాలా ఉపయుక్తమని అక్కడ నివసించే ఎస్కిమోలు అన్నారు. నేను స్వయంగా తిన్నాను. వండితే చిలగడ దుంపలాగు వుంటాయి - ప్రస్తుతం మనం అదేస్థితిలో వున్నాం. కనుక కొండమీద మనకు వారంలోగా అలాంటి కుక్కగొడుగులు లభిస్తాయని నా ధృఢవిశ్వాసం; అంతేగాదు; ఎండాకాలం బాగా ముదిరినకొద్దీ ఆ ధృవప్రాంతంలో ఒకరకం తృణధాన్యం మూడు నెలలపంట దానంతటనే-గడ్డి మొలిచినట్టు మొలిచి ఫలిస్తుంది. గింజ రాగులు ఉన్నట్టు ఉంటుంది. అవికూడా మనకు కొండమీద కనిపించవచ్చు..."

హెలికాప్టర్లో నుంచి బయటబడ్డ సామాన్లలో రెండు స్త్రీళ్ళ బోలెడంత సందుగుల సామగ్రి ఉంది. దానిని ఏం చెయ్యటం అనే సమస్య వచ్చింది.

అమెరికన్ మెకానిక్ అన్నాడు – "వాటిని మనం జాగ్రత్తగా వుంచుదాం. ఆత్మరక్షణకు ఆయుధాలు చాలా అవసరం."

యూదుశాస్త్రజ్ఞుడు నవ్వాడు, అస్థిమిత్రంగా. "ఇక్కడ ఉన్నవాళ్ళం ఆరుగురం; మనలో మనకు ఇంత వరకూ ఎట్టి భేదాభిప్రాయాలుగాని రాలేదు. అట్లాంటప్పుడు ఆత్మసంరక్షణ దేన్నించి, ఎందుకు నాకర్థం కావటంలేదు మిత్రమా!" అన్నాడు.

చైనీస్ డాక్టర్ అందుకున్నాడు. "మందుగుండు సామాగ్రికి, ఆయన సిఘుంటువులో అర్థం అంతవరకే పరిమితమై వుండేది; అందుకాయన ఏంచేస్తాడు? మనం అటువంటి నిఘంటువులమీద ఆధారపడి – ఎప్పుడు ఎవరి వల్ల ఏ ప్రమాదం వస్తుందోనని భయపడుతూ ఆయుధాలతో ఒక భయంకరమైన వాతావరణాన్ని సృష్టించుకుని, సదా ఇతరుల్ని అనుమానిస్తూ, అదే నాగరిక లక్షణ మనుకున్నాం! ఎంత భయానకంగా బతికాం మనం!"

అమెరికన్ తీవ్రమైన ఆలోచనలో పడ్డాడు. ఈ మాత్రం సత్యం అతనికి యింతకాలానికి బోధపడుతున్నదేమో!

రష్యన్ మిత్రుడు అమెరికన్ యువకుడి భుజం మీద ప్రేమగా తట్టి, "మనుష్యులు ప్రతిదాన్నీ తమ

సౌఖ్యం కోసం, సౌభాగ్యం కోసమే సృష్టించారు ఆదిలో. కాని, రాను రాను స్వార్థం పెచ్చుపెరిగిపోయింది. కేవలం ఆత్మరక్షణకోసమే ఏర్పాటైన ఆయుధాలు, మానవజాతి వినాశనానికి దారితీసేయి. మనుష్యులు ఒకరికొకరు — ఏ విషయంలో కానీండి — కేవలం స్పర్థిగనులు ఐనారో, ఔతారో నాకర్థంకాదు; మానవుడు ప్రతి ఇతరుడి సహకారంతో మాత్రమే జీవించగలడనేది లక్షల సంవత్సరాల జీవకోటి పరిణామచరిత్ర నిరూపించింది. ప్రతిదీ కృషితోనేగాని లభించదుగదా? అటువంటప్పుడే వైరుధ్యం ప్రబలింది. చాకిరీ చెయ్యలేక చేయించుకునేవాళ్ళు సుఖాన్ని సుస్థకొనటంతో, చాకిరి చేసేవాళ్ళని బానిసల్ని చేయుట అవసరం అయింది. యజమానులు బానిసలకు లోలోపల భయపడుతూ, మానవశక్తికి సాధ్యంకాని ఆయుధాలతో, జాతులకు జాతులను బానిసత్వంలో వుంచి, సుఖించసాగారు. మనం... తీవ్రంగా ఆలోచిస్తే — నిరంతరం సాగుతూవచ్చిన ఈ సంఘర్షణవల్ల నిర్మింపబడిన యీ నాగరికతా, ఆ పేరుతో చలామణి అయ్యే చరిత్ర, యివి యావత్తూ నిరంతర యుద్ధాలతో, మానవత్వానికికట్టిన సమాధులుగా మారిపోయింది. దాన్నించి ఇతరుల్ని తనతోపాటే గౌరవించి, వారికష్టాన్ని గౌరవించి; ప్రకృతి సర్వసమానంగా ఇచ్చే ఫలాలను అంద

రమూ సమానంగా నూ అనుభవించాలి అని!" అన్నాడు చాలా సహజంగా.

అమెరికన్ నవ్వుతూ "నిజమే" అన్నాడు.

నేను జిజ్ఞాసతో వింటున్నాను. ఇంగ్లీషు రచయిత్రి ప్రశాంతంగా గమనిస్తున్నది.

"ఇప్పుడేంచేయాలి ఆ మందుగుండు సామాగ్రిని?" అన్నాడు అమెరికన్ తుదకు.

రష్యన్ ప్రశాంతంగా నవ్వుతూ "మనం ఈ గాలీ వెల్తురూ లేని గుహాలో నివసించలేం. వేరే ఇళ్ళు కట్టుకోవాలి. దానికి రాళ్లు కావాలి కదా? ఈ కొండని ఒక పక్క ఆ మందుపెట్టి పగలగొడదాం. ఆ రాళ్ళు, బంక మన్ను పెట్టి ఇళ్ళుకడదాం" అన్నాడు తన నిర్మాణాత్మక ధోరణిని చక్కగా వ్యక్తపరచి.

అంతా ఆమోదించాం.

౭

వారం రోజులకల్లా రష్యన్ వ్యవసాయకుడు ఊహించినట్టే కొండమీద కుక్కగొడుగులు విపరీతంగా మొలిచినాయి. ఉపయోగించే ముందు చైనీస్ డాక్టరు వాటిని పరీక్షించి, తినటానికి పనికివస్తాయని తేల్చాడు.

కాని వాటిని పుడకేసుకు తినటానికి చాలా ముఖ్యమైన వస్తువు ఒకటి లేదు. ఉప్పు! ఉప్పులేందే ఎలా!

కొండల దిగువన అనేక ధాతువులు యిటాయని శాస్త్రకారులు లోగడ చెప్పారు. అటువంటి ధాతువులలో ఉప్పుకూడా ఒకటేకదా?...

అంతా తలా ఒకమూలకెళ్ళి పరిశీలించ సాగాం. భూమి ఈ ప్రళయంలో విపరీత వేగంతో పరిభ్రమిస్తుండగా రకరకాల ధాతువులు బయటపడినాయి. అట్లాంటి వాటిల్లో ఉప్పు ఒకటి. అది బ్రహ్మాండమైన బండలుగా పడివున్నది. మేం కావలసినంత తెచ్చుకున్నాం.

భోజనాలయినాక ప్రతిరోజూ అనేక సమస్యలు గురించి చర్చించేవాళ్ళం.

రష్యను ఒకసారి అన్నాడు, 'ఈ భారతదేశం ఇతరులకి ఎన్నో వెలుగుబాటల్ని చూపించింది. మహామహులైనవారు ఎందరో ఇక్కడ జన్మించారు. మానవుడు అధోగతికి పోతూవుంటే వాళ్ళు నిజంగా మానవత్వం అంటే ఏమిటో ప్రపంచానికి విప్పిచెప్పారు...'

నేను అందుకొన్నాను. "కాని ఆ కాలంలో ఎవరు విన్నారు? భారతదేశంలో ఎవరూ ఆమాట వినిపించుకో లేదు. ఆ మహనీయులు చెప్పిన ప్రతి శాశ్వత సత్యానికి కళ్ళు మూసుకున్నారు. గౌతముడు, గాంధీ – వీళ్ళ ఫోటో

లలో మాత్రం మిగిలిపోయాయి. వాళ్ళ ఉపదేశాలు లైబ్రరీలలో భద్రపరచబడ్డాయి..."

చైనీయ డాక్టర్ అందుకుని ఇలా అన్నాడు: "అప్పటి పరిస్థితులు అట్లాంటివి. స్థాపకులు సృష్టించి విడిచిన వర్గసంఘర్షణలు, రంగుసమస్యల బలం ఎక్కువైంది. ఇతర ఏ నీతికీ విలువ లేని వాతావరణం అంతటా ఆవరించింది. ఇక మనం ఆ సూత్రాన్ని అమలుపరుస్తూ ఓ కొత్తలోకాన్ని సృష్టిద్దాం!"

ఇంగ్లీషు రచయిత్రి కొంచెం జాలిగా అన్నది: "ఈ శుభసమయంలో మనం, మనపూర్వుల్ని ఒక్కసారి తల్చుకుందాం. వాళ్లు కష్టపడి నిర్మించిన సంస్కృతులకూ నాగరికతకూ చిహ్నాలుగా మిగిలిన మనం, వారు సంకుచిత స్వార్థాలతోనూ అనుగ్రహిత ఆవేశాలతోనూ కల్పించిన యుద్ధాల్నీ, మానవ హత్యాకాండల్నీ విస్మరించుదాం. భావిసంతతులకూ, అలాంటి ప్రేరణలను కలగనీయకుండా ఉన్నత మానవత్వాన్ని నేర్పుదాం. భవిష్యత్తు ఆశాజనకమై భూలోకాన్నొక స్వర్గధామం చేయగలమని విశ్వసిద్దాం. మనుష్యులు తమ్ముతాము నమ్మలేని పరిస్థితులు ఏర్పడి, గంధకం ఫాటాషు. అణువు మొదలైనవాటిని వినాశకర శస్త్రులుగా ప్రయోగించే దౌర్భాగ్య స్థితినుండి తప్పించుదాం. మనముందు అనంత

విశాలమైన ప్రకృతి పచ్చగా కనులపండువుగా కని పిస్తోంది. అపారమైన ఖనిజసంపద లభ్యమవుతున్నది. నదులు తియ్యని అమృతంలాంటి జలాలను అందిస్తు న్నాయి. వాటిని మనం నిష్కల్మషమైన మనస్సులో విని యోగించుకొందాం. జీవితం అంటే సంఘర్షణకాదని;... జీవితం అంటే 'పోట్లాటిప్పలు' మాత్రమే కాదని; జీవితం అంటే ప్రతి ఒకరి సహకారంతో అందరూ ఆనందంగా జీవించటం అనీ; మరణం తథ్యమైనా, దాన్ని బలవంతంగా తెచ్చుకోటం కాదనీ, మనం మనభవిష్యత్ సంతతుల వారికి చెబుదాం" అన్నది ఆనంద పారవశ్యంవల్ల ఆమె నయనాలు అశ్రుపూరితాలైనాయి.

నాటి నానాదేశసమితి ప్రతినిధులుగా మిగిలిన మా ఆగుగురికళ్ళూ చెమ్మగిల్లాయి.

— । —

2

అదృష్టహీనుడు

రైలు నెమ్మదిగా నడుస్తోంది. హైద్రాబాద్ నుంచి, విజయవాడ వెళ్తోందా ఎక్స్‌ప్రెస్ బండి. వాతావరణం భీకరంగా వుండడంవల్ల రైలు నిదానంగా పోతోంది.

గాలి విసురుగా వీస్తోంది, వర్షం ఎడతెరిపిలేకుండా భయానకంగా కురుస్తూ వుంది. చాలా చోట్ల పట్టాల విరామంగా ప్రవహిస్తోంది వర్షపునీరు.

ఎక్స్‌ప్రెస్‌లో జనం కిటకిటలాడు తున్నారు. రాత్రి పదకొండు గంటలవుతుంది. అంతా కటిక చీకటి. సగానికి పైగా ప్రయాణీకులు అప్పటికి నిద్రలో పడ్డారు. పిల్లాజల్లా గప్‌చిప్‌గా సుషుప్తిలో వున్నారు.

కొందరు మొండిఘటాలు మాత్రం, వాననీ గాలినీ వర్షాన్నీ లెక్కచెయ్యకుండా, కిటికీలద్దాలు తీసి బయటి భీభత్సాన్ని చూస్తున్నారు. రైలు [illegible] వెలుగులో అద్దాలకిటికీలోంచి పడే చినుకుల [illegible] చూస్తూ కూర్చున్నారు [illegible]

సత్యనారాయణ. అతనూ కిటికీ దగ్గరగా కూర్చొని గాఢమైన ఆలోచనలో పడివున్నాడు.

అతని బాహ్యనేత్రాలు ప్రకృతి విలయాన్ని చూస్తున్నాయి గాని మనస్సుమాత్రం అంతకంటే తీవ్రమైన సంక్షోభంలో పడి అల్లాడిపోతోంది. సత్యనారాయణ ఉద్యోగా[illegible]సం హైద్రాబాద్ వచ్చాడు సంవత్సరంక్రితం భార్యా పిల్లలతో సహా. తాత్కాలికంగా ఓ ఉద్యోగం దొరికిందికూడానూ.

హైద్రాబాద్ నగరంలో అరవై రూపాయల ఆదాయంతో, ఈ సంవత్సరం కాలం గడిపాడు; భార్య రోజూ ఏదో లేదనే పాట పాడుతూనే వున్నది. గాని, సత్యం, ఏమీ లేని నిరామయావస్థకంటే 60 రూపాయలన్నా వస్తున్నాయనే ఆశతో కులసాగానే కాలం వెళ్ళబుచ్చుతున్నాడు.

అతనికీ, ఎలాగో బతికేకాల మీద తప్ప మరో ఆశయం లేదంటే అది అసహజం కాదు. చాలామందికి మల్లెనే అతనికీ భార్యన్నా పిల్లలన్నా అపరిమితమైన ప్రేమ.

అతని భార్య సావిత్రి సామాన్యమానవుగా వాత్సల్యమయిగా వుంది, అతనికీ అనుకూలంగా వుంటుంది. వాళ్ళ ఇద్దరు మగపిల్లలూ ఇంకా చిన్నవాళ్ళు; పెద్దాడికి ఐదేళ్ళు; చిన్నాడికి రెండేళ్ళు; పిల్లలు సత్యం పోలికగా,

ఎర్రగా బొద్దుగా వుంటాడు. ఇదొక ప్రత్యేక కారణం, సత్యం, వాళ్ళంటే పంచప్రాణాలుగా ఉండడానికి.

ఆ మూడవతరగతి పెట్టె జనసముద్రంలాగ నిండి కిటకిటలాడుతోంది. విజయవాడ వెళ్ళేవాళ్ళే సగం మందికి పైగా వున్నారందులో. కొంతసేపటికిందట [illegible] మెలుకువగా వున్న పది పన్నెండుమందికూడా ఇప్పుడు [illegible] కూర్చున్న పాళంగా జోగుతున్నారు.

సత్యం కిటికీనుంచి దృష్టి మరల్చి లోపలికి చూశాడు. ఎదురుగా వున్న సీటులోనే సావిత్రి కూర్చుని నిద్రపోతోంది. ఆమె ఒడిలో పడి నిద్రపోతున్నారు పిల్లలిద్దరూ.

అ పేవరసలో ఇంకా చాలామంది కూర్చునే నిద్రపోతున్నారు. కారేజీలోని దీపాలు అంత ప్రకాశంగా వెలగడంలేదు. పై చెక్కలమీదకూడా ప్రయాణీకులు పడుకుని ముసుగులెట్టుకుని నిద్రపోతున్నారు.

సత్యనారాయణ కేవలంగా కూర్చునివున్నా [illegible] లావా టాయన మాత్రమే మేల్కొనివుండి [illegible] జరుగుతున్న ప్రకృతి కోలాహలాన్ని [illegible] గమనిస్తున్నాడు. ఆయన ముఖంలోనిప్పుడే ఆయాస [illegible] లని తేటగా తెలుస్తోంది.

సత్యం, జేబులోంచి ఓ బీడీ తీసి వెలిగించాడు. అతనికి మానం భరించడం రానురాను కష్టంగా వుంది.

ఆ క్షణాన రైలు చేసే చప్పుడూ, ప్రయాణికుల వానగాలి విసురు తప్ప మిగతా రైలు అంతటా [illegible]గానే వుంది.

సత్యం, తిరిగి ఆలోచనల్లో పడ్డాడు.

ఎలాగో తొమ్మిది పది నెలలపాటు నెమ్మదిగా కాలం గడుపుకొన్న అతనికి, వారంక్రితమే, ఉద్యోగం నుంచి విరమించమని 'ఆర్డర్' జారీ అయింది. ఆ కంపెనీ మేనేజరు, తనకింద జీతగాళ్ళందరికి ఆర్డర్ జారీచేశాడు, తలా ఐదువందల రూపాయల డిపాజిట్లు కట్టాలని, కట్టలేని వాళ్ళని విరమించుకోమని. సత్యం, నోరు మూసుకుని విరమించుకోవాల్సి వచ్చింది. అతనిదగ్గర అంత మొత్తం ఎక్కడిదీ?

భాగ్య తరఫువారుగూడా బీదవారే కావడంవల్ల అంతనించి సానుభూతి ప్రకటనలు తప్ప మరో ప్రయోజనం ఆశించడానికి వీల్లేకపోయింది.

సత్యం. తన [illegible] విలువైన ప్రయాణ[illegible]... [illegible], [illegible]గా! [illegible], రైలుపైన [illegible] [illegible]... [illegible]

విరిగిపోయింది. ఏ ఆశా లేకండా, నీరసంగా బతకడ ఎంత దుర్భరం !

తనే గాకుండా, ప్రేమాస్పదులైన తన భార్యా పిల్లలు గూడా తనవంక చూస్తూ, ప్రతిపూటా ఆక మాడుతూ వుండడం ఎంత దుర్భరం !

సత్యం, ఈ ఆలోచనల్ని భరించలేక న్నాడు.

౨

సత్యం ఇలా ఆలోచనల్లో వుండగానే అతని కెదురుగా కూర్చునివున్న షావుకారు మెల్లగా ప్రారంభించాడు. ఇలాంటి సంభాషణలు 'వాతావరణం' గురించి ఆరంభించే మామూలు గనక ఆయన, "ఏమిటండీ ఈ వర్షాలు ! నేనెరగను ! ఈ ముప్ఫై ఏళ్ళగా" అన్నాడు, సత్యాన్నుద్దేశించి.

సత్యం, కొంచెం 'రిలీఫ్' దొరికినందుకు సంతోషిస్తూ, "నిజమేనండి, ఏదో విలయం వొచ్చినమాదిరి వుందండి. ఈ వానా, ఈగాలి, ఏమిటో" అన్నాడు.

షావుకారు, "మీ దేవుడికి, ప[illegible]!" అన్నాడు చాలా సహజంగా. దైవ సంభాషణల్లో పరస్పరం కుశలప్రశ్నలు సహా...

సత్యం, "విజయవాడదగ్గర రామవరప్పాడు" అని సమాధానం చెప్పి, "మీరు ఎందాకా?" అని తిరిగి ప్రశ్నించాడు.

షావుకారుగారు, తనపక్కనే అతి జాగ్రత్తగా వుంచుకుని కావలించుకునివున్న చిన్న తోలుపెట్టె మరీ దగ్గిరకి లాక్కుంటూ, "బెజవాడదాకా వెళ్తున్నానండి. [illegible] రైలు, నడవదేం? పేరేమో ఎక్స్ప్రెసూ!" అని విసుక్కున్నాడు.

సత్యం ఆయన పక్కనేవున్న తోలుపెట్టెవేపు చూశాడు. అంత ప్రేమగా దాన్ని కావలించుకుంటున్నాడంటే అది డబ్బున్నపెట్టె ఐవుండాలి. డబ్బుకంటే ప్రేమాస్పదమైన వస్తువేం వుంది ఈనాడు మనిషికి? పెళ్ళాం బిడ్డలూ, అన్నదమ్ములూ అన్నీ డబ్బుతరువాతే...డబ్బు ప్రధానం. డబ్బును ఎంత జాగ్రతగానైనా కాపాడటం అవసరం. అతనీ ఆలోచనకు స్వస్తిచెప్పి "ఎలా పోతుంది లెండి. ఒకపక్క వానా, గాలీనూ! ఏదైనా ప్రమాదం సంభవిస్తే? అందుకని..." అని ఆపేశాడు.

షావుకారు ఒకసారి ఆవులించి, రెండు చిటికలేసి "[illegible]!" అని అన్నాడు కొంచెం ఘట్టిగానే [illegible].

"నేను ఊరికే [illegible] అనుమానాలు [illegible]! [illegible] ఎంతో జాగ్రత్తగా వుంటూ

రండి..." అన్నాడు సత్యం. తనవంటి దురదృష్టవంతులను ప్రయాణం చేస్తున్నబండి సర్వ జాగ్రత్తగా తనలక్ష్యాన్ని చేసుకుంటుంది. తనింకా ఎంతో కాలం బతుకుండి ఎన్నో బాధలు అనుభవించాల్సి వుందామెను అని అనిఊహ. అతనికే నవ్వొచ్చింది ఈ ఆలోచనకి.

షావుకారు తిరిగి మానంలో పడ్డాడు–ఆయన కేం ఆలోచనలో!

సత్యం, భార్యవంకా పిల్లలవంకా చూశాడు, వాత్సల్యంతో. పిల్లలు నిర్మలంగా ఏ ఆలోచనా లేకుండా సంతోషంగా నిద్రిస్తున్నారు. తూలుతూవున్న భార్య మొహంలో ఏమిటేమిటో ఆలోచనల రేఖలు అగుపిస్తున్నాయి. ఆమె తనను పెళ్ళాడాక ఇంతవరకు ఏనాడూ సుఖం అనుభవించలేదు...ఎప్పుడూ ఏదో లోటుతో, సంసారజీవితం నరకంగా తయారయిందామెకి. తనకూ అంతే...కాని...

అప్పటికా ఆలోచన మానేసి సత్యం, సావిత్రి వొడిలో మెసల్తున్న చిన్నకుర్రాణ్ణి చూశాడు. సావిత్రి కూడా కుర్రాడు లేచేసరికి మేల్కొంది. ఆమె భర్తవంక చూసి, "మీరు ఒక్క కునుకైనా తియ్యలేదు..?" అని అడిగింది.

"లేదు, నిద్రపట్టలేదు... ఈ గోలకి" అన్నాడు [illegible].

"ఇంకా తగ్గలేదూ వాన ?" అంటూ, కుర్రాడికి పాలిస్తోంది సావిత్రి. కుర్రాడు పాలుతాగి, తండ్రివైపు తిరిగి, నవ్వాడు అమాయకంగా.

"వాణ్ణిలా తే. చూడు వాడు! ఎలా ఎగబడి పోతున్నాడో" అన్నాడు, సత్యం చిరునవ్వు నవ్వుతూ.

సావిత్రి కూడా, దీన్నంతా గమనిస్తూ కూర్చున్నాడు.

సత్యం పిల్లాడ్ని అందుకుని ఆ బుగ్గా ఈ బుగ్గా ముద్దాడి, "వెధవ, వీడైనా పెద్ద ఉద్యోగం చెయ్యాలి... చేస్తావా నాన్నా ?" అని ప్రశ్నించాడు కుర్రాణ్ణి.

కుర్రాడు నిద్రమగతగా వున్నా నవ్వాడు.

కుర్రాణ్ణి, తిరిగి భార్య చేతికిస్తూ, "నిద్ర వస్తోంది వెధవకి. నిద్రపుచ్చు" అన్నాడు. సావిత్రి తిరిగి, కుర్రాణ్ణి వొడిలో పెట్టుకుంది. రెండు నిమిషాలకల్లా ఆ మొకురాడు మగత నిద్రలో పడిపోయింది.

సత్యం, ప్రేమగా పిల్లలవంక చూస్తూ కూర్చున్నాడు, ఏమీ ఆలోచించలేని స్థితిలో.

3

బండి, మెల్లగానే పోతూవుంది. దట్టంగా మోగే రైలు శబ్దమూ, ఇప్పుడు మరీ ఉధృతమైన వానచప్పుడూ రైలునంతా ఆవరించి భయపెడుతున్నాయి.

ఇదివరదాకా మౌనంగా కూర్చున్న షావుకారు జేబునించి ఓ చిన్న కాయితం మడతతీసి సత్యం చేతికిచ్చి "ఇది కాస్త చదువుతారా పంతులుగారు! ఏదో ఇంగ్లీషులో రాశాడు! నా కర్థమైచావదే" అన్నాడు.

సత్యం, ఆ కాయితం అందుకుని, చదివాడు లోలోపల. దాని సారాంశము, తనకు రావాల్సిన రెండువేలూ వెంటనే తెచ్చి ఇవ్వాలనీ, లేనిచో తనకు చాలా ఇబ్బందనీ. ఇంకా ఏవో వ్యాపారపు గొడవలు కూడా వున్నాయి అందులో.

ఇదంతా విప్పి చెప్పాడు సత్యం.

షావుకారు, తిరిగి తనకాయితం జేబులో పెట్టు కుని, "ఏం వ్యాపారాలండీ పంతులుగారూ, యుద్ధం అయిపోయినాక రోజురోజుకీ ధరలు తగ్గిపోతున్నయి. డబ్బుకి మా కటకటగావుంది. ఈ రెండువేలూ ఇయ్యాల పోగుచేసుకొచ్చేవరకు ప్రాణం అల్లాడి పోయిందనుకోండి" అన్నాడు. అనేశాక ఏదో తప్పుచేసినట్టు మొహంపెట్టి భయంగా, తన తోలుపెట్టె ఇంకా దగ్గిరకి లాక్కు న్నాడు.

సత్యం ఇది గమనించాడు. షావుకారుగార్కి భయంగాబోలు...ఆ పెట్టె యెవడైనా కాజేస్తాడని... నవ్వాడతను. తనకుకూడా అందులో డబ్బుందని మను

మౌనమేగాని, నిజం తెలియదుగదా ?...సత్యం... ఏమిటో ఆలోచిస్తున్నాడు. అనుకోవటం తడవుగా ఈ షావుకారు రెండువేలు ఏ బాధోపడి పోగుచెయ్యగలిగాడు. తను ? ఐదొందలు పోయినతాయని కల్లోనైనా అనుకోడానికి వీల్లేకపోవటంవల్ల కాదూ, ఉద్యోగానికి తిలోదకాలిచ్చి ఇలా బైరాగల్లె తిరుగుముఖంపట్టాడు!...

సత్యం, ఒక్కసారి ఎగిరిపడ్డాడు. తలుపు దగ్గరగా వుండటంవల్ల చప్పున తలుపు పట్టుకున్నాడు...

బండంతా కదిలిపోతున్నది. అదే క్షణాన ఆ రైలులో ప్రయాణిస్తున్న వందలాది జనం ఉలిక్కిపడి మేల్కొన్నారు. భీకరమైన దారుణమైన మోత వినిపించింది. చెట్లు విరిగి పడిపోతున్నట్లుగా, రైళ్ళు ఢీకొన్నట్లుగా, సముద్రాల్లో వాయుగుండాలేర్పడ్డట్లుగా...అంతా రెండుమూడు నిమిషాలే...

భీకరమైన మెరుపుల క్షణికమైన కాంతిలో సత్యం ఆ మూడవ తరగతి పెట్టెనుండి విసురుగా వెళ్ళి నదిలో పడ్డాడు...అంతక్రితం క్షణమే. అతనిమీదికి విసురుగా బడ్డ షావుకారు కళేబరం అతనికి దిగ్భ్రాంతి కలిగించింది. అతను చేతికి దొరికిన దేన్నో బలంగా పట్టుకున్నాడు. అయితే ఏం ? అతను పట్టుతప్పిన వాడల్లే, ప్రళయ

వేగంలో సుడులుతిరిగి ప్రవహిస్తున్న నదీ గర్భంలోకి పడిపోయాడు...అతనేకాదు!

విజయవాడ కెళ్తున్న ఆ మొదటి బండి, వాంతెన కూలిపోవటంతో, ఒక్కసారే భయంకరంగా మోత పెడుతూ, పెట్టెలన్నీ ఒకదాన్తో ఒకటి ఢీకొని, నదిలోకి కూరుకుపోయినాయి.

మరునిమిషం, అక్కడ తుపానుగాలి, ప్రళయ ఘోషా, ఉధృతమైనవాన ఎడతెరిపి లేని గప్పాడూ, గుంయ్‌మని, కొనవూపిరి వున్నవాళ్ళను సైతం చంపే గాఢాంధకారం మిగిలిపోయినాయి. నదికిరువైపులా చెట్లు విషాదంలో తలలూపుతూ, ఈ ప్రమాదానికి సాక్షీ భూతాలై నిలిచాయి.

౪

కోడి కూసేవేళకి ఆ విరిగిపోయిన వాంతెన దగ్గిరికి సహాయమిళాలు వచ్చాయి. నది ఇంకా ఉధృతంగా ప్రళయంగా ప్రవహిస్తోంది; కట్టల తెగబడి, వానసీరూ నదీ ప్రవాహం ఏకమై అంతా సముద్రంలాగా వుంది.

చెట్లు చివరలు కన్పిస్తున్నాయి నది మధ్యన.

ఇంకా దారుణమైన చీకటే ఆవరించి వుంది. తూర్పున ఎక్కడో సూర్యోదయపు తొలికాంతి కన్పిస్తోంది.

ఇంత వానలోనూ నదీ ప్రవాహపు జలజల శబ్దంలోనూ, అక్కడక్కడ మానవకంఠాల మూలుగూ, పసిపిల్లల ఏడుపులూ వినిపిస్తున్నాయి.

సహాయకదళం వెంటనే పనికుపక్రమించారు.

శవాలు వొడ్డుకు చేరుస్తున్నారు. అన్ని శవాల్ని వరసగా పేరుస్తున్నారు. నీళ్ళుతాగి ఉబ్బిపోయి, గుర్తులు లేకుండా, రంగు మారిపోయి పచ్చగా, నీలంగా ఉన్నాయి శవాలు; ఆడ మొగ భేదం లేదు.

రైలుపెట్టెలు ఏమైనాయో అంతులేదు.

తెల్లవారుతోంది. సత్యం, ప్రయాసించి మెల్లగా లేస్తూ నడిచివస్తున్నాడు. అతనికి జరిగిందేమిటో ఇందాకట్నించీ కొద్దిగా అర్థమౌతోంది.

"రైలు అంతా పడిపోయిందా ? తనొక్కడేనా, ఇంకా చాలమందా ? - సావిత్రీ పిల్లలూ ఏమైనారు ?- ఆ మాహుకారు ఏమైవుంటాడు..." సత్యానికి పాలలో వాళ్ళు కొంకర్లుపోయినట్టే భయంతో మనస్సు కుంగా గడ్డకట్టిపోయింది. సత్యం నీళ్ళల్లోపడి కొట్టుకు పోతూ, ఈత వొచ్చి వుండడంవల్ల ఒడ్డుకు చేసుకుని మెల్లగా కుంటుతూ కుంటుతూ ప్రమాదస్థలానికి చేరుకున్నాడు.

సహాయకదళం వారిలో ఇద్దరు పోలీసులు అతన్ని రెక్కపట్టుకుని తీసుకొచ్చారు, తాత్కాలికంగా చేయబడిన ఒకడేరాలోకి. కాని సత్యం నిలవడు—

అతని మనసు ఒక్కసారి భ్రమలోంచి మేల్కొంది. అతను పట్టుకొచ్చిన శోలుసంచిని విసిరిపుచ్చుకుని డేరా లోకి పారేసి బైటికి పరిగెత్తాడు.

తెల్లారిపోయింది బాగా. భీకరమైన చీకట్లు వెలిసి పోయినాయి; అక్కడి భీభత్సం ఇప్పుడు బాగా దృగ్గోచరమౌతుంది. సత్యం, "సావిత్రీ! సావిత్రీ!" అని పెద్దగా అరుస్తూ శవాల్ని పేర్చినచోట వాటిచుట్టూ పరిగెత్తుతున్నాడు. సహాయక దళంవారూ, రైలు ప్రమాదంలోబడి బతికిన కొందరూ అతన్ని జాలిగాచూస్తూ వెంబడించారు.

అన్నీ పీనుగులు. రైలుపెట్టె లేమైనాయో అంతు లేదు. కొన్ని చెక్కలు మాత్రం వొడ్డుకు వొచ్చాయి. ఎంజినూ, ఒకకారేజి వొంతెన ఈవల మిగిలి నిల్చున్నాయి మొగుడుపోయిన స్త్రీలాగా. సత్యం ఒక్క నిమిషం ఆగి ఆలోచించాడు. ఈ శవాల్లో తన భార్యాపిల్లలులేరు. వాళ్లు బతికి వుండగూడదా ? ఆశ.

తిరిగి చిగిర్చిన ఆశతో, ఆ స్మశాన వాటికలో అతను సహాయకులలో ఒకణ్ణి అడిగాడు.

"ఇంకెవరైనా ప్రమాదంనుంచి బతికారండీ!" అని.

అతను సత్యాన్ని ఓదారుస్తూ, "మేము వచ్చి గూడా అంతా రెండుమూడు గంటలే ఐందండి. వెలుప

తున్నాంగదా ? అసలు మీ కథ ఏమిటో చెప్పండి”
అని అడిగాడు.

సత్యం, తన సంగతంతా చెప్పాడు. కాని, పాపు కాదు చేతిలోని నగలుపెట్టెను తనా చివరినిమిషంలో ఊతంకోసం పట్టుకొని నదిలో పడిపోవడం మాత్రం చెప్పలేదు.

“పాపం, వెతుకుదాం పదండి. మీరు దాచున్న పెట్టె మొత్తం అలాగే నదిలో పడిపోయి వుండాలి–”

ఇప్పుడా పరిసరమంతా ప్రమాదంనుంచి బతికి బైటపడ్డవారు తమతమ బంధువులకోసం ఏడుస్తున్న ఏడ్పులతో, గాయాలు తగిలినవారి మూలుగులతో, నదీ జలపు ఘోషతో దారుణంగా వుంది.

సహాయకులిద్దరూ, సత్యం ఆ ప్రదేశాన్నంతా వెతుకుతున్నారు. కొందరు నీళ్ళల్లోంచి కొత్తకొత్త శవాలను లాగి బైట పడేస్తూనే ఉన్నారు.

సత్యం, వాళ్ళెంబడే అటూ ఇటూ పరిగెత్తే వాడల్లా ఒక చెట్టుమొదట్లో సగం నీటిలోనూ సగం నేలమీద పడివున్న ఒక స్త్రీ శవాన్ని గుర్తించి అరిచాడు; ఒకటిరెండు నిమిషాలు స్థంభించిపోయాడు.

బాగా మసగ్గా పొదల్లావుండే ప్రదేశంలో పడి వుందా శవం. సత్యం బురదలోకిదిగి, శవాన్ని సమీపించాడు.

అతనొక వెర్రికేక వేశాడు. సావిత్రే ఆ శవం; ఆమె వొడిలో చిన్నపిల్లాడు సురక్షితంగా వున్నాడు. కదులుతున్నాడు గాని చలికోటికి వొణికి పోతున్నాడు. సత్యంతోపాటు వొచ్చిన సహాయకులిద్దరూ సావిత్రి శవాన్ని బైటికి తీసుకొచ్చారు. కుర్రాణ్ణి సత్యం వొడ్డుకు తెచ్చాడు. అతను ఇప్పుడు తేటగా అగుపించడం లేదు. అతని మొహం వివర్ణంగా వుంది. గాలిలో తేల్తున్నట్లు నడుస్తున్నాడు.

అతని వికలమైన మనస్సులో తోలుసంచీ, అందులోని డబ్బూ సావిత్రి వికృతమైన శవం, కనపడని పెద్ద కుర్రాడూ, అన్నీ ఒక్కసారే కనిపిస్తున్నాయి...

సత్యంలో ప్రతినిమిషమూ, ఒక ఉద్వేగమూ, ఆవేదనా తుపానులా పెరిగి పోతున్నాయి. తనది కాని పెద్ద మొత్తం డబ్బు ఈ నిమిషాన తనదే ఐపోయింది. కాని తన ప్రేమాస్పదమైన భార్యా పిల్లలు... దూరమై భిన్నాభిన్నమైపోయారు... చిన్న పిల్లాడు గూడా ఈ చలిలో వానలో ఎంతసేపో బతకడు...సత్యం, కురుస్తున్న జడివాననుంచి, డేరాలోకి పరిగెత్తాడు. అతనిలో తీవ్రమైన ఏదో సంఘర్షణ పెరిగిపోతోంది...

అతన్ని సహాయకదళంవారు పట్టుకుని కూర్చోబెట్టారు. అందులో ఒకతను ఇంకో అతనితో, సత్యాన్ని

చూపిస్తూ, "ఈయన అదృష్టవంతుడేనోయ్. పిల్లాడేనా దక్కాడు..." అంటున్నారు.

సత్యం, డేరామూలన పడుకోబెట్టి కొనవూపిరి తోటి మొమల్తోన్న కుర్రాణ్ణి, ఆ పక్కనే ఉన్న తోలు సంచీనీ కేంద్రీకరించి ఒక్క చూపు చూస్తూ, నిమిషంపాటు నిలబడ్డాడు. సావిత్రీ – డబ్బూ, అతని మనస్సును రెండు వేపులా గుంజుతున్నాయి. నదివొడ్డున దిక్కులేక పడి వున్న శవాలూ, ముక్కలైన చేతులూ కాళ్ళూ, అన్నీ అతనిచుట్టూ తిరిగి చప్పట్లు చరుస్తున్నట్టుగా వుంది.

అతని మతి భ్రమించింది.

అతను పెద్దగా "సావిత్రీ!" అని అరుస్తూ, డేరా బైటికి పరిగెత్తాడు, సహాయకులు వెంటబడ్డా విడిపించుకుని.

— • —

3

రక్తస్పర్శ

జీవితమంటే మజాకాగాదు అది ఒక అగ్నిగుండం. ఒక వ్యక్తి జీవితాన్ని అన్నివిధాలా బుగ్గిచేసినా, అమాంతం నాశనం చేసినా, సంఘం తను చేసిన పనికి తనే సంతోషిస్తుంది. అదే దాని నైజం. తనకి ఎదురు తిరిగినవాళ్ళని అది నీచంగా చిత్రించి బాధపెట్టి, స్మశానంలో వాళ్ళ శవం తాలూకు పొగ కప్పించేవరకూ సంతృప్తి పడకపోయినా, శృతిమించినప్పుడే వాళ్ళ వేనప్పక పొగిడి తీరుతుంది. ఇదే దాని రూపం. సంఘానికి ఆత్మ వుందో లేదో అనేది అనిర్ణీతమైన విషయం. ఆత్మలుంటూ వున్న వ్యక్తులు కలిసిందే సంఘం కనుక, కోటి లక్ష ఆత్మలూ, కోటి ఉద్దేశాలూ వుంటాయనేది కేవలం వాదనకి పనికివచ్చే విషయం మాత్రమే. ఒకణ్ణి సర్వనాశనం చేసే విషయంలోనూ, ఇంకొకడు తను సిద్ధి చె[illegible]టుల్ని బహిరంగంగా ఆమోదిస్తూ, రహస్యంగా ప[illegible]క్షి వృత్తి కేటిస్తున్నా, వాణ్ణి, వాడిసహాస్ర [illegible] [illegible]చే విషయంలోనూ, సంఘం తన లక్ష్య ఆ[illegible]. [illegible] ఉన్నే

శాల్నీ వికృతంగా ప్రవర్తిస్తూనే వున్నది. ఒక చండశాసనుణ్ణి అది తలవొగ్గి భరిస్తున్నది. పదిమందుని ఏదోరకంగా, గొప్ప పేర్లతో మోసం చేస్తున్న పెద్దమనిషిని సహిస్తున్నది. తెల్లగా బట్టలేసుకుని తిరిగే లక్షమంది లోపాయికారీ దుర్మార్గుల్ని అది మాట అనలేకపోతున్నది. తన శ్రమకు తగిన ప్రతిఫలం ఎన్నాళ్ళాగూ పొందలేని కూలివాణ్ణి అది కనికరిస్తున్నది. కాని వాడే దేనికోసమున్నాగాని సమ్మె అంటూ చేస్తే దాన్ని చచ్చేట్టు వ్యతిరేకిస్తున్నది. జేబులు కొట్టేవాణ్ణి దొంగ అని కోర్టులో శిక్షిస్తున్నది. వ్యాపారంలో లక్షలార్జించే వాణ్ణి అభ్యుదయవాదని పొగడుతున్నది! ఒకణ్ణి చంపితే నేరమని ఉరిశిక్ష విధిస్తున్నది. పదిమందిని చంపితే పరాక్రమమంటున్నది. ఇది మన్వంతర గతి లక్షణం!

౨

స్మశానంలో, [illegible] ముఖాలు [illegible] నుంచి పొగ లేస్తున్నవి. కొత్తపేట ముఖద్వారం చివరి పెంకుటింటికి చెందిన కరణంగారికి అంత్యక్రియలు జరుగుతున్నై. ఆయనకి ఒక్క కొడుకు ప్రసాదరావు, వాడి కన్న పెద్దది అనసూయ ఇద్దరే, చుట్టాలంటూ భూమి మీద మిగిలినవాళ్ళు. [illegible] పోయినా, కరణంగారు [illegible] [illegible]

దులు కలిగినా, వాటిని లెక్క-చెయ్యకుండా వం॰ మనిషిని పెట్టుకున్న కాలం గడపటం; ఇవన్నీ కరణంగారి వంటరి బుద్ధిని వ్యక్తీకరిస్తాయి. అయినప్పటికీ ఆయన బతుకున్నంత కాలమూ పలుకుబడితో కాలం వెళ్ళబుచ్చాడు. కరణీకం వదలుకున్నప్పటికీ ఆయనకి కరణంగారనే పేరు స్థిరబడి పోయింది.

నోటిమంచితనాన ఎంతపనైనా సాధించవచ్చునని ఆయన చెబుతుండేవాడు. తీరా ఆయన మరణించేటప్పటికి, దూరబంధువులైనా ఎక్కడన్నా ఉన్నారేమోగాని భోగట్టాకూడా చుట్టుపక్కలవాళ్ళకి అంతు చిక్కలేదు. చిట్టచివరికి ఇరుగుపొరుగున వున్న సాంబయ్యగారూ, అవధాన్లుగారూ నిలబడి నలుగుర్ని పోగుచేసి కరణంగారి అంత్యక్రియలు జరిపించారు. ప్రసాదరావుకి పన్నెండేళ్ళూ, అనసూయకి పదిహేనేళ్ళూ ఉంటాయి, తండ్రిపోయేటప్పటికి. ఇద్దరూ తండ్రికోసం దిగులుపడ్డారు. అయితే ఎంత చిన్నదైనా ఆడది గనుక అనసూయ తమ్ముణ్ణి ఓదార్చింది. ఆమెలోనూ దుఃఖం లేకపోలేదు. స్మశానంనుంచి ఇంటికి వచ్చిన తర్వాత అనసూయ అనుభవజ్ఞురాలైన భార్యలా చేసిన అన్నం ఉడకేయించి, తమ్ముడికి పెట్టి తానూ ఇంత తిన్నది. తమ్ముడికి జ్ఞానోదయం కానందువల్ల ఎక్కడ దిగులు పడిపోతాడో అని పడుకున్నప్పుడు లోపల దగ్గరగా "నాయనా వంటచేస్తాం" అనేది. మనం ఇద్దరం

న్నదంటే!" అని ఓదార్చింది. కర్మ వగైరా చేయడానికి గాను తండ్రి పెట్టెతాళాలు తీసి పైకంకోసం వెతికింది. ఒక కవరులో యాభై రూపాయలనోట్లు కనిపించినై. ఆమె వాటిని తెల్లారి అవధాన్లుగారికిచ్చి "ఇదిగో బాబాయి పైకం. మిగతా పనికూడా తెల్లార్చండి. ఎట్లాగోగా" అన్నది. అవధాన్లుగారు మంచివారు, అభిమాని. ఆ పైన పైకం లెక్కపెట్టి తీసుకొని పాతిక రూపాయలు తిరిగి ఇచ్చేసి, "అమ్మాయీ! లోకజ్ఞానం లేనిదానివి. ఏదో కర్మంటూ చెయ్యాలిగాని దానికి యాభయిలూ, వందలూ ఖర్చుపెట్టక్కరలేదు. మీరెట్లా బతుకుతారో కదా!" అని నిట్టూర్చి మిగతా ఏర్పాటు చేయడానికి వెళ్ళిపోయినాడు.

౩

ఇది జరిగిన రెండ్రోజులకు, కరణంగారి పొలాలు వేసే రైతువచ్చాడు. అనసూయకి ప్రసాదరావునిచూసి [illegible] కళ్ళనీళ్ళు పెట్టుకుని "ఏదో జరిగిపోయింది [illegible]. దిగులు పడకండి. ఆయన [illegible] అయిపోయింది, వెళ్ళిపోయినాడు. మహారాజు పాపం; పసి[illegible]లు మీరెట్లా బతుకుతారో! పెళ్ళి, పేరంటం చెయ్యాల్సినవారు. అమ్మాయి [illegible]

[illegible]

[illegible] నూరు [illegible]యి

రూపాయిలొచ్చినై." అని పైకం బొక్కోంచితీసి ఇచ్చాడు. అనసూయ పైకం అందుకుంటూ "బాబూ, అప్పుడప్పుడు కనబడుతూండు. మాకు ఇంకా చుట్టాలెవరున్నారు నాయనా!" అని ముక్కు చీదుకున్నది. రైతు సాయంత్రం దాకా వుండి అనసూయ బలవంతం చేస్తే అన్నంతిని పోతూపోతూ జాగర్తలు చెప్పి వెళ్ళాడు. అనసూయ తెలివితేటలు గలది. తండ్రి వున్నప్పుడే ఇంటిపనులు చేస్తూ, తీరిక సమయాల్లో రామాయణ భారతాలు చదువుతూం డేది. బోర్డు ఎలిమెంటరీ స్కూల్లో చదువుకోవడంవల్ల రెండు ఇంగ్లీషు ముక్కలు నేర్చుకున్నది. ఈ స్వల్ప విజ్ఞానంతోటే ఆమె తమ్ముణ్ణి కూచోబెట్టి పాఠాలు చదవమని, తనకు తెలిసింది వాడికి చెబుతూవుండేది. ప్రసాద రావు కూడ్రంతోనంవల్ల తండ్రి త్వరలోనే వచ్చిపోయి నాడు. అదినరకే ఐదో తరగతి పూర్తిచేసిప్పటంవల్ల ఫస్టుఫారం చదవటానికి హైస్కూల్లో చేరాడు.

ఆ యేడు శివధాన్లుగారూ, ఆయన భార్యా, అన సూయకి చేదోడువాదోడుగా వుంటూ ఆమెకు చుట్టాలు లేనిలోపం తీరుస్తూవచ్చారు. చేతిలో సమృద్ధిగా పైకం వుండి, అన్ని హంగామాలు చుట్టంపక్కం వున్న నే ఆడ పిల్లకి వరుడు దొరకడం అంతమాత్రం. ఇహ అన సూయకి పెళ్ళియీడు వచ్చినా వరుడు దొరకడం ఎంత

కష్టం! ఉండటానికి పెంకుటిల్లు, ఆరెకరాల మాగాణి వున్నది. సాలుసరి తిండికి లోటు వుండదు. ఇట్లా ఒక భాగంలో ఎవర్నో అద్దెకు కుదిర్చాడు అవధానిగారు. అదాక ఎనిమిది రూపాయలొస్తాయి. ఐతే కట్నం, కానుక ఇవ్వలేదే జాలిదలచి ఎవరూ అనసూయని పెళ్ళాడేందుకు రారు. ఇవన్నీ అవధాన్లుగారు ఆలోచించారు. ఆయనకు సంతానము లేకపోవడమే, కరణంగారి సంతానంమీద మమకారం కలిగివుండేట్టు చేసింది అనొచ్చు.

పెళ్ళికేంతొందర! అని వూరుకోటానికి ఆయన మనసొప్పలేదు. పెళ్లి ఎప్పటికైనా కావాల్సిందే. అసలు కరణంగారు బాగుంటే ఈయేడే పిల్ల పెండ్లి చేయాలని ప్రయత్నం చేసివుండేవారు. ఒకరోజున తనతో ఆమాటే అన్నాడు కూడాను. అనసూయతో ఈ గొడవంతా చెప్పి ఆ అమ్మాయి మనస్సు చెడగొట్టడంకన్న, తనే ఒక సంబంధం కుదిర్చి, ఆ తర్వాత చెబితే, ఆ అమ్మాయైనా తనని కాదనదు. అంతవరకూ అవధానిగారికి గట్టివిశ్వాసం వుంది. అయితే, ఎట్లాగైనా పరాయివాళ్ళు! లోకం తనని ఏదో తప్పుబట్టి దూషించవచ్చు. నిందమోపటం ఎంత తేలిక! కాని ఎంత మంచిపని చేసినా లోకాపవాదం తప్పదని అవధాన్లుగారు నిర్ణయించుకొని, వరాన్వేషణకు పూనుకొన్నారు. తన శక్తికొద్దీ ప్రయత్నమంతా చేస్తే

విఫలమయ్యే పన్లే వుండవు, ఆ ప్రయత్నంలో లోపముం
డకపోతే. అట్లాగే మరొక రెండు నెలల ప్రయత్నం తరు
వాత అవధానిగారికి ఒక వరుడు దొరికాడు. ఇతనికి తల్లీ,
దండ్రీ లేరు. మేనమామగారి ఇంట్లోవుంటూ ఏదో ఆఫీ
సులో ఉద్యోగం చేస్తూన్నాడు. పాతిక రూపాయలు
తెస్తాడు. ఇరవైనాలుగేళ్ళ వయస్సు. ఆస్తంటూ సెంటు
భూమి లేదు. జానెడు కొంపా లేదు. జీతం రాళ్ళతో ఈడు
రోమని మేనమామగారింట్లో కాలం వెళ్ళబోసుకుంటు
న్నాడు. అసలు తనకి పెళ్ళి అవుతుందా అని నిరుత్సాహ
పడ్డాడుట. ఈ సంబంధం కుదర్చడంలో అవధానిగారికి
రెండు సౌకర్యాలు కనపడ్డాయి. మొదటిది కట్నం ఏమీ
ఇవ్వనక్కర లేకపోవడం, రెండోది వరుడు ఉన్న వూళ్ళో
వాడే కావటం. మరొక్క- ఆశకూడావున్నది అవధాని
గారికి. అల్లుడుకూడా కరణంగారింట్లో ఉండిపోయ్యే అవ
కాశం లేకపోలేదని.

వెండిచెంబులూ, పట్టుబట్టలూ, పెళ్ళి ఖర్చులూ
భరించేటట్లయితే, వచ్చే వైశాఖంలోనే శుభముహూ
ర్తము చూడవచ్చు అన్నాడు వరుడి మేనమామ. ఆయన
పేరు సత్యనారాయణ. లావుగా, పొట్టిగా ఉంటాడు.
స్వభావం కూ[illegible]యిందే! [illegible] మేన
ల్లుడ్ని ఎట్లాగైనా ఇక్కడించి వదిలించాలనేది ఆయన

ఏకైక ఆశయంగా కనపడ్డది. ఈ మాటలను ఆయన రహస్యంగా దాచుకో లేదు. పైకి అన్నాడు మహారాజు. "అవధాని గారు సత్యనారాయణ గారు పెట్టిన షరతులన్నీ ఒప్పుకొని "అట్లాగేనండీ, పదబద్ధాలాడన్నా ఒక పెళ్ళి చేయమన్నారుగదండీ! అట్లా అబద్ధం ఏమీ అవసరం లేకుండానే పుణ్యం కట్టుకుందాం మనం" అన్నాడు. సత్యనారాయణ ఆమోదసూచకంగా తలూపి "ఏదో లెండి. వాళ్ళిద్దరూ బాగుంటేనే మనకి కావాలి. కట్నాలూ, కానుకలూ పుచ్చుకోవటం బొత్తిగా నా మతానికి వ్యతిరేకం" అన్నాడు, తన కొడుక్కి వెయ్యనూట పదహార్లు చాలవని, సైకిలూ రిస్టువాచీ ఇవ్వాలని, కాబోయ్యే వియ్యాంకుడితో బేరమాడుతున్న పెద్దమనిషి! వాళ్ళ ప్రవృత్తి లోపాలతో తన కేంపని అనుకున్నాడు అవధాని. "సరే, కానీండి—శుభముహూర్తం పెట్టించమంటారా?" అని అవధాని ఇంటికెళ్తూ అడిగాడు. సత్యనారాయణ "అలాగే, అలాగే" అన్నాడు.

పెళ్ళికి ముహూర్తం వైశాఖంలోనే కుదిరింది. ఇక మూడు నెలల వ్యవధి వుంది. ఈలోగా అవధాని అనసూయకు ఒకనాటి రాత్రి జరిగిందంతా చెప్పి, "అమ్మాయీ, నీ ఉద్దేశం ఏమిటో చెప్పు; నా లోపం లేకుండా తంటాలు పడుతున్నాను; నీకేమైనా ఆక్షేపణవుంటే నాతో చెప్పేసెయ్; కలకాలం కాపురం

చేసేది నువ్వు" అని అడిగాడు. అనసూయ చెప్పేమాట ఎత్తేటప్పటికి సిగ్గుపడి "బాబాయి, కానీండి" అని వూరు కుంది, నేలకేసిచూస్తూ.

"అట్లాకాదమ్మా, చెప్పు. వయసువయసూ అదీ, ఈడుజోడూగానే ఉంది. ఇంకో విశేషం ఆలోచించు. ఆ పిల్లాడుగూడా మన ఇంటికివచ్చేస్తాడు. ఆ మేనమామ దగ్గర వుండటంవల్లనేమో ఉనూరుమని వున్నాడు! ఇక్కడికివస్తే బాగా ఉంటాడు."

అనసూయ ఎక్కువగా యేమీ మాట్లాడలేదు. "మీరు నన్ను చెడగొట్టాలని పెళ్ళిచేయటం లేదుగదా, బాబాయి" అని నవ్వి వూరుకున్నదామె. అవధాన్లు ఆమెలో కనిపించిన ఆమోద భావనని అంచనాచేసుకుని సంతోషించాడు. మానసటి రోజునుంచే అవధాన్లు పెళ్ళి ప్రయత్నాలలో లీనమైనాడు. "పెళ్ళిజరగటమూ, ఆరో నెలకే పునస్సంధానము కావటమూ, వెంకట్రావు అవధాన్లుగారి సలహాతో అనసూయ దగ్గర ఉండిపోవడం జరిగినై. వెంకట్రావు నిమ్మదస్తుడు. అనసూయతో అతను చాలా అన్యోన్యంగా ఉంటూవచ్చాడు. ఉద్యోగంలో తను సంపాయించేదీ, భార్యతాలూకు సొమ్మూ కలిపి జయప్రదంగా కాపరాన్ని నడుపుకుంటూ వచ్చాడు అతను. అవధాన్లుగారి మనసు కుదుటపడ్డది. మగ

దిక్కుంటూ యేర్పడ్డ తరువాత సంసారానికి ఇంకేం కావాలీ ?

ప్రసాదరావు ఆ యేడు ఫస్టుఫారం ప్యాసైనాడు. అనసూయ తగని సంతోషపడ్డది. తమ్ముడు బి. ఏ. చదవాలని ఆమె ఆశపడ్డది. దానికితగ్గట్టు ప్రసాదరావు చదువే లక్ష్యంగా అల్లరి, ఆగం లేకుండా ఒదికిపోతూ వచ్చాడు. బావగారు బావమరిదిని ప్రేమతో చూడటమే కాకుండా అతని చదువులోనూ శ్రద్ధతీసుకొని ఆ ద్వారా భార్యని సంతోషపెడ్తూ వచ్చాడు. సంవత్సరంపాటు ఏ విశేషాలు లేకుండా జరిగిపోయింది. అయితే అది ఎల్లకాలమూ సాఫీగా జరుగుతుందా ? అట్లా సాఫీగా జరిగేటట్లయితే జీవితాల్లోంచి కష్టాలెట్లావస్తాయి గనక ! అనసూయ భర్తకి ఒకరోజున తలనొప్పి వచ్చింది. మాపటిరోజు జ్వరంతగిలింది. డాక్టరు దగ్గరకి తమ్ముణ్ణి పంపింది అనసూయ. డాక్టర్ విధిగా వేయాల్సిన చికిత్స అంతా చేశాడు. పాపం, డాక్టర్‌కి అలవికాలేదు. ఐదురోజులు నిద్రాహారాలు లేకుండా శుశ్రూష చేసింది అనసూయ. ఇంకో డాక్టర్ వచ్చాడు ఆయన వైద్యం ఇంకో రెండు రోజులు జరిగింది. తర్వాత వెంకట్రావు వైద్యాలూ, భార్యప్రేమా, రక్షించలేని స్థితిలో మృతినొందాడు.

మళ్ళీ ఇరుగుపొరుగు పోగైనారు. వెంకట్రావు మేనమామ, ఆయనభార్య వచ్చేశారు. అనసూయని

నానా మాటలు అన్నారువాళ్ళు. "ఈ ముదనష్టప్పు పెళ్ళి చేసి పెట్టి సిక్షేపరాయుడల్లే కన్నవాడు దాపురించకు పోయినాడు" అని సత్యనారాయణ భార్య పెద్దగా ఏడ్చింది. అనసూయకు యివన్నీ శూలాలల్లే తగిలినై. తను నూరేళ్ళ కాపురం తగలబడిపోయి ఏడుస్తుంటే ఈ నింద గూడా ఏమిటని ఆమె వాపోయింది. అవధాని గారి భార్య అనసూయని కావిలించుకొని ఓదార్చింది. కాని ఓదార్పు లతో గాయం మానుతుందా ? అయితే ఒకటి - వెంక ట్రామప్ప శవాన్ని స్మశానంచేర్చి దహనక్రియలు, అయిం దాకా వుండి, సత్యనారాయణ, ఆయనభార్యా ఎటు వాళ్ళు అటుపోయినారు. మళ్ళీ అవధాన్లుగారూ, అన సూయ, ప్రసాదు మిగిలారు. కాలవలో స్నానంచేసి ముగ్గురూ ఇంటికొచ్చారు. ఇల్లంతా ఎలా తెలబోతు న్నది. అనసూయ యేడ్పుకు అంతులేదు. ఇట్లా టప్పుడు అవధాన్లుగారు మళ్ళీ ధైర్యం చెప్పాల్సి వచ్చేటప్పటికి చాలా ఇదయినాడు. ఏంచెబుతాడూ ? పదిమంది వ్వన్నా నిందని అనసూయకు వైధవ్యం ప్రాప్తించిందంటు ఆయ నకే చాలా కోపం వచ్చేసిట, ఆ నీతిమీద. ఆ కోపం విచారంగా మారి ఓదార్పుమాటలుగా వెలువడ్డాయి.

"అమ్మా, మనుష్య ప్రయత్నానికి లోటు లేకుండా మందిప్పించాం, డబ్బు ఖర్చు పెట్టాం. ఎవరికి ఎన్నాళ్లు రాసిపెట్టివుందో ఎవరెరుగుదురమ్మా ! వచ్చేయేళ్ళు

వచ్చి నేను బ్రతికివుండటం యేం? పాతికేళ్లు నిండని వాడికి నూరేళ్లునిండటం ఏం? అంతా ఈశ్వర విలాసం కాకపోతే? అమ్మాయీ యేడవకమ్మా, ఏడిస్తే పోయిన వాళ్లు వస్తారుగనకనా?" అని చాలా రాత్రివరకూ కూర్చుని-అవధానిగారూ, ఆయనభార్యా అనసూయను అనునయించారు. పదిరోజుల వరకూ అనసూయకు మనస్సు మనసులో లేదు. కాని రోజులు గడిచినకొద్దీ జరిగినవాటిని మర్చిపోవటమే జరగకపోతే మానవ జీవితం దుర్భరమౌతుంది. అట్లాగే అనసూయకు అన్నీ నీడలవలె మరుగుపడసాగినై. ఆమె తన జీవితానికక తమ్ముడే ఆధారమనుకోవటంలో అసహజమేముంది? తన ఆశలన్నిటినీ తమ్ముడిమీదే వుంచి అనసూయ జీవితాన్ని బరువుగా నెట్టసాగింది.

౪

నిమ్నోన్నతాల సహజమైన సాంఘిక జీవనం అసహజత్వంలో నలిగి నాశనమై పోతుంది, ఒక్కొక్కప్పుడు. లేదా, ఉజ్వలంగా పైకివచ్చి అన్ని సాంఘిక మర్యాదల్నీ పొందుతుంది. జీవితంలో సుఖభాగ్యాలకు బహిరంగంగా తిలోదకాలిచ్చి అనసూయ సంఘనీతికి బద్ధురాలై నూరేళ్ళునిండిన వయోవృద్ధురాలిగా కనపడ సాగింది. కాని ఒకవంక భర్తకలిగించిన నూత్నసుఖావ

శేషం ఆమెని ఏదో అర్థంకాని ఆందోళనలో పడవేసింది. అయితే ఆ ఆందోళనని వెనక్కినెట్టి అనసూయ తమ్ముణ్ణి ప్రాణప్రదంగా చూస్తూ, వాడి చదువుమీదనే దృష్టి నంతా కేంద్రీకరించి ప్రసాదరావు ఒకొక్కక్లాసే పైకి పోతున్నకొద్దీ ఇంట్లోఖర్చులు తగ్గించుకుంటూ జీతాలకీ పుస్తకాలకీ కట్టుతున్నది అనసూయ.

ప్రసాదరావు రాను రాను పోకిరీగా తయారు కాసాగాడు. న్యాయమైన బడిజీతమూ, పుస్తకాలఖర్చే భరించటం కష్టంగా ఉన్నప్పుడు వాడి సిగిరెట్లఖర్చూ సినిమాల ఖర్చూ భరించటం అనసూయకు గడ్డుసమస్య అయింది. అయితే ఈ క్లిష్టపరిస్థితిని తమ్ముడికి తెలియ నిచ్చినందువల్ల వాడి మనసు చెడి, చదువు పాడవుతుం దేమో నని అనసూయ తమ్ముడికి ఇవేమీ తెలియనియ్య కుండానే నెట్టుకువస్తున్నది. ఎంతయినా మోయలేని బరువువేస్తే బండి బోల్తాకొట్టకేం చేస్తుంది? అయితే అన సూయకి ఒక్క నప్పుకల బాగా హెచ్చసాగింది. ఎన్ని కష్టాలయినా భరించాలి. అసలెందుకు కష్టాలు రావాలి? తను ఏ సుఖాలకీ నోచుకోలేదు. సరే తనది ఆడపుటక. మగపిల్లాడు చదువుకునైనా పైకి రావలసినవాడు; పెళ్ళి పేరంటం చేసుకొని కలకాలం సుఖించాల్సినవాడు. వాడికి కూడా సుఖం లేకుండా ఇట్లా దరిద్రమేమిటి? దీన్ని ఎట్లా

పరిష్కరించడం ? ఆమె రాక్షసులకి రాత్రుంబు ఈ ఆలో
చనలతో నిద్రకూడా పోవటం లేదు. ప్రసాదరావు కనీసం
ఈ పరిస్థితిని గుర్తించడానికికూడా తయారయినట్టు ఏ
కోశానా కనిపించలేదు.

వాడికీ మొండితనం. "అక్కాయ్, పావలా
ఇయ్యవే" అనేవాడు. "సాయంత్రం ఇస్తా, బాబూ"
అనేది అనసూయ. ప్రసాదరావు ఆ పూట భోంచెయ్య
నని మొండికేసి పావలా గుంజుకుపోయేవాడు. స్కూల్లో
హైస్కూలు కుర్రాళ్ళతో తులతూగాలని వాడి కోర్కె.
వాళ్ళందరూ ఖద్దరుసిల్కు లాల్చీలూ, ఫుల్ ట్రౌజర్లూ
తొడుక్కొని ఇంట్రవల్ టైములో విల్స సిగరెట్లు తాగ
లేస్తూ ఖుల్లాసాగా ఫ్రంటూంటే, తనెందుకు అట్లావుండ
కూడదు ? అని ఆ కుర్రాడు తెలిసీతెలియనివయస్సు అనుకొని
బాధపడసాగాడు. ఈ సంగతులన్నీ సిగరెట్టుని మినహా
యించి అక్కతో చెప్పుకున్నాడు. పూర్తిగా చెప్పటం
కాకుండా నిరశనవ్రతాలు చేయ నారంభించాడు. అన
సూయ తమ్ముడికి నయాన చెప్పచూచింది. వినే ధోరణి
లేదు వాడిలో. ఇక ఆమె వేరేమార్గం ఆలోచించాల్సి
వచ్చింది. వాడి కోర్కెల్లో తప్పేమీ కన్పించలేదు. సరి
గదా, అవి న్యాయంగానే తోచినై. మంచి గుడ్డలు కావా
లనటంలో దోషమేముంది ? అని అనసూయ తనలో తను

నిర్ధారణకు వచ్చి, "అట్లాగే బాబూ, గుడ్డలు కుట్టిస్తాను" అని తమ్ముణ్ణి ఆ పూటకి ఓదార్చి బడికి పంపింది.

ప్రసాదరావు వెళ్ళిం తర్వాత ఆమె అవధానిగారి దగ్గరకు వెళ్ళి "బాబాయి, కాస్త పైకం కావాలి, మన రైతుని పిలిపిస్తావూ?" అన్నది. అవధాన్లుగారు అదే నెలలో రెండుసార్లు పైకం తెప్పించి యిచ్చాడు గనక ఆశ్చర్యపడి, "ఇదేమిటమ్మా, యీ సంవత్సర గ్రాసం రెండు నెలల్లోనే ఐతే ఎట్లా? పొదుపుగా వాడుకోవాలమ్మా! ముందుసంగతి ఆలోచించకపోతే ఇబ్బంది పడతావమ్మా. పెద్దో, చిన్నో చెబుతున్నాను విను" అన్నాడాయన. అనసూయ నిజంగా నలుగులాడింది కాస్సేపు. జరిగిన వాదన గుర్తు తెచ్చుకుని, "నిజమే బాబాయి. కాని పిల్లాడికి సరియైన చొక్కా ఒక్కటీ లేదు! ఏం చెయ్యమంటావు? ! వాడికన్నా ఎక్కువా?" అనగలిగింది. అవధాన్లు ఆపైన ఏమీ అనలేకపోయినాడు, తెలుసును తెలుసు అనసూయకు తమ్ముడంటే వుండే ప్రేమసంగతి. "సరేనమ్మా పిలుస్తాను.!" అనేసి వూరుకున్నాడు.

అట్లాగే తెల్లారి రామిరెడ్డి తన కొడుకు చేతికి ఏభయి రూపాయిలిచ్చి పంపించాడు. అనసూయ ఈ పూటకి ఇక్కడే భోంచేసి వెళ్లు. పొద్దుపోయిందిగా!" అన్నది. రామిరెడ్డి కొడుకు శేషిరెడ్డి బలిష్ఠంగా అందంగా

వుంటాడు. స్వభావం అతిశాంతమైంది. మంచీ చెడ్డా తెలిసిన పల్లెటూరి రైతుబిడ్డ గాబట్టి "అట్లాగేనమ్మా, మీరు కోప్పడకుండా వుంటే ఒక సంగతి చెబుతాను" అన్నాడు మెల్లిగా. అనసూయ చిరునవ్వు నవ్వి చెప్పనాయనా నాకు కోపం ఏమిటి?" అన్నది. శేషిరెడ్డి వసారాలో మంచం వాల్చుకు కూర్చుని "నాన్నగారున్నప్పుడు పొలం ఎవరికో తాకట్టు పెట్టారట. ఈ సంగతి మొన్న తెలిసింది. తాకట్టు విడిపించుకోకుంటే వచ్చేయేడు పంట రాదు. మా అయ్య వినాత్తో చెప్పమన్నాడు." అంటూ అనసూయవంక చూశాడు. అనసూయ దెబ్బతిన్న లేడి పిల్లలా అదిరిపోయి "ఈ కష్టాలు చాలక ఇదొకటా నాయనా! ఎంతకు తాకట్టు పెట్టాడో ఆయన. ఇప్పుడు ఎంతపైకం ఇస్తే విడుదల అవుతుంది? ఇదేం ఖర్మం!" అన్నది దిగాలు పడిపోయి. శేషిరెడ్డి నెమ్మదిగా ఆమెను ఓదార్చి, "ఎంతో కాదమ్మా! దిగులు పడకండి. రెండొందల ఏభైట. ఈకేత్తా పంట వాళ్ళకిచ్చేశామంటే తాకట్టు విడుదలైపోతుంది" అన్నాడు. అనసూయ ప్రాణం ఒక్కసారి గడగడలాడి మళ్ళీ కుదుటికి వచ్చింది. "ఏం ఫరవాలేదంటావు కాని వచ్చే ఏడు అబ్బాయి చదువెట్లా! మా తిండీ తిప్పలూ ఎట్లా!" అన్నది. శేషిరెడ్డి [illegible] గుడ్డి వెలుగులో పరీక్షగా చూశాడు. ఆమె మాయకమైన [illegible] శేషిరెడ్డి హృదయం ద్రవించిపోయింది.

పాపం ఆమెను అన్నికష్టాలూ ఒక్కసారి వరుసగా వచ్చి పడుతున్నాయి. "భయపడకండమ్మా, మా అమ్మ ఆ పైకం కట్టేస్తాను. తర్వాత నెమ్మదిమీద మనలో మనం సర్దుకోవచ్చు. అయితే మీరు కొంచెం పొదుపుగా కాలం గడపాలమ్మా. రోజులు చాలా గడ్డుగా వున్నాయి సుమండీ" అన్నాడు శేషిరెడ్డి.

అనసూయకి కృతజ్ఞతావేశంలో కళ్ళనిండా నీళ్లు నిండినై. "నాయనా, మీ ఋణం నేను తీర్చుకోలేను. నన్నూ పిల్లల్నీ ఉపేక్షించకండి, మా అవస్థ భగవంతుడికే ఎరుక" అన్నది గద్గదగా. శేషిరెడ్డి కంచంమీదనుంచి లేస్తూ "మరేం ఫర్వాలేదమ్మా, మనిషి అన్న తరువాత ఆమాత్రం ఒకరి కొకరం సాయం చేసుకోకపోతే ఎట్లా?" అని, "అమ్మా, నేను సినిమాకి వెళ్ళొస్తా. పదింటికే వచ్చేస్తాను, తలుపు తీయగలరా?" అని అడిగాడు. "దానికేం భాగ్యం నాయనా! నీ సొంత ఇల్లనుకోని రా, తలుపు తీస్తాలే. ఇప్పుడే భోంచేసి పోరాదూ? తిరిగి వచ్చేటప్పటికి పొద్దెక్కుతుంది గా!" అన్నది యథార్థమైన ప్రేమతో. శేషిరెడ్డి మెట్లు దిగుతూ—"ఇప్పుడు ఆకలిగా లేదమ్మా, మళ్ళీవచ్చి తింటాలెండి" అంటూ సినిమాకి వెళ్ళిపోయినాడు. అనసూయ అతను వెళ్ళినవైపే చూస్తూ వసారాలో కూలబడిపోయింది. జరిగిన సంగతి అంతా

వింటున్న అర్ధభాగంలోని అన్నపూర్ణమ్మ వాళ్ళ భాగం లోని వసారాలోనే కూర్చుని "అనసూయమ్మా, ఏమిటి అంటున్నాడతను!" అని అడిగింది. అనసూయ శూన్యమైన ఇంట్లోకి చూపుపోనిస్తూ "ఏముందండీ, పొలం తాకట్టులో వుందట, విడిపించాలని చెప్పాడు; అట్లాగేనన్నా" అని వూరుకున్నది. ఇంతలో బూట్లు టకటక లాడిస్తూ ప్రసాదరావు వచ్చాడు. వస్తూనే, "అక్కా, అన్నం పెట్టవే, రెండో ఆటకి పోవాలి" అన్నాడు. అనసూయ చప్పున లేచి "రా నాయనా, అన్నం తిందువుగాని" అంటూ లోపలికి వెళ్ళింది. ప్రసాదరావు బూట్లు విప్పి గుమ్మందగ్గర పడేసి లోపలికి వెళ్ళి పీటమీద ముందు కూర్చుని వడ్డించిన అన్నం ముద్దచేస్తుండగా "అక్కాయ్, సినిమాకి డబ్బు లియ్యవే" అని అడిగాడు. అనసూయ తమ్ముణ్ణి కాస్త విసుగ్గా చూచింది. కాని వాడు అడిగింది మహాపుణ్యం లేదు అర్ధరూపాయి అనుకొని, స్థిమితపడి "ఇస్తాలే బాబూ, భోంచెయ్యి" అన్నది. ప్రసాదరావు అక్కయ్య హామీతో భోంచెయ్య నారంభించాడు. [illegible]

[illegible]. (కృష్ణా జిల్లా)

ప్రసాదరావు ఆ ఏడు పరీక్ష తప్పాడు. కారణం పరీక్షలప్పుడు జ్వరం రావటం వల్ల పరీక్షకి వెళ్ళలేకపోయినాడు. అనసూయ ఏమీ అనలేదు. ఒకొక

రెండుమూడు వందల రూపాయలు ఖర్చు కనబడు తున్నది. అయితే ఈ ఖర్చు ఎట్లా పూడటం? అనసూయ ఆలోచించాల్సిన అవసరం కనపడసాగింది. ప్రసాదరావు ప్రత్యేక ఖర్చులు పెరగడం కన్పించింది కాని, ఎందులోనూ తరుగు కన్పించలేదు. అనసూయ మనస్సులో ద్వంద్వ యుద్ధం పట్టది. తనదేమీ గొప్ప సంపాదన కలకాపురం కాదు. నెలకి వందా, వందన్నర సంపాదించేవాళ్ళకే చేతిలో డబ్బు తెమలక ఇబ్బంది పడు తున్నారు. తనదేపాటి? సాలుకి రు 240/- లు వచ్చే సంసారం. ప్రసాదరావు డాబు దర్పాలకు భస్మమైపోతు న్నది...అయితే తల్లీ తండ్రీ లేని పిల్లాడు వాడికం లేనా?!...ఇట్లా అనసూయ ఆలోచనలతో బరువెక్కిన మనసుకి ఉపశాంతినివ్వలేకపోయింది. ఈ పరిస్థితుల్లో అద్దె భాగంలో ఇదివరకున్నవాళ్ళు ఖాళీచేసి వెళ్ళటమూ, ఎవరో కొత్తవారు రావటమూ జరిగినై.

కొత్తగావచ్చిన సోమసుందరంగారు వ్యాపారస్థులు. ఆయన ఊరుచివర ఇల్లు కట్టిస్తున్నాడు. అది పూర్తయే వరకు వుంటానని చెప్పి అద్దె పదిహేనివ్వటానికి అంగీకరించాడు. ఆయనకి 50 ఏళ్ళుంటాయి. భార్యని పుట్టింటికి పంపించాడు. ఆమె గర్భిణీగా వుండటంచేత. ఒంటరిగా హోటల్‌లో భోంచేసి వ్యాపారం చేస్తున్నా . ఆయన

అడపా దడపా దొడ్లోకి స్నానానికి వచ్చినప్పుడు, వేరే పనిమీద వచ్చినప్పుడు అనసూయ కనపడి తప్పుకోవడం జరిగింది రెండు రోజులపాటు. ఒకరోజు సాయంత్రం సోమసుందరం తావాలని దొడ్లో మంచం వేసుకుని కూర్చుని చదవటం ఇష్టం లేకపోయినా, ఒక పుస్తకం తిరగేస్తున్నాడు. అనసూయకేమీ ఘోషా నియమాలు లేవు. అనవసరపు సిగ్గూ లేదు. ఆమె తనపనేదో పను చేసుకుంటూ రెండో వ్యక్తి ఒకడు దొడ్లో వున్నా సంగతే పట్టించుకోలేదు. సోమసుందరం అనసూయ అందానికి కాస్త చలించాడు. ఆమెని ఎట్లాగైనా పలకరించాలని తాపత్రయపడుతూ ఆలోచన సాగించాడు. చివరికి "ఏమండీ, కాసిని మంచినీళ్లు ఇవ్వగలరూ?" అని అడిగాడు. అనసూయ అలాగేనని జవాబిచ్చి, గ్లాసులో మంచినీళ్లు పట్టుకెళ్లి ఆయనకి ఇచ్చింది. ఈ సంభాషణ కొంచెం పరిచయం పెరగటం, సోమసుందరం తన హోటల్ తిండి సంగతి అనసూయకి చెప్పటం, "నానీ నేను వండి పెడతానులెండి" అని అనసూయ అనటమూ జరిగినై. అయితే సోమసుందరంగారి ఆశయం ఇంతటితో ఆగలేదు. అసలు మగవాడి ఆశయం ఇదా! స్త్రీ అంటూ కనబడితే, మగవాడి లోపలి నిజస్వరూపం బయటికి రావటం. నాలుగు రోజులు మామూలుగా జరిగిన తర్వాత అనసూయతో కూడా కాస్త మాట్లాడ గలిగింది. భర్త పోయిన నాలుగేళ్ళ

నుంచీ పురుషులతో పరిచయం లేకపోవడం చాతనో లేక మరొక కారణమో తెలీదు. అనసూయ వాళ్ళు గదు ర్వాట్లు పొడవటం సోమసుందరంగారి ఆశయము నెరవేరటమూ జరిగినాయి.

అనసూయ ఆ రాత్రి సోమసుందరంగారితో తన ఆర్థికస్థితిని గురించి హృదయం ద్రవించేటట్లు చెప్తున్నది. ఆయన ఒక్క క్షణంకూడా ఆలసించకుండా జేబులోనుంచి నాలుగు వందల రూపాయలు తీసిఇచ్చి, "నువ్వు డబ్బుకు ఎప్పుడూ ఇబ్బంది పడకు. ఇంకోటి కూడా వుంది. నిగ... లోకులు ఆడిపోస్తారని నువ్వు భయపడవచ్చు; అదేమీ జరక్కుండా నేను చేయగలను" అని హామీ పడ్డాడు. అనసూయ ఒక్క దెబ్బన రెండు విజయాలు సాధించింది గనక, "పోదురూ, లోకం నన్నేమన్నా పుక్కరించింది గనకనా? ప్రసాదమే కాస్త చదువుకుని సంపాదనపరుడైతే, అందరూ అప్పుడు మూగుతారు" అన్నది ధైర్యంగా. సోమసుందరం ఆమె ధైర్యానికి మెచ్చుకుని "అయితే మనకి చిక్కులేదు" అన్నాడు. ప్రసాదరావు చదువు యస్. యస్. యల్. సి. తో సరి. ఫిఫ్త్ ఫారం పరీక్ష ప్యాసయిన రోజున ప్రసాదరావు అన్నం దగ్గర— "అక్కాయ్, ఒక సైకిల్ కొనిపెడితేనే, స్కూలుకి నడవడం యాతనగా వుంది" అన్నాడు, జాలి ముఖం పెట్టి. అనసూయ పళ్ళు నూరుతూ "దానికేరా,

అప్పాగే కొనుక్కుంటువు గాని" అన్నది. ప్రసాదం సంతోషంగా స్వీకరించాను. సోమసుందరం భార్య ఆరోగ్యరీత్యా [illegible] కావటంవల్ల ఎప్పుడో కాని ఆయనా అనసూయా కలుసుకోవటం సంభవం కావటం లేదు. అయితే సోమసుందరం భార్యతో అనసూయని తెగపొగడి ఉండటంవల్ల, ఆమెకి ఏ ఇతర అనుమానాలకీ తావు లేకుండా పోయింది. అనసూయకీ సోమసుందరానికీ వున్న వయోభేదం అన్ని అనుమానాలకీ పరిహారంగా పనిచేసింది. అనసూయ సోమసుందరాన్ని "రామయ్య గారూ" అని పిలుస్తుంది. ఆవేళ సోమసుందరం స్నానం చేస్తున్నప్పుడు, అనసూయ – అన్నయ్యగారు అక్కడే వున్నా – లక్ష్యం చెయ్యకుండానే "రామయ్యగారూ బాబు ఒకసైకిలు కావాలంటున్నాడు; సైకిలు ఇస్తారు, ఒకటి జేరంచేసి కొనిపెట్టరూ!" అన్నది లాల్యంగా. సోమసుందరం పెద్దపెట్టున నవ్వినవ్వి నవ్వి "దానికేముందమ్మా, తెప్పిస్తాను పంపుతాను. సైకిలు [illegible] ఇద్దరుగారిదేనా" అన్నాడు. అనసూయ "[illegible]" అని హెచ్చరించింది.

౬

రోశయ్య [illegible] సమయం దొరికినప్పుడల్లా అనసూయ ఇంట్లోకి మకాం వేస్తున్నాడు. అప్పుడైనా

ఏమంత బీదరైతు కాదనే చెప్పాలి. పది పన్నెండెకరాల సొంత వ్యవసాయమూ, ఆపైన కొంత కవులుకు పుచ్చుకొని వున్నదీ వున్నది. కాస్త పచ్చగా ఉన్న బాపతే. అనసూయ తరహా కాస్త పెద్దమనిషి తరహాయే! ఆమె మొదట్నించీ వున్నా, లేకపోయినా హుందాగానే ప్రవర్తిస్తూ వచ్చింది. శేషిరెడ్డికి ఆమె పెట్టినఖర్చు కాస్త ఆశ్చర్యాన్ని కలిగించినా, అనుమానానికి ఆస్కారం ఇవ్వలేదు. అతను మామూలుగానే ఒకరోజు సినిమా చూసుకొని పదిగంటలవేళ వచ్చి తలుపు తట్టాడు. అనసూయ నిద్రమత్తుగా తలుపు తీసింది. శేషిరెడ్డి "మిమ్మల్ని కష్ట పెడుతున్నానండీ" అని తనను నొచ్చుకున్నాడు. అనసూయ చిరునవ్వు నవ్వి "అబ్బే. ఇదేమిటి నాయనా మీ కష్టం ఎన్నాళ్ళకీ తీర్చుకోలేను" అనేసి అతనికి భోజనం పెట్టింది. భోంచేస్తున్నంతసేపూ శేషిరెడ్డి కళ్ళు అనసూయ మీదే వున్నై. అనసూయ కూడా అతనివైపే చూచింది.

శేషిరెడ్డికి ధైర్యం చాలలేదు. బ్రాహ్మణ వితంతువు. హుందాగా బ్రతుకుతున్నది. ఆమె చూస్తోందీ అంటే ఆ చూపు మామూలు చూపేనేమో?! అనుకుని వసారాలో మంచంమీద నడుం వాల్చాడు. అనసూయ వాకిలి లోపలవైపు కూర్చుని "నాయనా. అంతా కులాసా?" అని అడిగింది. ఆమె గొంతులోని మృదుత్వం శేషిరెడ్డిని ఒక్క ఊపు ఊపింది. మంచంమీద వెన్నెలలా

పడుకుని "అంతా బాగానే వున్నారండీ మీ దయవల్ల" అన్నాడు శేషిరెడ్డి. అనసూయ అతని నైఖరిని పసిగట్టి వుండాలి. "నాకు చాలా ఓ వంద రూపాయలు ఎల్లుండికల్లా కావాలి. బాబుకి స్కూలు జీతం కట్టాలిసొచ్చింది. డబ్బెట్లా కూడుతుందా అని చస్తున్నాను" అన్నది మెల్లిగా. ఆమె గొంతు "పూర్వ్యంగాను, మాధుర్యం గాను వినపడ్డది శేషిరెడ్డికి. "దానికేమండీ నేను తెచ్చి పెడతాలెండి. మీకు ఇబ్బంది పడకండి" అన్నాడు అతను. అనసూయ శేషిరెడ్డిలో మార్పుకి సంతోషిస్తూ "కాసిని మంచినీళ్లు కావాలా?" అంటూ ఇత్తడి చెంబుతో నీళ్లు తెచ్చి అతని మంచం తలవైపున పెట్టింది. మసక చీకట్లో శేషిరెడ్డి అనసూయ చెయ్యి సరదాగా పట్టుకున్నాడు' ఏమయితే అయిందని. అనసూయ అతన్ని నిరాకరించ లేదు. శేషిరెడ్డి తెల్లారి తనవూరుకు పోయి గంటలమీద వందకి వందన్నర పట్టుకువచ్చి అనసూయకిచ్చాడు. అనసూయ డబ్బు లెక్కపెట్టి తీసుకుంటూ "చెల్లేసుకుందును గానీలే నాయనా, బాబుకి ఇంత అని" అన్నది మర్యాదకి. శేషిరెడ్డి తన హుందాకు లోటు రానివ్వటం, ఆమెకి ఇష్టంలేదు. దాన్నర్థం చేసుకున్న అతనుగూడా "అలాగే నమ్మా" అనేసి వెళ్ళిపోయినాడు.

అనసూయ తనవరకు ఖచ్చితంగానే వ్యవహరిస్తూ వచ్చింది. ఆమెకి తన వయస్సింకా ఇరవై ఒక టేననే

జ్ఞాపకం బాగ వున్నది. తన భవిష్యత్తు, గౌరవము లోకుల నోళ్ళల్లోనే ఉందనేది కూడా ఆమెకి బాగా తెలుసు. మరొక్కటికూడా ఆమెని జాగ్రత్తగా వుండటానికి అవకాశమిచ్చింది. తన తమ్ముడి పెళ్ళి-మర్యాదా, తన జీవితానికే ముడిపడి వున్నాయని ఆమెకు స్పష్టంగా తెలుసు. ఏమైనా తను చేస్తున్నది నీతిబాహ్యమైనదని ఆమె భావించినా, దాన్ని రెండు కారణాలచేత మానలేకపోయింది. శరీరం అన్న తరువాత కోర్కెలు వుంటాయి. వాటిని నిరోధించటం మంచిదే కావచ్చు. కాని నిరోధించే బలం ముసలివాళ్ళ కున్నట్లు ఇరవైఒక్క సంవత్సరమున్న నీరజకి తనకులేదు. రెండోది - తన ప్రియులు తనని గౌరవంగా చూస్తూ తన ఆర్థిక అవసరాల్ని తీరుస్తున్నారు. అంత డబ్బుకు తాను న్యాయమార్గంగా సంపాదించడం చాలవరకు అసంభవం, అసాధ్యమూను. తన దృష్టి మేరలో ఎవరూ కష్టించి కట్టిన మేడలు ఎక్కడా కన్పించలేదు! అనుకుంటూ లేచి తను ధైర్యం చెప్పుకొని మామూలుగా వుంటూవచ్చింది.

అవధాన్లుగారి సలహా, సోమసుందరంగారి అండ, ఇరుగుపొరుగువారి సాయమూ, ఆమెకి యథా ప్రకారంగా లభిస్తూనే వున్నాయి. ఆమె గయ్యాళి కాకపోతే ఆమెని మూడు నిమిషాల్లో తప్పు పట్టివుంచుంది లోకం. కాని

అనసూయ గుణం మంచిది. నోరు మంచిది. ఆమెలో జీవ కారుణ్యంకూడా ఆమె ప్రవర్తనల్లోని లోపానికి ఒక కారణమని చెప్పవచ్చు. ఆమె బయటవున్న మూడు రోజులూ సోమసుందరంగారి భార్య ఇంత వుడకేసి పడేసేది. సోమసుందరంగారికి పిల్లి పుట్టినప్పుడు ఏదో మైల వచ్చి బారసాల ఆగిపోయింది. మళ్ళీ నెలరోజులకి పుట్టిన రోజులనాటికి బారసాల చేసుకునే ప్రయత్నాలు చేశారు. తలపెడితే డాబుసరి కేంతక్కువ? బారసాలకి చుట్టాలు, స్నేహితులూ దాదాపు పాతికమంది వచ్చారు. ఇంట్లో పెత్తనమంతా సోమసుందరంగారు బతిమాలుకొని అనసూయ నెత్తిన వేశారు. ఆమె కాసేపు వద్దన్నా చివరకి వప్పుకున్నది. అప్పుడు మరి-రేపు తన యింట్లోనూ శుభాశుభాలు వస్తాయి, తనకు పదిమందితో అవసరంవుంది అనుకున్నది అనసూయ. బారసాల ఇల్లంతా గంధంవాసనతో, మల్లెపూలతో, ముత్తైదువలతో కళకళలాడింది. అనసూయ జరీవున్న తెల్లచీరె కట్టుకుని, పెత్తనం చేస్తున్నది లోపల. ఆమె బైటికి రావటానికి వీల్లేదనికాదు - ఆమెకే ఇష్టంలేక రాలేదు నలుగుర్లోకి. ఆమెకి ఆ వేళల్లా తన పెళ్ళినాటి సరదాలు జ్ఞాపకంవచ్చి కాస్త విచారం వేసింది కూడాను. ప్రతిముత్తైదువా ఆమెదగ్గరకు వెళ్ళి పలకరించి వచ్చేవాళ్ళు. సుగవాసు దూరానవుండి,

ఆమె ఎవరో తెలుసుకోవాలని కుతూహలం కనపర్చారు. అనసూయని ద్వేషించేవాళ్ళెవరూ లేరని చెప్పవచ్చు. అందుకు కారణం వెతకటం అనవసరం.

౭

ప్రసాదరావు చదువులో ఎంతచురుకో నాజూకులోనూ అంత ఘటికుడు. వాడు స్కూలుకు వెళ్ళే దారిలో ఒక పూరిల్లు వుంది. అందులో పదిహేనేళ్ళమ్మాయి మంచి అందంగా, కాస్త చలాకీగా అల్లరిగా కనపడ్డది ప్రసాదరావుకి. ఒకరోజు ప్రసాదరావు వస్తుతహా అందంగా నీటుగా ఉంటాడు గనుక ఆ అమ్మాయిని ఆకర్షించగలిగాడు. పది పన్నెండురోజులు ప్రదక్షణాలు చెయ్యగా ప్రసాదరావుకి ఆ అమ్మాయి సంగతులు తెలిసినై.

ఆ అమ్మాయి పేరు సీత. ఇంకా పెళ్ళికాలేదు. వాళ్ళనాన్న బీద ప్లీడరుగుమాస్తా. ఇంటెడంతా గంపెడు సంసారం. అందువల్లనే సీత పెండ్లి వాయిదా పడుతూ వచ్చింది. ఇన్ని వివరాల్లోకి వెళ్ళినా ప్రసాదరావుకి ఇంకా మనస్థిమితం కుదుర లేదు. ఎందుకంటే ఆ అమ్మాయిని పలకరించి ఏదో ప్రేమ సామ్రాజ్యాలు నిర్మిద్దామని అతనివూహ. పదిహేనోరోజున సీత దొడ్డిగుమ్మంలో

నిల్చుని ఉండగా ఆ వీధి హెచ్చుతగ్గులలో సైకిల్ పోవ టానికి వీల్లేకపోయింది. గా, ప్రసాదరావు శ్రమతో అటే వస్తూ ఆమెనిచూచి అకారణంగా సైకిల్ ఆపాడు. సీత గిరుక్కున ఇంట్లోకి పారిపోతుందని అనుకుంటూ మెల్లిగా నడుస్తున్నప్పటికీ, అదేమీ జరక్కపోగా, సీత ప్రసాద రావుని పిలిచింది సైగతో. ప్రసాదరావు సైకిల్ని రోడ్డు మీదే వదిలి చప్పున ఒకసారి చుట్టూచూసి ఆమెదగ్గరికి వచ్చాడు. తరువాత ఒకరినొకరు పరిచయం చేసుకుని మాట్లాడటానికి వీలు ఎప్పుడూ ఉండదు గనుక లేఖలు వ్రాసుకోవచ్చునని ఒడంబడిక చేసుకుని ఇద్దరూ విడిపోయి నారు ఆ రోజుకు. అక్కడినుంచి ప్రసాదరావుకి ఇంట్లో ఖర్చు, ఇదివరకటి ఖర్చులకి రెట్టింపైంది. సీత ప్రసాదరావు దగ్గిర రూపాయి, రెండూ తీసుకోటం మామూలైంది అప్పుడప్పుడూ. ఏంచేస్తుంది దరిద్రగొట్టు సంసారమాయె! కాని సీత ప్రసాదరావు దగ్గర తనను పెళ్ళాడుతానని వాగ్దానం చేయించుకున్న తరువాతనే రూపాయి తీసు కున్నది. ప్రసాదరావుకి పెళ్ళంటేఏమిటో తెలియకపోలేదు. పద్దెనిమిదేళ్లవాడికి లోకం సరిగా తెలియకపోయినా అస్పష్టంగా గోడలూ మెట్లూ ఏవో తెలుసుకో తగి నంతగా తప్పక తెలిసివుంటుంది. సీతతో పెళ్ళి చేసు కుంటాను అని ప్రసాదరావు వాగ్దానం చేసేరోజున

అతనిలో సీత సౌందర్యమే ప్రధానంగా పనిచేసింది. అతనూ మనిషే. పైగా చదువుకుంటున్న మనిషి! అతను సీతను ప్రేమిస్తున్న సంగతి సీత తలిదండ్రులకు తెలిసి గూడా వూరుకున్నారు. తాము వరుణ్ణి ఎట్లాగూ తేలేక పోబట్టన్నీ, కూనిస్కరైనా మంచివరుణ్ణే వరించబట్టన్నీ. ఒక రోజున ప్రసాదం సీతతో చేతులుకలిపి మాట్లాడుతూ, "సీతా, ఇంకా భయమెందుకు! నేను నిన్నుకాక ఇంకె వర్నీ పెండ్లి చేసుకోనుగదా!" అన్నాడు నరాల బాధ కొద్దీ. "సీత" చలంగారి పుస్తకాలేమీ చదవలేదు గనుక ఆమెకి మగవాళ్లు మోసం చేస్తారనే అభిప్రాయంలేదు. తలొంచుకుని "భయంకాదు. పెళ్ళి చేసుకున్న తరు వాతే..." అని వూరుకుంది సిగ్గుగా. ప్రసాదరావు ఆమె భుజంమీద చెయ్యివేసి "ఇంచుచూడు సీతా! అవన్నీ పూర్వాచారాలు, వాటిని ప్రేమించుకునే మనం లక్ష్య పెట్టగూడదు. ఎట్లాగూ నువ్వు నా దానివి. ఇక అను మానమెందుకు!" అన్నాడు తనుచదివిన ఆధునిక నవ లల్లోవీ, చూచిన సినిమాల్లోవీ, భావాల్ని క్రోడీకరించి. సీత ఆవేళటికి వప్పుకోలేదు. పది రోజులవరకూ ఆమె ఈ సంభాషణవస్తే ఇంట్లో పనివుదని వెళ్లిపోయేది. ప్రసాదరావు మాత్రం మగవాడు కాదూ! స్త్రీకున్న ఓర్పు అతనికి ఎలా ఉంటుంది! ఒకరోజు పొద్దుకూకిం

తర్వాత సీతని కలుసుకొని ప్రసాదరావు ఆమె ఎట్లాగూ అంపదన్న ధైర్యంకొద్దీ ఆమెను కావిలించుకున్నాడు. సీతకూడా చేసేది ఏమీలేక అదివరకే ప్రసాదరావు చేసిన వాగ్దానాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటూ "ప్రసాదం, నన్ను తప్పక పెళ్ళిచేసుకుంటావు కదూ ?" అని అడిగి ప్రసాదరావు కౌగిట్లో ఉండిపోయింది. ఇది జరిగిన రెండు నెలలకే ప్రసాదరావు పై చదువులకని మెడ్రాస్ వెళ్ళాలి సొచ్చింది. సీతతో చెప్పాడు. సీత గోలపెట్టింది. "నెల వ్యవధి ఎట్లాగూ ఉందిగనక పెళ్ళిచేసుకునే ఎందుకు పోకూడదు ?" అని ఆమె ప్రసాదాన్ని నిలదీసింది. ప్రసాదరావు ఆమెకి కాస్త ఉపశమనం మాటలు చెప్పి మదరాసు వెళ్ళిపోయినాడు.

౭

ప్రసాదరావు మద్రాసు వెళ్ళిం తరువాత అన సూయకి వాడి పెళ్ళి దిగులు పట్టుకు వేధించసాగింది. కుర్రాడు-మద్రాసులో ఏ లేడీనన్నా మరిగితే కష్టంగదా అని ఆమె లోలోపల బాధపడి అవధాన్లుగారితో చెప్పు కున్నది. అవధాన్లుగారు వధువు కోసం తిరిగేసత్తా లేక "అమ్మాయీ మన సోమసుందరంగారితో గూడా చెప్పా. నా స్థితి చూస్తున్నావుకదా ? వయస్సు ఎళ్ళుతున్న

కొద్దీ, ఎందుకో సనికిరాకుండా పోతున్నాను" అన్నాడు కాస్త దిగులుగానే. అనసూయ కూడా ఆయన్ని అర్థం చేసుకొని "అవునులే బాబాయి, నువ్వేం తిరగ్గలవు లే! సోమసుందరంగారితో చెబుతాను" అని, "అయితే బాబాయి. మిగతా వ్యవహారమంతా నువ్వే నడపాలిసుమా!" అన్నది. అవధాన్లుగారు కాస్త ఆత్మౌన్నత్యంతో నవ్వి "దానికి నువ్వు చెప్పాలా అమ్మా! మన ఇంట్లో పెండ్లికి ఒకరు పిలవాలి గనుకనా!" అన్నారు. అనసూయ అవధాన్లుగారి సలహా ప్రకారం సోమసుందరంగారితో చెప్పింది. సోమసుందరంగారు మేడకట్టే పనిలో తీవ్రంగా నిమగ్నులై ఉన్నప్పటికీ "దానికేముందీ! మా బంధువుల్లోనే చాలామంది పిల్లలున్నారు; కనుక్కొని చెబుతాను" అని హామీపడి, వెంటనే కార్యక్రమంలోకి దిగాడు. అనసూయకు బరువు తీరినట్టనిపించింది.

నాలుగు నెలలు జరిగింతర్వాతగాని వధువు దొరకలేదు. సోమసుందరంగారు మంచి పట్టుదలతో పని చేసి, చివరకు తన బంధుకోటిలోనే ఒకపిల్లను వెతికి పట్టుకున్నాడు. వధువు కుదరటం వియ్యాంకుల వివరాలు అన్నీ అనసూయ ప్రసాదరావుకి వ్రాసింది. ప్రసాదం ఉత్తరం చూచి సంతోషించాడు. కారణాలకేం? కాబోయే మామ మంచి ఆస్తిపరుడూ, పలుకుబడి కలవాడు. పిల్ల

కూడా కంటికి బాగానే ఉందని అనసూయ రాసింది. కనక తనరొట్టె నేతిలో పడ్డదని ప్రసాదరావు భావించటంలో తప్పేమిటి? ఐతే ప్రసాదరావు సీతమాటే మరిచిపోయినాడనటానికి వీల్లేదు. మదరాసు వచ్చిన కొత్తల్లో పట్నంయొక్క అందచందాల్లో లీనమై కొన్నాళ్ళు [illegible] వునే మరిచిపోయాడు. తరువాత ఒక్కొక్కటే జ్ఞాపకం తెచ్చుకున్నాడు. అట్లాగే సీత విషయంకూడా జ్ఞప్తికి వచ్చింది. దీనికితోడు సీతదగ్గర ప్రసాదరావు అడ్రసు ఉండబట్టి ఆమె చాలా ఉత్తరాలుకూడా రాసింది. ఆ ఉత్తరాల్లో మొదటిదాన్ని మాత్రమే స్వంతం చదినాడు ప్రసాదం. మామూలు కుటుంబంలో పుట్టి సంస్కారం, చదువుకూడా తక్కువైన సీత వ్రాసిన ఉత్తరాల్లో ప్రసాదరావు చదువుతూఉన్న అందంలో షెల్లీ, కీట్సు, బైరన్ వంటి ఆంగ్లకవుల ప్రణయలేఖలు చదువుతున్న యువకుడికి కవిత్వం కనిపిస్తుందా? రక్తం ఉంటుందా? అయితే సీత ఉత్తరాల్లో ఒకటి విషయం ప్రసాదాన్ని కలవరపెట్టింది. ఆ అమాయిక బాలికను తాను అనుభవించి కలిగించి వచ్చిన గర్భం నిరంతరం పెరుగుతున్నది. ఎట్లాగయినా తనని పెళ్ళిచేసుకొని ఒడ్డెక్కించమని ఆమె ప్రతి ఉత్తరంలోనూ బతిమాలుతూ వ్రాసింది. ప్రసాదం యీ విషయాన్ని తోటి [illegible] గాని [illegible] చెప్పి

పరిష్కారం సూచించమని అడిగాడు. అతనికేం తెలుసు సీతబాధ? అసలు పురుషుడికి స్త్రీ బాధలుగాని, బాధ్యతలుగాని తెలుస్తాయి గనకనా? గోవిందరావు "పోనియ్యవోయ్, డామిట్... ఇల్లాంటి వాటిని లెక్కచేయటమేమిటి మనం?..." అనేశాడు. ప్రసాదరావు ఆ తర్వాత ఆ సంభాషణే తేలేదు. తెచ్చే అవసరంగూడా కలగలేదు.

పెళ్ళి ఉత్తరం వచ్చినరోజున అకస్మాత్తుగా సీత జ్ఞాపకంవచ్చి, ప్రసాదం ఒక్కరవ్వ ఆలోచించి మళ్ళీ మామూలు ధోరణికే వచ్చేశాడు. అక్కయ్యకి తన సమ్మతిని తెలియజేస్తూ ఒక ఉత్తరంవ్రాసి పోస్టులోపడేసి స్నేహితులకి కులాసాగా టీ పార్టీ చేశాడు ఆ సాయంత్రం.

౬.

మామూలుగా అష్టదిక్పాలకు సమావేశమయ్యే లోకం ఆవేళగూడా సోమసుందరంగారి అధ్యక్షతన ('లా' ప్రకారంగాదు) దీక్షితులుగారింట్లో సమావేశమయింది. ఈ సమావేశాన్ని 'సంఘం' అనొచ్చు; లేదా 'లోకం' అనొచ్చు; ఈ సమావేశానికి అంగసభ్యులు హాజరుకానక్కరలేదు; అవకూడదుగూడాను. దీక్షితులు, అవధానులు, సోమసుందరంగారూ ఏకంగా కుంప్పని బ్రాహ్మోళ్ళవాళ్ళ ప్రవర్తనలకిందా, రాంబడి

ఖర్చులమీదా తర్కాలూ, చర్చలూ సాగిస్తుంటారు తమలపాకులు నములుతూ. దీక్షితులు నెలలతరబడి అడగాలని లోపల ఆలోచిస్తున్న ప్రశ్నని బైటపెట్టాడు. "ఏమండీ సోమసుందరంగారూ, కళ్యాణిగారి దేహాటి ఆస్తి ఏమిటి? చాలా విరివిగా ఖర్చు పెడుతుందా అమ్మాయి" అని అడిగాడు.

"నేనూ అదే అడగాలను కుంటున్నానోయ్" అన్నాడు కళ్యాణసుందరంగారు.

"ఆస్తికేం, పిష్టేసులాంటి మాగాణి, ఆరెకరాలు ఉంది. ఇంట్లో భాగానికి నేనే మూడొందలరూపాయలు ముట్టజెబుతున్నానోయ్, దానికేం లోటూ!" అన్నాడు సోమసుందరంగారు.

"ఆరెకరాలేటయ్యా?" అని ఆశ్చర్యం వెళ్ళబోశాడు దీక్షితులు.

అప్పటిదాకా ఊరుకున్న అవధానుగారు "ఏం అట్లా ఆశ్చర్యపడ్డారు? వాళ్ళు ఏమంత ఖర్చుదార్లు! నాకు తెలియకుండా చిల్లిగవ్వ ఖర్చుచేయనివ్వదు అనసూయమ్మ" అని సమర్థించారు, ఆయనకు తెలిసినంతవరకు.

"పోనీ, ఎంత పోషిస్తున్నా దొంగగారు పట్టుకున్నాడే? అవిడ పిల్లాడి నగల్ని ... ప్రమోషను ...?" అన్నాడు సోమసుందరంగారు.

సంఘం తరఫున సమావేశమైన సభ్యులు సంతృప్తిగా సమావేశాన్ని పూర్తిచేశారు. ఆవేళ రాత్రి అనసూయతో మాట్లాడుతూ "నన్ను ఏ మాత్రమూ ఆక్షేపించడానికి వీలులేకుండా చేశాను. అయినా నీ తెలివితేటలు సామాన్యమా!" అని తననుతాను మెచ్చుకుని అనసూయనీ మెచ్చుకున్నాడు. అనసూయ కాసేపు వూరుకుని "అప్పుడండీ మావయ్యగారూ, డబ్బు వుంటే మాట్లాడే వాళ్ళుకూడా జంకుతాడు సుమా" అన్నది విజయగర్వంతో.

"బాగా అన్నావు!" అని సోమసుందరం ఆమెని ఒక క్షణం ఆనందంగా చూచి "అయితే అనసూయా, మా మేడప్రక్కన ఒక అరుంబాతిక [illegible]బా అమ్మకానికి వచ్చింది. నీ పేర కొంటావా? ఒకచోట కలసి పడి వుంటాం." అని అడిగాడు.

"కొనొద్దంటానా? తమ్ముడికి పెళ్ళయి పిల్లాపెల్లా ఏర్పడితే ఈ కొంప వాడికే సరిపోతుంది. అసలు ఇదంతా వాడిది! నాకుమాత్రం ఓ జానెడు కొంప ఉండొద్దూ?" అన్నది దూరాలోచనతో.

"అయితే కొనిస్తాను." అని సోమసుందరం సంభాషణ విరమించాడు.

౧౦

ప్రసాదరావు పెళ్ళికి అన్ని ఏర్పాట్లు జరిగినై. కన్యాదాత కట్నం వెయ్యిన్నూట పదహార్లూ, మిగతా లాంఛనాలూ ఇవ్వటానికి ఒప్పుకోటమే కాకుండా అల్లుడికి రు 150/- ల రిస్టువాచీ కొనివ్వటానికి అంగీకరించాడు. పైగా ఒక బ్యాంకులో ఉద్యోగం ఇప్పిస్తానన్నాడు. ఇదంతా సోమసుందరంగారి పలుకుబడివల్ల కలిగింది. ప్రసాదరావు బి. ఎ. పూర్తిచేసి కాని, ఉద్యోగం చెయ్యననటంవల్ల ఆ ఏర్పాటు తాత్కాలికంగా వాయిదా పడ్డది. పెళ్ళి పదిరోజులుందనగా ప్రసాదరావు మద్రాసు నుంచి వచ్చాడు. అనసూయ చేయవలసిన వ్యవహారమంతా చేస్తున్నది. స్నాతకానికి ముందు సత్యనారాయణ వ్రతం చేసి పరిచయులందర్నీ భోజనానికి పిలిచింది. ఊళ్ళో పెద్దలూ వచ్చారు. భోజనాల తర్వాత అందరూ ప్రసాదరావుని ఆశీర్వదించారు. అవధాన్లుగారికి వరసంబంధం జ్ఞాపకంవచ్చి కాస్త ఇది అయినారు. అనసూయ [illegible] చాలాగా కళ్ళు తుడుచుకున్నారు. ఆ సందర్భంలో [illegible] ఒకళ్ళు [illegible] గా కొన్న [illegible] దుమా [illegible] ఏమే విన్నావుటే! ఆ కామేశ్వరమ్మ [illegible]

సీత లేదూ?..." అన్నది. వినే ఆమె "ఆఁ,...ఆఁ... అవును ప్లీడరు గుమాస్తా చేస్తాడుగదూ శేషయ్య గారు..." అని కుతూహలంగా అన్నది. "ఆఁ ఆయన కూతురే... నిన్నరాత్రి బావిలో పడిందట!" అన్నది మొదటి ముత్తైదువ. రెండో ఆవిడ ముక్కుమీద వేలేసుకుని 'ఎందుకు?' అని అడిగింది. "ఏమోనమ్మా ఎవరికి తెలుసునమ్మా? కాలుజారి పడిపోయిందను కుంటున్నారు" అన్నది, మొదటావిడ. ఈ విషయం అట్లాపాకీ, అట్లాపాకి ప్రసాదరావు చెవినపడ్డది. రెండు నిముషాలపాటు అతను మౌనంగ ఉండిపోయినాడు. బహుశా సీత ఆత్మశాంతికి ప్రార్థన చేశాడేమో! ఇకెవ్వరికీ ఈ సంగతి తెలియనందువల్ల ఏ గల్లంతూ కాలేదు.

పెళ్ళి, కన్యాదాత ఇంట్లో జరిగింది— ఐదురోజులూ చక్కగా, దర్జాగా చేశారు ఉన్నవాళ్ళుగనక. ప్రసాదరావుకి పెళ్ళి పీటలమీద ఉన్నంతసేపూ, సీతారూపం తన ముందు నిలుచున్నట్టేవుంది. తనకు ద్రవ్యాలు, భూతాలూ ఉన్నాయంటే నమ్మేవాడు కాదు. అయినా లోపల లోపల పీడిస్తూన్న తన అధర్మమిట్లా కనిపిస్తున్నదని గుండె రాయిచేసుకుని మామూలుగా ఉండిపోయినాడు. ప్రసాదరావు తనపాపానికి ఏరే ఏ శిక్షా లేని తెలిసిన వ్యక్తి. ఏంచేస్తాడు? పెద్దమనిషిగా చలాయించుకున్నాడు. ఓ స్త్రీ

కత్తాళ్ల ప్రభువుని బహిరంగంగానో, దొంగతనంగానో మసిపూసి చంపి ముద్దాయి అయితేతప్ప, ఎవర్నీ శిక్షించ లేని సంఘనీతికి, సీత ఎందుకు చచ్చిందో విచారించే వ్యవధి ఎట్లా ఉంటుంది? ఒకవేళ ప్రసాదరావే ఆమె మరణానికి కారణమని నిర్జీవ సంఘానికి తెలిసినా "ఆడది తొందరపడితే ఈ కొత్తైన మగవాడేను చేస్తా డేమిటి?" అంటుంది కాని, ప్రసాదరావుమీద వేలు కదపగలదా? అందుకనే ప్రసాదరావు మామూలుగా ఉండిపోయినాడు. అతను ఆ సంఘంలోని సభ్యుడై పతితుల్ని శాసించే హక్కులు సంపాదించాడు. ఎవరెట్లా నడవాల్సిందీ నిర్ణయించే హక్కుదారుడైనాడు!

ఎవరు దాచినా, ఏ రహస్యమయినా, ఎన్నాళ్ళో దాగదు. అనసూయకు ప్రసాదరావుచేసిన ఘనకార్యమూ, అందువల్ల జరిగిన ఆత్మహత్యా, పెళ్ళి అయిపోయి ప్రసాదరావు మద్రాసు వెళ్ళిన తరువాత తెలిసింది. ఆమె లోలోపల చాలా బాధపడ్డది. ఆమెకు చాలా కోపంగానూ వచ్చింది ప్రసాదరావుమీద. "పరి పశి నోరు! నోరూ వాయీ లేని అమాయకపు పిల్లని మోసం చేశాడే!" అని ఆమె నొచ్చుకున్నది. అయితే వ్యవహా ఏదో విధంగా ఆత్మబలి అయిన తరువాత పరిష్కారమైపోయింది గనక ఆమె మెదలకుండా పూరు

కున్నది. సీత విషయం ఇంతకన్నా ఏ మాత్రం పొక్క-
లేదు. దానికి కారణం ఆ దౌర్భాగ్యుడయిన స్త్రీడను
గుమస్తా వూళ్ళోనుంచి లేచిపోవటమే. ఇదీ కొంత
మంచిదే అనుకున్నది అనసూయ.

౧౧

పెళ్ళయిన రెండో నేటనే ప్రసాదరావు భార్య రాజ్యం కాపరానికి వచ్చింది. ఇంకో ఏడాదిపాటు చదువు ఉండటంవల్ల భార్యా భర్తలు మద్రాసులోనే ఓ యిల్లు తీసుకుని కాపరం పెట్టారు. కాపరము ఇటు మామగారి డబ్బుతోనూ, అక్కయ్య పంపే డబ్బుతోనూ కళకళ్లాడుతోంది. రాజ్యం చదువుకున్న పిల్ల. అందం లోనూ తీసిపోయింది కాదు. భర్తను సంపూర్ణంగా ఆకర్షించిందామె. ప్రసాదరావుకి భార్యమీద అపారమైన అనురాగం వృద్ధి అయింది. అనసూయగూడా ఒక నెలరోజులు వాళ్ళతోపాటు మద్రాసులోవుండి, ఇల్లూ వాకిలీ సరిదిద్ది మద్రాసు నీళ్ళు సరిపడక తనవూరు వచ్చేసింది. ఆమె వూరికి పోయినతరువాత రాజ్యం తెనలోపల కుములుతున్న విషయాల్ని భర్తదగ్గర ఒక్కొక్కటే బయటపెట్ట నారంభించింది. ఒకనాడురాత్రి ప్రసాదరావు కులాసాగా వెన్నెట్లో పడుకొని సిగరెట్టు కాలుస్తున్న

పుడు రాజ్యం పక్కనే కూర్చుని "ఏమండీ ఈ సంగతి విన్నారండీ?" అన్నది. ప్రసాదరావు "ఏ సంగతి?" అన్నాడు నెమ్మదిగా.

"నెమ్మదిగా అడగండి. ఏ సంగతీ పట్టదు మీకు" అన్నది రాజ్యం విసురుగా తన తరవాయి ఉపాన్యాసానికి పునాదిని గట్టిపరుస్తూ.

"చెప్పరాదుటే నన్ను చంపకపోతేనూ" అన్నాడు ప్రసాదరావు నెమ్మదిగానే.

"మీ అక్కయ్యగారు తనపేర రెండెకరాలు కొనుక్కున్నదట" అన్నది రాజ్యం ఆశ్చర్యం కలగజేయాలన్న స్వరంతో.

ఏం కొనుక్కుంటే? అది నోరుకట్టుకొని దమ్మిడీలు మిగిల్చి కొనుక్కుంటూంది. మధ్య మనకెందుకంట? నువ్వేమో రాజ్యాలు పోగొట్టుకున్నదానిలా అయిపోతున్నావు" అన్నాడు ప్రసాదరావు మందలింపుగా.

"రాజ్యాలు పోగొట్టుకోవాలా ఏమిటి? మన బతుక్కేం తోడు. పరువుపోతే చాలదూ?" అన్నది రాజ్యం మూతివిరిచి.

ఈ మాట వినేప్పటికి ప్రసాదరావు గుండె ఆగింది ఒక నిముషం. అతను అదివరకే వూళ్ళో వినివున్న గాలి

వార్తలవల్ల అనసూయ ప్రవర్తనమీద కొత్త అనుమానంగా ఉన్నాడు. ఆ సంగతే చెబుతున్నదా ఏమిటి? ఇదిగూడా కొంపతీసి అనుకుని "పసువేమిటి? సోవటమేమిటి? గూఢంగా మాట్లాడుతున్నావేమో? సరిగ్గా చెప్పి చావరాదూ?" అని విసుక్కున్నాడు.

"నే నడిగితే అట్లాగే విసుక్కుంటారు లెండి. మీ అక్కయ్యకి ఆ డాబా, ఈ పొలాలూ, చేతికి గాజులు, మెళ్లో గొలుసూ ఎట్లా వొచ్చినాయండీ? ఇంత డబ్బెక్కడిదట?" అని ఆశ్చర్యంతోనూ, ద్వేషంతోనూ భర్తని తనవైపుకి మరల్చుకునే బుజ్జగింపు స్వరంలో నిలదీసింది రాజ్యం. నిజంగానే ప్రసాదరావు ఐదునిమిషాలు ఏమీ మాట్లాడలేక పోయినాడు. ఆ తరవాత తమాయించుకుని,

"ఇంతకీ నువ్వేమంటావో చెప్పాదూ!" అన్నాడు లౌక్యంగా. తనయెదుటే అనసూయని తప్పులుపట్టే ధైర్యం భార్యకి వుండదనుకున్నాడు ప్రసాదం. కాని రాజ్యం తెలివిగలది. విషయాన్ని కుండ పగలగొట్టినట్టు అనకుండా డొంకతిరుగుడుగా బయట పెట్టింది. "ఆ సోమసుందరంగారి మేడపక్కనే ఇల్లుకొనడం దేనికండీ? ఇంకెక్కడా ఇల్లు దొరకన్నా! మంచీ చెడూ మాట్లాడా లంటే అవధాన్లుగారుండనే ఉన్నారాయె. ఆయన్ని వదిలిపెట్టి సోమసుందరంగార్ని పట్టుకుని వేళ్ళాడ్తుండేం,

మీ అక్కగారు ? నాకు చెప్పిగ్గుగా ఉందండి, ఇదంతా వింటే" అంటూ రాజ్యం భర్తకేసి చూసింది, తన ఉప దేశం పనిచేస్తోందా, లేదా అన్నట్టు. ప్రసాదరావు ఏమీ మాట్లాడలేక పోయినాడు. అసలు శిల అయిపోయినా డనవచ్చు. అతనికి తన గత జీవితమంతా ఒక్కసారి సినిమాలా జ్ఞప్తికొచ్చింది. ఇన్నేళ్ళబట్టి తనకింద అయినఖర్చే పది పన్నెండు వేలుండొచ్చు. ఆపయిన తనపెళ్ళీ, అక్కగారు కొనుక్కున్న డాబా, పొలమూ! ఇంత ఆదాయం తమకున్న ఆరెకరాల ద్వారానే వచ్చిందీ అంటే ఎవరూ నమ్మరు; తన భార్య తనని దెప్పి పొడవడంలో ఆశ్చర్యం ఏముంది? అయితే ఇంత డబ్బునూ అక్కయ్య ఎట్లా సంపాయించిందీ... తెలుస్తూనేవుంది— రాజ్యం మొహాన అనలేదు కాని - ఆమె ధ్వనిస్తూన్న దేమిటి ? - అయితే ఇదంతా నిజమా ? అకారణంగా సోమసుందరంగారు తమ ఇంటి భాగంలో ఇంకా అద్దె ఇచ్చుకుంటూ ఉండడానికి కారణం ఏమిటి. సొంతమేడ ఉండిగూడా ?...

ప్రసాదరావు ఈ ఆలోచనలతో తలతిరిగి, మరు సటిరోజే మద్రాసునుంచి సొంతవూరు బయల్దేరాడు భార్యని తీసుకుని.

౧౨

అకస్మాత్తుగా, ప్రసాదరావు ఒక్కడే పొద్దున బండికి రావటంతో అనసూయ ఆశ్చర్యపడ్డది. "ఏం బాబూ, రాజ్యం యేదీ? నువ్విట్లా ఉత్తరంముక్కన్నా రాయకుండా బయల్దేరి వచ్చావేం?" అని ప్రశ్నమీద ప్రశ్న వేసింది తమ్ముణ్ణి. ప్రసాదరావు ఒక్కదానికన్నా జవాబివ్వకుండా, మౌనంగా దొడ్లోకిపోయి, కాళ్ళు కడుక్కొచ్చి కూర్చున్నాడు. "ఏరా అట్లా ఉన్నావేం? దానికేమన్నా జబ్బుచేసిందా ఏమిరా, చెప్పరా?" అని అడిగింది అనసూయ కంగారుగా, తమ్ముడి పక్కనే కూర్చుని. "అక్కయ్యా" అని మాత్రం అన్నాడు. అనసూయకు తమ్ముడి గొడవేమిటో అర్థంకాక, "ఏం బాబూ! ఏమిటో చెప్పరా! నాకేదో దడగావుంది, నిన్ను చూస్తుంటే!" అన్నది మరీ ఖంగారైపోయి.

ప్రసాదరావు గుండెని కుదుటుబాటులోకి తెచ్చుకుని "కోప్పడకు అనసూయా నీకింత డబ్బు యెక్కడిది?" అని అడిగాడు సీరియస్‌గా.

అనసూయ పిడుగుపడ్డా, అంత చలించేదికాదు. అందులోనూ, ఎన్నడూ పేరుపెట్టి పిల్చిఎరగని తమ్ముడు

పేరుపెట్టి పిలవడం, డబ్బెక్కడిదని అడగడం! ఆమె ఒక్క క్షణం తమ్ముణ్ణి తేరిపారచూచి, పరిస్థితి అర్థం చేసుకుని, మరుక్షణమే తన సహజమైన శాంతగుణంలోకి మరలి "ఇప్పుడా జిజ్ఞాస నీకు అకస్మాత్తుగా ఎందుకు కలిగింది ప్రసాదం?" అని అడిగింది.

"నీకు ఈ డబ్బంతా ఎక్కడిదో చెప్పు ముందు? తరవాత నేను చెబుతాను నా జిజ్ఞాస సంగతి" అన్నాడు ప్రసాదం, ఆమె శాంతమైన వైఖరికి మండిపోయి.

తమ్ముడి కోపానికి అక్క వెరవదల్చుకోలేదు. ఆమెకి భయంపోయి చాలా యేళ్ళయింది. "నీకు తెలీదూ మనకి పొలాలున్న సంగతి?" అన్నది ఇంకా శాంతంగా!

"ఆ పొలాల ఆదాయమే సంటావా ఈ డబ్బంతా?" అని గర్జించాడు ప్రసాదం.

"కాక"

"ఊం! ఈ పదేళ్ళనుంచీ, నాకింద ఖర్చయిన పది పన్నెండువేలూ, నీవు కొనుక్కున్న డాబా, పొలాలు, అన్నీ పొలాలమీద వొచ్చిన ఆదాయమేనని లోకం నమ్మడంలేదు" అన్నాడు ప్రసాదం, ఇక ముసుగులో గుద్దులాట దేనికని.

"నువ్విప్పుడు లోకం తరఫున వకాల్తా పుచ్చుకుని వచ్చావా, నన్ను జమా ఖర్చులడగటానికి వచ్చావా?

ళ్ళుబట్టి ఏంచేస్తున్నావు? పోనీ. తెలివి వచ్చింతర్వాతే నీ కిందనందలు ఖర్చవుతుంటే, ప్పుడల్లా జ్ఞాపకుని ఇప్పుడే వచ్చాంవ్వే? ప్రసాదం, నీ బాపుకోసమే నేను ఏం చేసినా! అది నీకు గుర్తు ఉండకపోతే నాకేమీ నష్టంలేదు. అయితే నన్ను నువ్వు ఇట్లా నిలవదియ్యటానికి నీకు ఏవిగా హక్కులేదు గూడాను." అన్నది అనసూయ నిక్కచ్చిగా.

ప్రసాదం మళ్ళీ అరగంటుసేపు ఏమీ మాట్లాడ లేకపోయినాడు. కాని అతనితో పనిచేస్తున్న సంఘ మర్యాద వూరుకోనియ్యలేదు. "నీమీంద నాకేమీ హక్కు లేకపోవచ్చును. కాని, నన్ను నువ్వు ఇట్లా అన్యాయమైన డబ్బుతో అభివృద్ధి చెయ్యాలని నిన్ను ఎవరు బలవంతం పెట్టారు? నేను ఏ మొహం పెట్టుకుని నలుగుర్లో తిరగ్గలను? నా పరువూ, మర్యాదా మంటకలిసింతర్వాత ఈ బతుకెందుకూ? ఈ డబ్బెందుకు?" అన్నాడు ప్రసాదం కోపం, పశ్చాత్తాపం కలిసిన స్వరంతో.

"నా అన్యాయానికి అంతగా పశ్చాత్తాప పడేవా డివి, ఒక్కదానికి జవాబు చెప్పు. నేను చేసిందల్లా నావరకే వుంటుంది. దానివల్ల ఇతరు లెవరూ బాధపడరు. నువ్వయినా నాతో తెగతెంపులు చేసుకున్నావంటే, చెడ్డ దాన్ని ఎలాగూ నేనే చెడిపోతాను. నన్ను ఆక్షేపించే ధైర్యం

ఎవరికీ లేదని ఇదివరకే రుజువయ్యేవుంది. ఆ ధైర్యం ఏ ఒక్కరికి వున్నా నీకు పెళ్ళయ్యేది కాదు. ఆ భయం నాకు లేదు. ఒకవేళ నీకువుంటే, నా దిగులు నువ్వు పడక్కర లేదు. ఎందుకంటావా ! రక్తస్పర్శనైనా, నేను అవినీతిగా ప్రవర్తించాను గనక. కాని...నువ్వు వెనక్కి తిరిగి ఆలోచించు. నీ మూలంగా ఒక నిండు ప్రాణం భావిలో పడి విలవిలా తన్నుకు చచ్చింది. ఒక్క ప్రాణమా ? కాదు; తనతో ఒక శిశువునుగూడా తీసికెళ్ళింది. నువ్వేం న్యాయం మండిస్తున్నావని నన్ను ఆక్షేపిస్తున్నావు ? ఇప్పుడు పశ్చాత్తాపపడవలసిందెవరో ఆలోచించు. నేను ఎవర్నీ ఆత్మహత్యల పాలు చెయ్యలేదు, ఎవర్నీ మోసం చెయ్యలేదు. లోకం ఎరుగని దశలో వున్న స్త్రీని మోసంచేసి, ఆమె ప్రాణం బలవంతంగా తీసినందుకు, నీకు శిక్ష ఏమిటి ? పైగా పైపంచ బుజాన వేసుకొని, మర్యాదస్తుడిగా, గౌరవనీయుడుగా తిరిగే నీకు, నేను అమర్యాద చేసినదాన్నైనానుకదూ ?" అన్నది అనసూయ, కోపంతో మండిపోయి. ఆమె ఆపాదమస్తకము కోపంతో వొణికిపోయింది.

ప్రసాదరావు చప్పున లేచి నుంచుని "నువ్వు పెంచి పెద్దవాణ్ణి చేసినందుకుగాను, నిన్ను ఏమీ అనకండా ఇక్కణ్ణించి వెళ్ళిపోతున్నాను. ఇక నీ యిష్టం"

ఇన్నే అనేసి, గబగబా ఇంట్లోంచి బైటికివచ్చి మెట్లు దిగి వెళ్ళిపోయినాడు. అనసూయ వాడు వెళ్ళినవైపే చూస్తూ పిచ్చిదానిలా నిలబడిపోయింది. ఆమె కళ్ళనుంచి అప్రయత్నంగా కన్నీళ్ళు ధారగా ప్రవహించినై. రక్తస్పర్శ ఎక్కడికి పోతుంది?

—★—

4

క్షణంలో స్వర్గం

ఒక దేశంలో తిరపతి పరపతి అని ఇద్దరు వేలువిడిచిన సోదరు లుండేవారు. వాళ్ళిద్దరూ అఖండులే. తిరపతిగారు విద్యా విజ్ఞానాల్లో ప్రవీణులైతే, పరపతిగారు సిరి సంపదల్లో తులతూగుతూ వుండేవారు. తిరపతిగారికి ధనం శూన్యం; పరపతిగారు వేలిముద్రగాళ్ళు రాజకీయాలంటే వీశ ఎంత? అని అడిగే రకం.

వీళ్ళిద్దరూ ఒకరి పొత్తు ఒకరికి గిట్టకుండా చాలా కాలం అతికారు. అయితే పరపతిగారికి కొంత కాలానికి ఎట్లా ఎక్కిందోగాని కీర్తివ్యామోహం అపారంగా ఎక్కిపోయింది. దాంతో ఆయనకు రాత్రుళ్ళు నిద్రపట్టలేదు. అన్నం సయించలేదు. కీర్తి సంపాయించడానికి అద్భుతమైన సలహాలు చెప్పేవాళ్ళు ఆయనచుట్టూ మూగారు.

అయితే పరపతిగారికి తిరపతిగారి జ్ఞాపకం వొచ్చింది ఒకనాడు ఉన్నట్టుండి. తిరపతిగారికి ఎక్కువ లేని కీర్తి ఇట్టేవొచ్చి వొళ్ళో పడిపోతుందేమిటా అని ఒక ఓమైన ఆశ్చర్యపడ్డాడు తమ్ముడు తిరపతిగారు. ఆ

ర్మాత్రే తన సొంతకారెక్కి ఊరిచివర కష్టాలేని కొంపలో కూలికి మాడుతూ కాపురం చేస్తున్న తిరపతి ఇంటికి వెళ్ళాడు ఆయన.

పోతూనే "ఏం అన్నయ్యా! బొత్తిగా మన యింటికి రావటమే లేదేం?" అని కుశలప్రశ్న వేసి, కొంత సంభాషణ అయిన తరువాత తన కాంక్షను చాలా డొంక తిరుగుడుగా బైట పెట్టాడు.

అన్నయ్య తిరపతిగారు ఆలోచనచేసి జుట్టు రెండు మూడుసార్లు పీక్కుని చివరికి "తమ్ముడూ నువ్వు కొంత కాలం "ప్రజాసేవ" చెయ్యాల్రోయ్. తర్వాత కీర్తి దానంతట అదే వస్తుంది" అన్నాడు నిదానంగా.

తిరపతిగారు మొహం చిట్లించి, "ప్రజాసేవ" అంటే అన్నయ్యా! డబ్బుతో కూడిన మాటగదా ఎలాగ!" అని దిగులు ప్రకటించాడు.

"నీ కా దిగులక్కర్లేదోయ్ తమ్ముడూ! నువ్వు డబ్బెట్టి వ్యాపారం చెయ్యటం లేదు? రూపాయకి పావలా చూసుకుని లక్ష లార్జించావు. అలాగే దీనే "ప్రజాసేవ" కుండాను. కొంత పెట్టుబడి పెట్టి ఈ 'వ్యాపారం' మొదలెట్ట్ర చేశావూ అంటే నీ పావలాయి రెండు రూపాయలై తిరిగి వస్తుంది. పైపెచ్చు ఎంతో కీర్తికూడాను" అన్నాడు.

ఈ సలహాతో తన్మయుడైపోయిన పరపతిగారు "అలాగే చేదాం అన్నయ్యా! మీరు మా యింటికొచ్చి వుండిపోయి నాకు వెలుగు చూపించాలి!" అన్నాడు బతిమాలే గొంతుకపెట్టి.

విద్యావిజ్ఞానా లుండికూడా దరిద్రంతో కుమిలిపోయి ఏడుస్తున్న తిరపతిగారు వెంటనే ఒప్పుకొని బైలుదేరారు.

*　　　　*　　　　*

అన్నగారి సలహా ననుసరించి పరపతిగారు 'ప్రజాసేవ' ప్రారంభించారు. కాఫీ హోటళ్లు లగాయతు మంగలి షాపులవరకూ కొత్తగా వెలిసే ప్రతిదాని ప్రారంభోత్సవమూ పరపతిగారే చేయిస్తూం వచ్చారు. ఇటువంటివాటిని 'వార్తలు' గా ఏ పత్రికా స్వీకరించక పోవడంవల్ల వాటిని "ప్రకటన" రేట్లు స్వయంగా యిచ్చి ప్రకటింప చేసుకున్నారు. ప్రతి పెళ్ళి శుభలేఖలమీంద "అభినందలకు" లిస్టులో పరపతిగారి పేరు చేరటం ఇప్పుడు సరపాటయింది.

ఊళ్ళో కలరా మశూచీ వ్యాపించినప్పుడల్లా శానిటరీ ఇన్స్పెక్టర్లతోపాటు పరపతిగారుకూడా ఫ్రీ (వాళ్ళు పిలువకపోయినాసరే) ప్రతివాళ్ళకీ ఇనాక్యులేషన్లు చేయిస్తూ నలుగురికీ పరిచయం అవుతూన్న

పరపతిగారు రానురాను "ఇంకా ఆ పేటలో కలరా రాలేదే! ఈ వూరికి ప్లేగు ఎప్పుడు వ్యాపిస్తుంది!" అనే చింతలో సైతం పడ్డారు. అన్నగారి ఆదేశం ఏమిటయ్యా అంటే "ఎలాగో ముందు నలుగురికీ నువ్వంటే ఎవరో బాగా తెలియాలరా తమ్ముడూ" అని.

వూళ్ళోవున్న ఒక ఆస్పత్రిలో పరపతిగారి పేర ఒక మంచం వేయించారు. స్కూళ్ళో ఐదుగురు పిల్లలకి రోజూ ఉదయం 'పిండి' పాలు పోసే ఏర్పాటు చేయించారు. ఒక వేదాంత గ్రంథానికి మహారాజ పోషకుడుగా జేరాడాయన. ఆవూరి మాంసం మార్కెట్టును శివరాత్రి నాడు 'బంద్' చేయించాడు కూడాను. ఒకరోజు జంతు వధ మాన్పించారు.

ఇలాగా పరపతిగారి కీర్తి రానురాను రోజుకో నినాదంతో దిన దిన ప్రవర్ధమానం కాసాగింది. చనిపోతూన్న ఒక స్థానిక మాసపత్రికకు ఆయన జీవిత చందాదారుగా చేరి ఇంకో సంచిక వచ్చే ఏర్పాటు చేసి ఆ సంచికనిండా తన ఫోటోలు తన 'ప్రజాసేవా తత్పరత' మీద వ్యాసాలు వేయించుకున్నారు. ఆపత్రిక మరి రాలేదు. ఆ సంచికతో సరి. అయితేనేం గాక! ఎంత కీర్తి!

అన్నగారి సలహాప్రకారం జనరల్ ఎన్నికల్లో పాల్గొందామని పరపతిగారు ఆశించారు. ఏ. ఎల్. ఏ

గనక అయితే తన "ప్రజాసేవ" కొత్త పుంత తొక్కుతుందని ఆయనకి తిరపతిగారు నూరిపోశారు. "ఎం. ఎల్. ఏ. అంటే చదువు వుండక్కర్లేదూ" అని ఎవరో ఆయన్నడిగితే - నాకు చదువురాదనేగా మీరు అనటం మా అన్నయ్య లేడు-ఆయన అఖండమేధావి గదా! నా వెనక ఆయనంతటి వాడుండగా నాకేంలోటు? అని అన్నారు పరపతిగారు.

తిరపతిగారు రాసిచ్చిన ఉపన్యాసాలు విని భక్తి పెట్టి పరపతిగారు ప్లాట్ ఫారాలెక్కి ఉపన్యాసాలు దంచేస్తున్నారు. ఎక్కడైనా పట్టుబడితే ప్రాంప్టింగుకి తిరపతిగారుండనే ఉన్నాడాయెను.

ఎలాగో పరపతిగారు ఒక రూరల్ నియోజక వర్గంనుంచి ఎన్నికై ఎం. ఎల్. ఏ. అయి శాసనసభకు వెళ్ళారు. సగటున ఓటుకు పదిహేనురూపాయల వంతున డబ్బు మంచినీటిప్రాయంగా ఖర్చయింది. అయితే ఏంగాక!

పరపతిగారు ప్రస్తుతం శాసనసభలో ఏనాడు ఏ విషయమూ ఎత్తక ప్రభుత్వ పార్టీని ప్రశ్నలతో వేధించకుండా ఏడాదిపాటు కాలం గడిపేశారు. అందుకు ప్రతిఫలంగా మొన్నటి తడవ మంత్రివర్గం పునర్నిర్మించ బడినప్పుడు - ఆయన్ని కర్షక శాఖకు మంత్రిని చేశారు, ప్రభుత్వ పార్టీవారు. పత్రికలన్నీ ఈ నియామకానికి

హార్షం వెలిబుచ్చాయి. కారణం వదూ సంధ బాగా ఖండి ఆర్థికశాస్త్రం కంఠస్థ కొం ఆర్థిక మంత్రులు ఖజానాలో సొమ్ము దొర్లగొపన '.బ్జెట్' కు అందకుండా 'ఓంఫట్' చేసి వుంచడం వల్లని పరపతి గార్కి చదువు రాదుగనక ఆ ఆకు యుక్తు , కుతంత్రాలూ తెలీవు గనుకనూ!

కాని జరిగిందదికాదు. ఈ చాటగాని మంత్రి వెనక తిరపతిగా వుండనే వున్నారు. ఇన్నేళ్ళగా ప్రజాసేవ వ్యాపారం పెట్టుబడికింద అయిపోయిన డబ్బు ంతలుగా తిరిగి వచ్చేసమయం ఇదేనని గ్రహించా ు. అదీ గాక తిరిగి 'మంత్రి' పదవి రావటం మాటలా! పైగా తుమ్మితే తప్పు దగ్గితే అవిశ్వాస తీర్మానం అనే ఈ రోజుల్లో. గాలి వాలుగా వున్నప్పుడే సరి చేసుకోటం మంచిది అని ఆయన విశ్వాసం.

తిరపతిగారు పరపతిగార్ని ఎంతయి ప్రోత్స హించాడు. ఇతర శాఖల అమాత్యుల్ని చూసి గుండె దిటవు చేసుకోమన్నాడు. మంత్రివర్గ మంతటా విరివిగా కన్పిస్తూన్న స్వపార్టీ స్వజన ఆశ్రిత పక్షపాతం, ధనకాంక్ష న్యాయరాహిత్యం, తనొక్కడిలో లేపోవడం క్షమించ రాని దన్నాడు.

తరువాత ఏమైందో చెప్పడ మెందుకు? పరపతిగారి 'ప్రజాసేవ' పుస్తకాల్ని పదింతలుగా తిరిగి వచ్చాయి. కీర్తి దేశవ్యాప్తంగా పాకుపోయింది.

ఈ [illegible]గారి పని నిర్వికల్పంగా పచ్చ తోరణంగా సాగి[illegible].

మంత్రి[illegible] [illegible] తిరుపతిగారి ఆమేయ ప్రజ్ఞవల్ల [illegible]గారికి [illegible] సిద్ధిస్తూనే ఉన్నది. ఒకసారి రక్షణశాఖా మంత్రిత్వం వచ్చినప్పుడు తిరుపతి గారి [illegible] శాసన సభ్యుల్ని మంత్రుల్ని-పత్రికలుగాని, వ్యక్తులుగాని విమర్శిస్తే ఆ జన్మాంత కారాగారశిక్ష విధించే శాసనం చేయించారు. శాసనసభ్యు లందరూ ఏకగ్రీవంగా దీన్నామోదించారు.

ప్రచారశాఖ మంత్రిత్వం సిద్ధించినప్పుడు పరపతి గారు ఇంకో తెలివైన శాసనం ప్రవేశపెట్టి గెలిపించారు. ప్రభుత్వ వ్యవహారాలన్నీ ప్రజల కంటపడని ఒక పిశాచ భాషలో నడిపించాలని శాసనం ఉద్దేశం. ఆ శాసనం ముందుముందు పదిహేనేళ్ళల్లో అమలు జరుగుతుందని ప్రభుత్వ సంకల్పం. మొదటిమెట్టుగా రైల్వే స్టేషన్లలో పేర్లు పిశాచభాషలో రాయించారు.

ఇంతేగాక అదివరకున్న రాజధాని నగరాన్ని దేశం మరొకమూల నాలుగు కొండలమధ్య నీళ్ళయినా దొరకని "నిరపాయకరమైన" ప్రదేశంలోకి మార్చారు.

ఇన్నీ బాగా సాగినై. ఇందులో ఇంకొక విశేషం ఏమిటంటే అదివరకల్లా నిర్భాగ్యుడూ ఆగర్భదరిద్రుడూ అయిన తిరపతిగారు ఎలాగో లక్షాధికారి అయినాడు. నాలుగైదు పారిశ్రామిక గుత్తాధికార సంస్థలకు 'గౌరవ' డైరెక్టరుగూడా. 'ఇదంతా పరపతిగారి చలవే' అని తెలియనివారన్నారు కాని నిజం పరపతిగారికే తెలుసు. తిరపతిగారులేనిదే పరపతిగారిదేమీ లేదు.

ఒకనాడు విశ్రాంతి సమయంలో శాసనసభా విశాలమైన లాబీలలో పచార్లుచేస్తూ ఎన్నడూ ఏమీ అడగని పరపతిగారు తన పక్కనేవున్న తిరపతిగార్ని ప్రశ్నించారు అనుమానంగా. "మనది ప్రజాస్వామిక దేశం. మన ప్రభుత్వం మన ప్రజాస్వామిక సిద్ధాంతాల్ని గురించి లక్షలకొద్దీ టన్నుల పుస్తకాలు అచ్చేయించి ఇతర దేశాలకి ఎగుమతి చేస్తున్నాంగదా అన్నయ్యా! మరి మన ప్రభుత్వాలు యెన్నడైనా ప్రజలకోసం ఏమైనాచేసిన పాపాన పోయినై? ఏమిటీ సిద్ధాంతాలు?" అని ప్రశ్నించాడు.

అందుకు సమాధానంగా తిరపతిగారు పరపతి గార్ని ఒకమూలకు తీసుకెళ్ళి "అడగవల్సిన ప్రశ్న అడిగావోయ్ తమ్ముడూ! మనది ప్రజాస్వామిక పరతంత్ర వ్యవస్థ. వోటర్లు ఎలక్షనప్పుడు స్వతంత్రులూ తర్వాత పరతంత్రులున్నూ!" అన్నాడు.

పరపతిగారు "అరె!" అని నోరు తెరిచాడు.



5

వింత ప్రేమ

సత్రం మూల వెలుగుతున్న ఆరిపోయే దీపం మరణకాంతిలో, పడుకున్న పాంథులు మసకమసకగా కనిపిస్తున్నారు. సున్నం రాలిపోయిన గోడలకి చేరగిలబడి కొందరు అనాథలు నిద్రరాని అయోమయపు స్థితిలో ఉన్నారు. రాత్రి 12 కావస్తోంది. చీకటి ఆవరించిన గదుల్లోంచి గల్లంతుగా మూలుగు, రెండు మూడు దెబ్బలూ వినవచ్చి, నిశ్శబ్దాన్ని భగ్నంచేసినై. బైట వరండాలో పరుపులికి శరీరాల్ని జేరవేసివున్న నలుగురు నాగరికులు అటూ ఇటూ పొర్లి "దొంగలు పడలేదుగదా" అనుకున్నారు దిగులుగా. వాళ్ళ చేతులు ఆటోమాటిక్ గా జేబులు తడుముకున్నాయి. ఎడంపక్క రెండో గదిలోంచి గోల సద్దుమణిగినట్లు నిశ్వాసాలూ, నవ్వులూ వినపడ్డాయి.

నలుగురు నాగరికుల్లో చివరివాడు పడుకున్న సుబ్బయ్య పక్కమీద లేచి కూర్చుని సిగరెట్ అంటించి నిప్పుల్ల వెలుగులో తనపక్కని పడుకున్న వెంకట్రావును

ఉద్దేశించి "సత్రంలో గోల ఉండవచ్చు—కాదనను. కాని అర్ధరాత్రిపూటా—దొంగలెందుక్కా" అన్నాడు విసుగ్గా.

వెంకట్రావు నిద్రమత్తులో ఒకసారి వొళ్ళు విరుచుకుని "అసలా గోలేమిటి? బహుశా ఏ జంటలదో ప్రణయం కాదుగదా!" అన్నాడు ఆశ్చర్యం, హాస్యం ధ్వనిస్తో.

సుబ్బయ్య ఉలిక్కి పడ్డాడు. ప్రణయమా! దెబ్బలూ మూలుగులూ ఏమిటి ప్రణయమేమిటి అని తర్కిస్తో, "మీరంతా శేషం, ఓ పక్క ఏడ్పు వినిపిస్తో వుంటే ప్రణయమేమిటి?" అన్నాడు.

"నేననుకున్నాను అంతే. కాకపోవచ్చు. ఒకవేళ అయినా ఆశ్చర్యపడాల్సిన అగత్యం ఉండదు" అన్నాడు వెంకట్రావు, శృంగారంగా, ఏ అనుభవాన్నో పునస్మరించుకుని చెబుతున్నట్లో మరి!

సుబ్బయ్య మళ్ళీ పక్కమీదకు వాలుతూ "ఏదైతే ఎవడికొచ్చేవాటిగాని, దొంగలు కాకపోతే సరి!" అన్నాడు.

"నాకే" అంటూ వెంకట్రావు పడుకున్నాడు శాంతంగా.

పదినిమిషాలు నిశ్శబ్దంగా గడిచినై, గాలివిసురుకి దీపంకాంతి చీకట్లో విశ్రమించింది. భయానకమైన చీకటి సర్వత్రాన్ని ఆక్రమించుకుంది. మళ్ళీ అదే గదిలోంచి ఇదివరకుకంటె దారుణంగా మూలుగు, అర్థం కాని తిట్లూ వినిపించినై.

ఈ తడవ వైటనలుగురూ తప్పనిసరిగా లేచి కూర్చున్నాము. వెంకట్రావు "ఏమిటది? ఖూనీగాని జరగటం లేదుగద!" అని భయపడ్డాడు.

"ఏదైనా కావచ్చు" అన్నాడు మీసాలూ తలా నెరిసిన ముసలాయన ఒకడు. సుబ్బయ్య తలాపునవున్న బ్యాటరీలైటుతీసి ఎడంవేపు గదుల వాకిళ్ళమీద ప్రసరిస్తూ "పోయి చూదాంపదండి. ఆడగొంతులాఉంది" అన్నాడు.

మిగతా ముగ్గురూ జంకేరు. కారణం వెనకటి మూలుగుకి బదులు అవ్యక్తంగా నవ్వులూ ముద్దులని గుర్తుపట్టటానికి వీలయ్యే శబ్దాలూ వినపడ్డాయి.

"చచ్చాంరా! పరమాత్మా. ఇది ఖూనీకాదు గాడిద గుడ్డూగాదు. ఏదో ప్రణయమే. నిద్ర చెడగొట్టుకోడం దండుగ" అన్నాడు సుబ్బయ్యగూడా. సణుగుతూ ఇక పిడుగులుపడ్డా లేవకూడదని శపథం చేసుకొని నిద్ర పోయినారు.

అరగంట గడవకముందే నలుగురూ బూట్ల చప్పుడికి లేవక తప్పిందికాదు. వాళ్ళు కళ్ళుతెరిచి చూసేటప్పటికి కాంతివంతమైన గ్యాస్ లైటు చేతపుచ్చుకొని ఇద్దరుపోలీసులూ, ఓ సబ్ ఇన్స్పెక్టరూ ఎడంవేపు గదుల ముందుగా నడుస్తున్నారు. సత్రం ఇక అన్నివిధాల నిశ్శబ్దంగావుంది. సత్రంగుమాస్తా పట్టాభిరామాచార్యులు చిన్న బొంగ్ర వణుకుతూ వుంటే వాళ్ళవెనకాల నడుస్తూ 'సైలెన్సు' అంటున్నాడు. సుబ్బయ్య ఆత్రంగా లేచి వాళ్ళ వెనుకగా పరిగెత్తుకు వెళ్ళాడు. రెండవ గదిదగ్గరికి వెళ్ళి అందరూ ఆగిపోయినారు. సబ్ ఇన్స్పెక్టర్ నిశ్శబ్దముగా వుండమని అందర్నీ సంజ్ఞచేసి తలుపుమీంద చెవిపెట్టి వింటున్నాడు ఏమిటో. బయట వుంచున్న వాళ్ళకి ఆతుర్తా హెచ్చుతోంది. మళ్ళీ మూలుగు, అబ్బ-అబ్బ-అన్న విషాద స్త్రీ స్వరం నిశిరాత్రిని భయపెడుతున్నై. నలుగురు నాగరికులూ ఒకర్నొకరు సాభిప్రాయంగా చూసుకున్నారు. "ఏం జరుగుతున్నది?" అందరి ఆతృతా ఇదే.

లోపలినుంచి స్పష్టమైన మాటలు వినపడ్డాయ్. ఒక అధికార స్వరం "పడుకో... లేకపోతే చంపుతాను" అంటోంది. ఇది మగస్వరమని తెలుస్తూనేవుంది.

"అమ్మయ్యో...వొదులు... చచ్చిపోతాను ... నెత్తురోస్తోంది ... అమ్మో..." అంటోంది స్త్రీ ధ్వని. హృదయవిదారకంగా వినిపిస్తోంది బైటివాళ్ళకి.

సబ్ ఇన్ స్పెక్టర్ ఒక్కసారిగా అటెన్ షన్ లో నిలబడి "శేష్..." అంటో ఒకడుగు వెనక్కి-వేసి తలుపును ఒక్క తన్ను తన్నాడు.

గడియలు ఎప్పటివో పురాతనమైనవి గావున దభేలున ఊడిపోయి తలుపు బార్లా తెరుచుకుంది. గ్యాస్ లైట్ వెలుగులో లోపల కుక్కిమంచంమీద పక్కమీద పండ్రొమ్మిదేళ్ళున్న ఓ అమ్మాయి, ఆమె పక్కన 26, 27 ఏళ్ళు ఉన్న యువకుడూ పడుకొని వున్నారు. ఈ గ్యాస్ లైటునీ మనుషుల్నీ చూసేటప్పటికి దాదాపు నగ్నంగా వున్న ఇద్దరూ చప్పున కాళ్ళకింద ఉన్న దుప్పటి కప్పుకున్నారు సిగ్గుతో.

ఈ దృశ్యం ఇన్స్పెక్టరులో కోపాన్ని ఇనుమడింప చేసింది. నాగరికులు నలుగురూ స్తంభించిపోయిన క్షణం. కారణం, ఆ అమ్మాయి మొహంనిండా అక్కడక్కడ నెత్తురు చారికలు, దుప్పటి కప్పుకోక ముందు రొమ్ము మీద కూడా ఇట్లాంటి మరకలే కన్పించినాయి.

ఏపరా వోకపుండా ఉన్న ఆ ఐదుగుర్ని పాకలో కుక్కి మంచంమీది యువకుడు లుంగీ వొదులుగా బిగించు

—కొని మంచం దిగాడు. ఆ అమ్మాయి మాత్రం సిగ్గుతో, ఎవరి వంకా చూడలేక దుప్పటి మొహానికి కప్పుకుంది.

పరిస్థితి గ్రహించుకున్న సుబ్బయ్య గ్యాస్‌లైట్ పట్టుకునుంచున్న పోలీసును "ఒక్క రవ్వ బైటికిపో, ఆ అమ్మాయి..." అన్నాడు మెల్లగా. గ్యాస్‌లైట్టుతోటే అందరూ బైటికి వచ్చారు. యువకుడు వెనక్క చూస్తో ఇన్‌స్పెక్టర్‌ని వెంబడించాడు.

దీపం కిందపెట్టి, గదిబైట ఆగాడు పోలీసు. ఇన్‌స్పెక్టర్ అధికార పురస్సరంగా ఆ యువకుడి కాలర్ బలంగా చేత్తో పట్టుకుని ముందుకులాగి, "ఏం చేస్తున్నావు ఆ అమ్మాయిని?" అని అడిగాడు భయంకరంగా గర్జిస్తో.

చెప్పబోతున్నాడు యువకుడు. అతనికి ఏమీ అర్థం కావడంలేదు, ఈ పోలీసులు, ఈ పెద్దమనుషులు.

"చెప్పవేం?..." ఒక్కటిచ్చుకున్నాడు చెంప మీద ఇన్‌స్పెక్టర్.

దెబ్బతో ఎర్రబడ్డ చెంప తడుముకుంటోన్న యువకుడి నోరూ పెదాలూ చుట్టూ నుంచున్న వారికి చూపిస్తో, ఇన్‌స్పెక్టర్ "చూడండి, నోటినిండా ఎర్రగా రక్తం ఎట్లా ఉందో" అన్నాడు. చూసేవాళ్ళకి వొళ్ళు ఝల్లు మంది. ఇందాక ఆ అమ్మాయి వొంటిమీద చూసిన

నెత్తుటి మరకలు జ్ఞాపకం వొచ్చినాయి సుబ్బయ్యకి, వెంకట్రావుకీ! "రాక్షసుడు" అన్నాడు సుబ్బయ్య.

"ఆ అమ్మాయి ఎంత గోల పెట్టింది! వీడ్ని నరికెయ్య!" అన్నాడు ముసలాయన.

"ఔనండి, ఆ గోలకే నేను పోలీస్ స్టేషనుకు పరిగెత్తాను" అన్నాడు ఆ అమ్మాయికి సానుభూతిగా పట్టు వస్త్రనాచార్యులు.

ఇన్స్పెక్టర్, యువకుణ్ణి, చొక్కా పట్టుకుని మళ్ళీ ఒకసారి గట్టిగా ఊపి "నీ పేరేమిటి?" అని అడిగాడు. పక్కనే నిలబడ్డ కే64 పెన్సిల్, కాయితం తీసాడు వివరాలు రాయడానికి. యువకుడు భయవిహ్వలుడై, నత్తిగా మాటాడుతూ, "సాంబశివరావు" అన్నాడు.

"ఊఁ...ఆ అమ్మాయి ఎవరు?" ఇన్స్పెక్టర్ కళ్లు నిప్పులు కక్కుతున్నై! న్యాయరక్షకుడు గదా?

సాంబశివరావుకి బొత్తిగా మాట నోట రావటం లేదు.

ఇన్స్పెక్టర్ విసుగ్గా, పక్కనే నుంచున్న పెద్ద మనిషి సుబ్బయ్యను ఉద్దేశించి "ఆ అమ్మాయిని నేను పిలుస్తున్నానని పిలవండి, ఏం భయం లేదని చెప్పండి" అన్నాడు.

సత్రంలో ఉన్నవాళ్ళు దాదాపుగా అక్కడికి చేరి వున్నారు. గంభీరమైన సంకటి ఆవరించుకుంది సత్రాన్ని.

సుబ్బయ్య గదిలోకి వెళ్ళకుండా బైట నిలబడి, కాస్త మాటలకోసం తడుము లాడుకొని, "అమ్మాయి గారు, ఒక్కసారి ఇలారండి" అన్నాడు.

చీకటి గదిలోంచి ఆ అమ్మాయి మెల్లిగా బైటకి వొచ్చింది భయపడుతూ. ఐదారు అడుగుల దూరంలో నిలబడివున్న జనసమూహం ... ఇన్‌స్పెక్టర్, ... ఆ అమ్మాయి బాగా సిగ్గుపడిపోయి అడుగు వెయ్యలేక నీలి చూపులు చూస్తో నిలబడి పోయింది.

ఇన్‌స్పెక్టర్ ఆ అమ్మాయి స్థితిని ఊహించుకుని జనసమూహాన్ని తోసుకుని సాంబశివరావును లాక్కొచ్చి ఆ అమ్మాయి ముందు నిలబెట్టి, "నీవు ఎవరమ్మా? నిన్ను బలవంతం చేశాడు గదూ?" అని అడిగాడు.

ఆ అమ్మాయి ఉలిక్కిపడి సాంబశివరావు కళ్ళల్లోకి చూసింది జాలిగా, కాని మాట్లాడలేక పోతోంది.

ఇన్స్పెక్టర్ నిర్ధారణగా, "నేను చెప్పిందేనండీ! వీడు దొంగ... ఈ అమ్మాయిని ఎక్కడ్నించో లాక్కొచ్చాడు..." అన్నాడు పెద్దమనుష్యులవంక చూస్తో.

ఆ అమ్మాయి మరింతగా కంగారు పడింది. సాంబశివరావు గాబరాగా, "చెప్పు నరసమ్మా, చెప్పు" అన్నాడు మాట తెమిలి.

జనసమూహం ఆశ్చర్యంగా చూస్తున్నారు.

ఇన్‌స్పెక్టర్ "చెప్పు, వీడెవడూ?" అన్నాడు శాస్త్ర గట్టిగా.

"మా ఆయన" అంది తలవొంచి.

జనసమూహంలో పిడుగు పడ్డట్టయింది.

ఇన్‌స్పెక్టర్ సాంబశివరావు చొక్కా వదిలాడు. ఆయన మొహంలో కత్తివేటుకి నెత్తురు లేదు.

*　　　　*　　　　*

సత్రంలో పోలీసులు నిష్క్రమించి నందువల్ల నిశ్శబ్దం అయింది. సాంబశివరావు కోపంతో పళ్లు నూరుతూ వరండాలో స్తంభానాని కొని చుంచుని సుబ్బయ్యతో మాట్లాడుతున్నాడు. సత్రం గుమాస్తా, క్షమార్పణ వేడే చూపు పెట్టి పదారు అడుగుల దూరంలో నుంచున్నాడు.

"అదికాదండీ, నా పెళ్లాంతో సరసాలాడితేనే పోలీసులకి కబురు చేస్తారండీ!" అన్నాడు సాంబశివరావు కోపంగానే.

సుబ్బయ్య నవ్వుతో "అది సరసమని నేను అనుకో లేదులెండి" అన్నాడు వ్యంగ్యంగా. సాంబశివరావు మొహం వివర్ణమైంది.

వెంకట్రావు "సిగ్గు పడకండి. ఇట్లాంటి సరసాలుంటాయని ఏదో పుస్తకంలో చదివేను నేను" అన్నాడు వాత్సల్యంగా.

సాంబశివరావు [illegible]ం దొరసంచుకు ఉషాయగా, "సిగ్గుపడుతున్నా అది ఊరుకో[illegible]ండి, కొరుకుతుంది. నేనూ [illegible]లెండి—నా కష్టాలు ఎప్పుడు [illegible]పేశ్తారో ఏమీ తెలియదు గానీ" అన్నాడు.

"ఇద్దరూ సరిపోయినారు" అంటూ సుబ్బయ్య నవ్వాడు సన్నగా.

"వస్తానండి" అంటూ సాంబశివరావు మళ్ళీ తన గదిలోకి వెళ్ళిపోయినాడు. వెంకట్రావు "నేను చెప్పలేదటోయ్, ఇదొకరకం ప్రణయమనీ?" అంటూ మళ్ళీ హోల్డాల్కు శరీరాన్ని జేరేశాడు.

—·•·—

6

స్వార్థపరుడు

వకీల్ విజయ రాఘవరావుగారి ఇంట్లోకి మధ్యాహ్నం పది పదకొండు గంటల ప్రాంతంలో ఆ కుర్రాడు ప్రవేశించాడు. అతనికి దాదాపు పదిహేడేళ్ళుంటాయి. ఎర్రగా ముచ్చటగా ఉన్నా అతని చినిగిన చొక్కా, లాగూ, నైఖరీ, ముఖంలో దైన్యమూ అతని లేనితనాన్ని నిరూపిస్తున్నాయి. బెరుకు బెరుకుగా ఆ కుర్రాడు, విజయరాఘవరావుగారి ఆఫీసు రూంలోకి వెళ్ళి గడప దగ్గరగా నిలబడ్డాడు. ఆ వేళ ఆదివారం. ప్లీడరుగారు ఆఫీసు గదిలో భోంచేసి తాంబూలం నములుతూ కూర్చుని పేపరు చదువుకుంటున్నారు. కాళ్ళ చప్పుడుకు తలెత్తి చూశాడు ఆయన. కుర్రాడు బహు నమ్రతగా చేతులు నలుపుతూ నిలబడ్డాడు. ఏమనడగాలని అనుకున్నాడోగాని మాట తెములక తాత్సారం చేస్తున్నాడు. ప్లీడరుగారు పేపరు ఈజీచైర్ అవతలగా పడేసి సరిగ్గా కూర్చొని, "ఏం కావాలి నాయనా?" అని చాలా

నెమ్మదిగా కనుక్కున్నాడు. కుర్రాడికి ఇంకా మాట తెమల్లేదు, కాని ఒకడుగు ముందుకేసి, కాస్తంత ధైర్యం కూడ గట్టుకొని, లా పుస్తకాలవేపు చూస్తూ 'మరండి, నేను ఇక్కడ చదువుకుంటున్నానండి...' అని నీళ్ళు నమిలాడు. ప్లీడరుగారి వైఖరిలో ఏదో రకమైన ఇంట్రస్టు వొచ్చింది. "చెప్పు ఫరవా లేదు" అన్నారు. కూర్చో అందామనుకుంటూనే ఏంచేతో అనలేదు. కుర్రాడికి ఇప్పటికీ ప్లీడరుగారి మొహంలోకి చూసే ధైర్యం రాలేదు. మెల్లగా మాట తెముల్చుకుని, 'అన్ని వారాలూ కుదిరినైయండి, ఆదివారం కుదరలేదు...' అనగలిగాడు. ఆ పైమాట దేనికీ అనటం? ప్లీడరుగారు కుర్రాణ్ణి పైనించి కిందిదాకా బాగా పరకాయించి చూశాడు. అతని అవస్థ గ్రహించుకుని 'భయపడకోయ్' ఏం చదువుతున్నావేమిటి?' అని దయగా అడిగాడు. కుర్రాడి వైఖరిలో కూడా కొంచెం మార్పు స్ఫురించింది. ఎంతరో వొచ్చిన అలసటా, మరోవంక ఆకలీ అతనిలో నీరసాన్ని కల్పించినై గాపును. నుంచున్నవాడల్లా నేలమీద చతికలబడి కూర్చుని 'మరేనండి. ఫిఫ్త్‌ఫారం చదువుతున్నానండి' అన్నాడు. విజయరాఘవరావుగారు 'ఆదివారం భోజనం కావాలంటున్నావా? దానికేం అట్లాగేకాని, నీ పేరేమిటి నాయనా?' అని ఇంకా దయగా ప్రశ్నించాడు.

కుర్రాడు నమ్రత ఉట్టి పడుతున్నట్టు "ప్రకాశరావు అంటారండి" అన్నాడు.

ప్లీడరుగారు ఏదో జ్ఞాపకం తెచ్చుకునే ప్రయత్నంలో రెండు నిమిషాలు పరాకుగా దిక్కులుచూసి "ఇంతకీ ఈపూట భోంచేశావా ? లేకపోతే పద స్నానం చేసి భోంచేద్దువుగాని" అన్నాడు. ఈ మాట అనేసి "సుబ్రహ్మణ్యం" అని కేకేశాడు. అవతల గదిలో కేసు కట్టలు చూస్తున్న గుమాస్తా సుబ్రహ్మణ్యం గబగబ లేచివచ్చి "ఏం పిల్చారండీ" అని అడిగాడు. అవునన్నట్టు తలూపి ప్లీడరుగారు కుర్రాణ్ణి గుమాస్తాకి చూపి "ఈ అబ్బాయికి అన్నం పెట్టమను" అన్నాడు. తన పదిహేనేళ్ళ సర్వీసులోనూ ప్లీడరుగారిదగ్గర ఇట్టి ఔదార్యాన్ని ఎన్నడూ ఎరగని గుమాస్తా లోలోపల ఆశ్చర్యపడుతూ "రారా అబ్బాయి" అని కుర్రాణ్ణి తన వెంట తీసుకెళ్ళాడు.

విజయరాఘవరావుగారికి నెలకి ఐదారువందల రూపాయల ప్రాక్టీసున్నది. పిత్రార్జితం ఇరవై ఎకరాల పొలం, రెండిళ్ళూ ఉన్నాయి. కొడుకు మద్రాసులో 'లా' చదువుతున్నాడు. ఆయనకీ ఇహలోకంలో సమస్యలంటూ లేవనే భావించవచ్చు. కాని, కూతురు పద్మ

వతి ఆయనకి పెద్ద సమస్య అయింది. న్యాయానికి ఆడ పిల్లే హిందూ సంఘానికి ఒకసమస్య. అందులోనూ, రెండుకాళ్ళూ పుటకనుంచీ చచ్చుపడి సన్నగా, నడవ లేక దేకుతూన్న కూతురు విజయ రాఘవరావుగారికి మానసికంగా ఆవేదననీ తీరని సమస్యల్నీ రేపటంలో ఆశ్చర్యంలేదు. ఆ అమ్మాయికి ఇంతకన్న వేరే ఏ లోపమూలేదు. తండ్రి ఆమెకు చదువు ఇంటిదగ్గిర నే చెప్పిస్తున్నాడు. హార్మోనియమీద సంగీతం కూడా చెప్పిస్తు న్నాడు. గొంతు రమ్యంగా ఉంటుంది. ఆ కాళ్ళు తప్ప ఆమె సౌందర్యవతేనని చెప్పుకోవాలి. కాని, విజయ రాఘవరావుగారి మనసు ఎక్కడ బాధపడ్తవే అంటే ఆమె భవిష్యత్తు ఏమిటా అని. ఈ సమస్య తండ్రికన్న తల్లికి ఎక్కువగా వుండటం సహజంగదా! ఆమె అనేక సందర్భాల్లో భర్తతో కూతురు విషయం చర్చిస్తూ వుండేది. వారాల అబ్బాయి వొచ్చిన రాత్రికూడా ఇదే చర్చసాగింది. వంటింట్లో పీటమగారు భోంచేస్తూన్న కూతురువైపు చూసి నిట్టూర్చి "ఎంత డబ్బుంటే ఏం లాభం ఏమిటి?" అనుకుంటూ అన్నం తినసాగాడు. తల్లి వడ్డన ఆపి భర్త మొహంలోకి చూస్తూ, "ఏమండీ నేను పోరటమేనా మీా రేమన్నా ఆలోచిస్తున్నారా?" అన్నది.

"నేనేనా అంత ఖాళీగా కూర్చున్నది ? ఆ దిగులు నీకేనన్నట్టు మాట్లాడుతావేమే" అన్నాడు శ్రీధరుగారు.

భార్య కూతురికి మజ్జిగ వడ్డిస్తూ "నా తల్లిని దేవుడు దయతలచలేదు గాని..." అన్నది గద్గదంగా.

కూతురు తల్లిని తండ్రిని అర్థంచేసుకునే ప్రయత్నంలో ఇదివరదాకా మౌనంగా వూరుకున్నదల్లా కాస్త ధైర్యంచేసి, "ఏమిటి నాన్నా?" అన్నది ఇంకేదో అనబోయి అనలేక. తండ్రి కూతురువైపు ప్రేమతో సవరించి, "ఏముందమ్మా! నీకెందుకు ఆ గొడవ? అన్నంతిని పడుకో పో" అన్నాడు. తల్లికూడా ఆ మాటే అన్నది. కాని పద్మకి కాస్తో కూస్తో జ్ఞానం వుండటంవల్ల అమ్మా నాన్నా పడే ఆవేదన అర్థం చేసుకుని వాళ్ళకాబాధ ఎందుకా అని ప్రశ్నించుకున్నట్టున్నది. ఆమె తండ్రివైపు జిజ్ఞాసాపూర్వకంగా దృష్టిసారించి, "నాన్నా! నా పెళ్ళి సంగతేనా నువ్వు మాట్లాడుతున్నది?" అని అడిగింది. కొంచెం సిగ్గుపడ్డప్పటికీ ధైర్యంచేసి, విజయ రాఘవ రావు "అవునుతల్లీ" అన్నాడు. పదిహేనేళ్ళ ప్రాయంలో ఉండీ చదువుకుంటూ కాస్త ప్రపంచజ్ఞానం సంపాయించిన కూతురుకి ఇక ఈ విషయం చెప్పకపోవడం సమంజసం కాదని ఆయన ఊహించుకున్నాడు.

"నాన్నా, నాకు పెళ్ళికావాల్సిందేనా?" అన్నది కూతురు ఏదో ఉద్దేశాన్ని దృఢపరచుకుంటూ.

తల్లి మందలింపుగా ప్రశ్నిస్తే "అదేం మాటలే అమ్మాయీ! ఊరుకో, తెలిసీ తెలియని మాటలు మాట్లాడకు" అన్నది.

తండ్రిమాత్రం ఇట్లా మందలించలేదు. ఆశ్చర్యంతో కూతురువంక తిరిగి, "అదేమిటమ్మా అట్లా అంటావు, పెళ్ళి వద్దంటున్నావేం?" అన్నాడు.

కూతురు తండ్రి తనను అర్థం చేసుకోగలడని గట్టిగా విశ్వసించి, "నాన్నా, నేను ఈ కుంటిబతుకు ఈ ఇంట్లోనే వెళ్ళబోస్తాను. ఎవరికో ఇచ్చి పెళ్ళిచేసి నా బతుకు ఇంకా ఎగతాళిపాలు చెయ్యడం ఎందుకునాన్నా? అన్నయ్యకిమల్లే నేనూ వుంటాను. నీకు నేను బరువా నాన్నా?" అని అడిగింది గొంతు కొంచెం బొంగురు పోతూ. కళ్ళవెంట కాస్త తడికనపడ్డది. తల్లి కూతురు మాటలకి గందరగోళ పడుతుండగానే వాచాలత్వానికి
...ద్ధ వకీలుగాబట్టి తండ్రి కూతుర్ని సముదాయించి
... నువ్వనేమాట నిజమేగాని, నీకు ముందారో
...చలేవమ్మా, మేము కళ్ళుమూసింతర్వాత నీకీ
... పరిస్థితి ఎట్లా ఉండబోతుందో ఎవ్వరు చెప్ప
... నీ ఒదిన మంచిదేనని నమ్మడం ఎట్లాగమ్మా?
...డంటూ ఒక భర్త ఉంటే అతనికి తప్పదు చూడు!
...ందిగదా అంటావా? డబ్బుతోనే జీవితాన్ని సరి

పెట్టుకో గలమా! మనిషి ఆసరా ఉండక్కర్లేదా ? చెప్పుతల్లీ!" అన్నాడు. ఇన్ని మాటలూ చెబుతున్నాడే గాని ఆయనలో తన కూతురుకి అసలు వరుడు దొరుకు తాడా అనే సంశయం ప్రబలంగా బాధిస్తోంది. తను సగం ఆస్తి రాసిస్తానన్నా నాలెవ్వాళ్ళైనా ఈ వివాహా నికి అంగీకరించరు. భోజనాలు ముగించి అందరూ లేచారు. వారాల కుర్రాడు వరండాలో దీపాల కింద నిలబడి వున్నాడు- భోజనానికి గావును. పద్మతల్లి రుక్మిణమ్మ "ప్రకాశం, రా" అని పిలిచింది. ప్లీడరు అటునించి పోతో, ప్రకాశాన్ని మరొక్కసారి పరీక్షపెట్టె చూస్తూ వెళ్ళి పోయినాడు. పద్మ ఆ రాత్రెల్లా ఇదేసంగతి ఆలోచిస్తో నిద్రపోయింది.

*   *   *

ప్రకాశం ప్లీడరుగారింట్లో వారాలకి కుదిరి మూడోవారం జరుగుతోంది. ప్రకాశానికి ఈ భూమి నా అన్నవారెవరూ మిగలలేదు. ఒకవేళ దూరపు లున్నారేమోగాని వాళ్ళైనా ప్రకాశాన్ని మా అనే స్థితిలోకి వొచ్చేవాళ్ళు కాదు. స్నేహితుడు, దుర్మార్గుడైనా ఒకణ్ణి 'మావాడు' అనుకోగల్రు బంధువు అట్లాగాదు. ప్రకాశం సంగతైనా అంతే. పరిస్థితులవల్ల ప్రకాశం వారాలు చేసుకునీ, జీ

చండాలు పోగుచేసుకునీ కాపురముంటున్నాడు. ఆ నెల జీతం సరిగా పోగుకాలేదు గాను ప్రకాశం తెగించి ప్లీడరుగార్ని అడగదల్చుకున్నాడు. సాయంత్రంపూట స్కూల్ నించి సరాసరిగా ప్లీడరుగారింటికి వెళ్దామను కున్నాడు, కాని ఆయన ఆవేళప్పుడు ఇంట్లో ఉంటాడా? అనుకుని రాత్రి భోజనానికి పోయినప్పుడే అడుగుదామని నిశ్చయించుకున్నాడు. ఆవేళ రాత్రి ఆఫీసు రూంలో కూర్చుని దీర్ఘాలోచనా తత్పరుడై వున్న ప్లీడరుగారిని ప్రకాశం ఆకలిగొంతు కదిలించింది. "పంతులుగారూ!" అన్నాడు ప్రకాశం. పంతులుగారు పరాకుమాని, "రా నాయనా, భోంచేశావా? ఇట్లా బల్లమీద కూర్చో" అని అనునయించాడు. ప్రకాశం కార్యసిద్ధి అయ్యే శుభ శకునంగా ఈమాటల్ని తీసుకుని కూర్చోకుండానే, 'మరే నండి, ఈ నెల స్కూలుజీతం...' అని ఆగాడు, గుక్క చాలక. ప్లీడరుగారు కుర్రాడి భావం బోధపర్చుకుని, 'ఎంత?' అని అడుగుతూనే డ్రాయరు లాగి పదిరూపా యల కాయితం బైటికి తీశాడు. ప్రకాశం అదే పది రూపాయలనోటు కళ్ళారా చూడ్డం మొదలు. '6-8-0 పంతులుగారండీ' అంటూ డబ్బు అందుకోడానికి వెళ్ళాడు. ప్లీడరుగారు కుర్రాణ్ణి మళ్ళీ ఎందుకోగాని ఎగాదిగా రెండుమార్లుచూసి 'నాయనా, నువ్వెక్కడ ఉంటున్నా

వేమిటి?' అని అడిగాడు. 'దీక్షితులుగారింట్లో నండి' అన్నాడు ప్రకాశం ప్లీడరుగారిచ్చిన డబ్బు చినిగిన చొక్కా జేబులో పెట్టుకుంటో. ప్లీడరుగారికి ఇప్పటికి ఏదో విషయం నిశ్చయానికి వొచ్చినట్టుంది "ఇట్లా కూర్చో ప్రకాశం, నీకోమాట చెబుతాను వింటావు?" అని అడిగాడు బహు ప్రేమ పురస్సర ధ్వనితో. "వింటావా! ఏమిటండి? వినక ఏం చేస్తానండి" అంటూ ప్రకాశం నేలమీంద పరిచివున్న తివాచీమీంద కూర్చు న్నాడు. ప్లీడరుగారు చెయ్యవలసిన ఆలోచనంతా చెయ్యడం అయిపోయింది గాబోలు, తీర్మానమైన కంఠ స్వరంతో 'శేషణ్ణించి నువ్వు మా యింట్లోనే ఉండిపో. అక్కడాఅక్కడా వారాలతో అవస్థపడ్డ మెందుకు, జీతా నికి ఈ బాధ ఎందుకు? నువ్వు ఎంతమేర చదవదల్చు కున్నావో అంతవరకూ నేను చదువు చెప్పిస్తాను. సరేనా?" అని కుర్రాడి మొహంలోకి చూశాడు. ఎల క్ట్రిక్ లైటు కాంతిలో ప్రకాశం మొహం ఆశ్చర్య వివ శత్వంచేత రక్తవర్ణం దేలింది. ఇది కలో ఇలో అతనికి బోధపళ్ళేదు. రెండుమూడునిమిషాలతర్వాత 'సరేనండి' అనగల్గాడు. ప్లీడరుగారు కుర్చీనుండి లేచి, ప్రకాశాన్ని భుజంమీంద చెయ్యేసి బయటకు తీసుకువస్తూ, 'ఓ రిక్షా మాట్లాడుకుని సామానంతా తీసుకువచ్చెయి' అన్నాడు. ప్రకాశం చాలా సిగ్గో మరేదో తెలీదు నంగిగా, "జంప

కానా, ఇంకో జత బట్టలేనండి అక్కడ ఉన్నది" అంటూ గబగబ నడిచి వెళ్లాడు.

ఐదు నెలలు దొర్లిపోయినాయి. ఎండలు, వెన్నెలలు మామూలుగానే ఉన్నాయి. అయితే ప్రకాశరావు జీవితమాత్రం చాలా ఉన్నత పథాల్లోకి వెళ్ళిపోయింది. పాప్లిను షర్టులూ, గ్లాస్కో పంచలూ, బైసైకిలూ, ఈ ఔన్నత్యానికి ఉదాహరణలు కాదు. దరిద్రుడి ఆలోచనలు కూడా తక్కువ స్థాయిలో చాలా చిన్న స్కేలులోనే ఉంటాయి. అతని కలలుగూడా గొప్పవాటిని ఊహించవు. ప్రకాశరావుకి అసలు కలలే ఉండేవికావు. ఐదు నెలల్కితం "చినిగిన చొక్కాకన్న కొంచెం మంచి చొక్కా ఉంటే బావుణ్ణు. వాళ్ళ పుస్తకాలు, వీళ్ళ పుస్తకాలూ చదివేకన్న సొంతపుస్తకాలుంటే బావుణ్ణు" అన్న ఉద్దేశాలు పోయి ప్రకాశరావు కొంచెం గొప్ప కలలుకన నారంభించాడు. ప్లీడరుగారింట్లో అతనికి సర్వ స్వాతంత్ర్యాలు లభించినై. ప్లీడరుగారి భార్య రుక్మిణమ్మ చాలా సౌమ్యంగా, ఆదరాభిమానాలతో అతన్ని ట్రీట్ చేస్తున్నది. ప్రకాశరావుకి ఆ సంసారంలో సమస్త విషయాలు తెలిసినాయనటానికి వీల్లేదు కాని, కొన్ని సంగతులు బోధపడినై. అతనికి తెలిసిన విషయాలవల్ల అతనిలో కొన్ని ఆశలు ఏర్పడినై. నాటిని ఎక్కువ చేయటా

నికా అన్నట్టు, పద్మతో పరిచయంకూడా అభివృద్ధి అవు తూన్నది. పద్మ ప్రకాశరావును చాలా అభిమానించింది. అతని లేమికారణంగా, పద్మ, ప్రకాశరావు, అనేక సాయంత్రాలు కూర్చుని మాట్లాడుకుంటూ ఉండేవారు. ఆ యిద్దరూ మాట్లాడ్డం రుక్మిణమ్మకు చాలా ఇష్టంగా కనిపించింది. స్త్రీడకుగాకుగూడా ఈ పద్ధతిని ప్రోత్సహించు తున్నాడేమో అన్నట్టు మౌనం వహించాడు. ప్రకాశ రావుపద్మని గురించి చాలా సార్లు ఆలోచించాడు. ప్రపంచ జ్ఞానం పెరుగుతున్నకొద్దీ. ఏ వ్యక్తికైనా ఈ సమాజ వాతావరణం బోధపడకపోదు. ఎవరికైనా ఆర్థిక విలువలు పెరిగితేనే ఈ సంఘంలో మర్యాద. వారివారి బుద్ధికుశల తకుగాని, మంచిచేష్టలకుగాని, కళానైపుణ్యాలకుగాని, యదార్థంగా ఇవ్వబడే మర్యాదలూ విలువలూ కొద్దిపాటే చాలాచోట్ల వుండవుగూడాను. ఈ సాంఘికనైజం ప్రకా శరావుకి అస్పష్టంగా బోధపడకపోలేదు. వెనక ఎవ్వరూ పలకరించి ఎరుగని తనను ఇప్పుడు అందరూ గౌరవిస్తు న్నారు. అవి తాను ధరించిన దుస్తుల్ని మాత్రమేగాదు; తననిగూడానూ. ఇదివరకెప్పుడూ గుర్తింపబడని తన అడ కువా, మంచితనమూ, ఇప్పుడు గౌరవించ బడుతున్నై.

ఇట్లాంటప్పుడు తనస్థితి ఎల్లకాలమూ ఇట్లాగే ఉండాలని అతను భావించడంలో ఆశ్చర్యం లేదు.

అయితే ఈ గౌరవస్థిరత్వం తనకెట్లా లభిస్తుంది? ఈ ఆదర్శాలూ, అభిమానాలు శ్రీధరు గారిలో స్థిరంగా వుంటాయా? ఏమిటో...ఇలా ఆలోచిస్తూ ప్రకాశరావు దృష్టి శ్రీధరుగారి అవిటి కూతురుమీద నిలిచింది. ఆమెకి అందం ఉన్నది, చదువూ వున్నది, అయితే కాళ్ళులేవు....ఆ అమ్మాయికి పెళ్ళి ఎట్లాగూ కాదు. ఆమెని తనకి...ఈపైన ప్రకాశరావు ఆలోచించడానికి, కూడా సాహసించలేక పోయినాడు. కుంటిదైనా తనబోటి అనాథకిస్తారా? అని నిరాశపడి తనను తానే తిట్టుకుని ఊరుకొన్నాడు. ఏటువంటి స్థితిలో ఉన్నా కొంతకాలం హీనావస్థలో ఉన్నవాడు తప్పక "ఇన్‌ఫీరియారిటీ ఫీల్" అవుతాడుగావును! శ్రీధరుగారు ప్రకాశరావు S. S. L. C. ప్యాసు అయ్యేవరకూ ఏమీ మాట్లాడలేదు. అతని దర్జాకి లోటు రానివ్వలేదు. S. S. L. C. ప్యాసు అయి, ఇంటర్ లో ప్రవేశించేముందు ప్రకాశరావు మామూలుగా విజయరాఘవరావుగారి అనుమతి పొందడానికి వొచ్చాడు ఒక చల్లని సాయంత్రంవేళ. ఆ వేళ శ్రీధరుగారు ఎటూ పోకుండా పై అంతస్తులో కూర్చుని రేడియో సంగీతం వింటున్నాడు. ప్రకాశరావు రావడంచూసి ఆయన తన పక్క కుర్చీచూపి కూర్చోబెట్టాడు. ప్రకాశరావు ఏదో అడగాలని వొచ్చాడని ఊహించుకున్నాడు గావును, రేడియో వాల్యూం బాగా తగ్గించి, "ఏం నాయనా? ఏం

కావాలి?" అని మామూలు ఆదర స్వరంలోనే అడిగాడు. ప్రకాశరావు కాస్త, ఉపోద్ఘాతం ఇవ్వాలనుకున్నాడు గాని ఎట్లా ఇవ్వాలో తెలీక, 'ఇంటర్ చదువుదామని ఉందండి' అన్నాడు బహునమ్రతగా.

"దానికేం కానీ" అన్నాడు ప్లీడరుగారు. ఆయన గొంతులో ఏదో ఒక విషయాన్ని నూతనంగా చెప్పవలసి వచ్చినప్పటి ఆదుర్దా, పెనుగులాటా ధ్వనిస్తోంది. ప్రకాశరావు ఆయన మాటకోసం ఎగురు చూస్తున్నాడు. విజయరాఘవరావుగారు రేడియో పూర్తిగా ఆపివేసి, "నాయనా, నీతో ఎన్నాళ్ళబట్టో ఓ విషయం చెబుదామనుకుంటున్నాను" అని ఆగాడు కుర్రాడి మనస్తత్వాన్ని పరిశీలిస్తున్నవాడల్లే.

ఏం పిడుగు పడనున్నదో! అన్నట్టు మౌనంగా వింటున్నాడు ప్రకాశరావు.

ప్లీడరుగారు ఇదివరకే ఆలోచించుకుని ఉన్నాడు. తను ప్రకాశరావుకి కలిగించిన సౌకర్యాల ప్రతిఫలం తను చెప్పబోయ్యేదానికి అతను అంగీకరించి తీర్తాడని అంచనా వేసుకున్నాడు. "నాయనా, నీకైనా ఎవ్వరూ లేరంటున్నావు. నీలాంటివాణ్ణి బాగుచేస్తే కలకాలం జ్ఞాపకం ఉంచుకుంటావు. నాకు ఒక్కటే దిగులు రాత్రి పగలూ వేధిస్తోంది. అమ్మాయి భవిష్యత్తు ఏమిటా అని" ఆ పైన

చెప్పతల్చుకున్న మాటలు గొంతు బొంగురుపోవడంచేత ఆగిపోయినై.

ప్రకాశరావు గుండెవడవడలాడుతున్నది. ఏమిటా చెప్పబొయ్యేమాట? "చెప్పండి..." అన్నాడు అది ఏదైనా వినటానికి సిద్ధపడి.

"అమ్మాయికి పెళ్ళి చేస్తేనేగాని దాని దిగులు నాకుపోదు. ఇటు చూడు, నీకు జీవితాంతం ఏ కష్టాలు లేకుండా చేస్తాను..."

ఆ ధోరణి ప్రకాశరావుకి అర్థమైనట్టు తోచింది. "సరేనండి. మీరింతగా చెప్పాలా? మీరు చేసిన ఉపకారానికి ఇంకా ఎట్లా కృతజ్ఞత తీర్చుకోను?" అనేశాడు.

ప్లీడరు గారు "మంచిది నాయనా," అనిమాత్రం అన్నాడు.

౩

ప్రకాశరావుకీ పద్మకీ వివాహం ఏ ఆడంబరాలు లేకుండా శాంతంగా జరిగిపోయింది. ప్లీడరుగారు పద్మ పేర ఒకయిల్లు రెండెకరాలపొలమూ రాశాడు. తనపేర రాయటం పని అడుగుదామని ప్రకాశరావు అనుకొన్నాడు. కాని ఒకరకమైన తక్కువదనం 'ఫీల్' అయ్యేవాడికి అడగటానికి మాటలు పెగలవు. ప్రకాశరావుకి పెళ్ళి

తర్వాత ఏదో చింత పట్టుకొని మనస్థిమితం లేకుండా ఉంటున్నది. చదువు మానేశాడనే చెప్పాలి. జరగ నన్నాళ్ళూ ఉన్న ఆసక్తి జరుగుబాటు రాగానే పోయింది. అతని చింతకి కారణం భార్య. పెళ్ళినాడు వొచ్చిన కొద్దిమంది మిత్రులూ, తనవంక జాలిగా చూస్తూ "అదృష్టవంతుడివిరా" అన్నారు. ఈ జాలికి కారణం వాళ్ళకుమల్లె తనభార్యతో తను షికార్లు వెళ్ళలేక పోవటమేనా ?...ఇంకా ఆలోచించేవాడే గాని మనస్కరించక వూరుకున్నాడు. ప్లీడరుగారి సలహాతో, పద్మపేర రాసిన ఇంట్లోనే కాపరంపెట్టాడు. వాటమనిషిని కుదుర్చుకున్నాడు. సాఫీగా జరిగిపోతోంది జీవితం. కాని, ప్రకాశరావు ఊహించిన పథాల్లోకి పద్మదగ్గిర అతనికి సుఖాలు లభించలేదు. ప్రకాశరావు దుర్మార్గుడు కాడు. అతను భార్యావ్రతుడు మాత్రం కాలేకపోయినాడు. అతను నెలలో ఇరవైరోజులు ఇంట్లో పడుకోడంలేదు. ఈ సంగతులు స్పష్టంగా తెలిసినా, పద్మ అతన్ని ఏమీ అనలేదు. తనకున్న బలహీనతే దీనికి కారణం కాదు. అసలామెను పెళ్ళంటే మొదట్నించీ సరిపడలేదు. ప్రకాశరావుమీద ప్రత్యేకించి ఆమె ఏమీ అభిమానం చూపలేకపోయింది కూడాను. ఎవరైనా తనకు భర్త అవుతాడూ అంటే అతను చాలా స్వార్థంతోనే అట్టెనికి పూనుకుంటాడు

అనేది ఆమె దృఢనిశ్చయం. నిజంకూడా అంతేనేమో! ప్రకాశరావైనా, ఏమీ లేనివాడు గాబట్టే ఈ వివాహానికి అంగీకరించాడు. గాని అతని దయార్ద్రిహృదయం కరిగికాదు. ఇంత స్పష్టంగా భర్త స్వార్థపరత్వం ద్యోతక మౌతున్నప్పుడు ఆమె భర్త ఇంట్లో పడుకోకపోయినా బాధ పడలేదంటే అసహజం ఏమీ లేదు. ప్రకాశరావు ఆమెని ఎప్పుడూ హేళన చెయ్యలేదు. తన ప్రవర్తనే అన్నిటికీ సమాధానం అన్నట్టు ఊరుకున్నాడతను. అయితే ప్రకాశరావుకి ఇప్పుడూ ఒకసమస్య వేధిస్తూనే ఉంది. అది అనాదినుంచీ వేధిస్తున్న సమస్యే. పరస్త్రీ సాంగత్యానికి డబ్బుండాలి. తన పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ వ్యక్తికి అవసరాలు పెరుగుతై కదా? ఈ ఆర్థిక చిక్కుల్లో, ప్రతిసారీ భార్యని డబ్బు అడగడం ప్రకాశ రావుకి చికాకుగా వుంది. కాని ఏంచెయ్యడం? ఆస్తి కాస్తోకూస్తోవుంటే అది పద్మపేరునే ఉంది. ప్రకాశ రావు ఇట్లా అవుతాడని స్త్రీడనుగారు అనుకోపోయినా, 'ఎట్లా ఉండబోతోందో' అనే కూతురుపేర రాశాడు ఆస్తి. ప్రకాశరావుకి పుష్కలంగా దొరకగలిగినన్ని సుఖాలు దొరికినై. కాని ఎన్నాళ్ళు? మొత్తం పదెనిమిది వంద లయ్యేప్పటికి ప్రకాశరావు భార్యని అడగాల్సి వచ్చింది.

"పద్మా నా కొక ఎనిమిదివందలు కావాలి" అన్నాడు చాలా ప్రేమ పురస్సరధ్వనిలో.

పద్మ అతనిలోకి క్షణంచూసి, "ఎనిమిదివందలా? ఎక్కడ తెమ్మన్నావు నన్ను?" అంది.

"నే నెట్లా చెప్పను? మీ నాన్ననో, అమ్మనో అడిగి..." అని మాటఆపి, భార్య ముఖవర్చస్సులోని మార్పుకి విభ్రాంతుడైనాడు ప్రకాశరావు. అసహ్యం వ్యక్తపడే ముఖకవళికలు పెట్టి, పద్మ "వాళ్ళను అడగను. నాదగ్గర లేవు" అని ఖచ్చితంగా చెప్పేసింది.

ఎన్నడూ కోపం ఎరుగని ప్రకాశరావుకు కోపంతో వొళ్ళు కంపరమెత్తింది. నాన్‌సెన్సు, దీనిదగ్గర కూటికి పడి వున్నందువల్లేగా ఇది ఇంత నిక్కచ్చిగా వెధవ మొహం వేసుకు చెప్పేసింది డబ్బు లేదని?

దీనికి ఒక్కటే ప్రతీకారం. ఈ కుంటిముండను వొదిలెయ్యటమే. కాని తన భవిష్యత్తును గురించిన ఆలోచన తన కనవసరం ఇప్పుడు. ప్రకాశరావు మంచం దిగి, "కుంటిముండా నీతో కాపురం చేసినందుకు నన్ను బాగా గౌరవించావు చాలు. నేను ఎక్కడైనా బతగ్గలను. నీకూ నాకూ ఇంతటితో వొదిలిపోయింది" అంటూ గడపకేసి నడిచాడు. పద్మ ఏమీ మాట్లాడకుండా ఊరుకుంది. ప్రకాశరావు అనుకున్నట్టు ఆమె

అతని పాదాలపై బడలేదు. అప్పుడేకాదు ఆమె జీవితాంతంవరకూ అతనికోసం ఏ విధమైన బాధా పడనూ లేదు.

[ఈ కథ ఏమిటి, ఇల్లా ముగిసీ ముగియనట్టున్నది అని ఎవరూ శ్చర్యపడనక్కర్లేదు. పద్మ ఏ మాత్రం తను కుంటిదీ అని ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సుఫీల్ ఐవున్నా కథ సుఖాంతమై వుండేది. పద్మని ప్రకాశరావు పాదాలమీద పడే ఘట్టం సంభవిస్తే ఈ కథ వ్రాయటం అనవసరం. ఒక్క పద్మ సుఖంకోసం మాత్రమే ప్రకాశరావు ఆమెని పెళ్ళిచేసుకోలేదుగద ?—రచయిత:]

—...—

7

ఆకర్షణ

ఆటు అదివరకు చాలా తడవలు వెళ్ళాడు—పని వుండిగాని, లేకగాని. ఆవేళమ్మాత్రం కాస్త భయం వేసింది. కారణం లేకపోలేదు. కాస్త పొద్దుపోయింది. సన్నగా తుపరరాలుతోంది. బజారంతా నిర్మానుష్యంగా ఉంది. వీధి దీపాల కాంతికి అస్పష్టంగా చెట్లనీడలు దెయ్యాలల్లే కదులుతున్నాయి. చంద్రశేఖరం భయనివృత్తికోసం అనవసరంగా (కాస్త సద్దుకొని సిగరెట్ వెలిగించి ఒకసారి గట్టిగానవ్వి ధైర్యాన్ని కూడదీసుకున్నాడు. అతనికింకా వివాహంకాలేదు. తండ్రి వొదిలిపెట్టిన ఆస్తీ వ్యాపారమూ చల్లగావున్నాయి. జేబు నిండా డబ్బు, పొంగే యవ్వనమూ.

అతడు ఆ బజారులోని 22 వ నెంబరు యింటి ముందు ఆగి సరిగ్గా మూడుసార్లు తలుపుమీద తట్టాడు. ఐదునిమిషాల తర్వాత ఓ ముసలమ్మవచ్చి తలుపుతీసింది. చంద్రశేఖరం ఆమె ననుసరించి వెళ్ళాడు లోపలికి.

ఇప్పటికి అతనిగుండె కుదుటబడింది. అతను లోపలి వైపంతా ఓసారి కలియజూచి "అది వొచ్చిందా ?" అని అడిగాడు.

ముసలమ్మ సమాధానం చెప్పకముందే ఎడం వేపు గదినుంచి ఓ పదిహేడేళ్ళ యువతి బయటికొచ్చింది. శోభాయమానంగా వెలుగుతూఉన్న ఎలక్ట్రిక్ లైటు కాంతిలో ఆ అమ్మాయి శోభ మరింతగా కనిపిస్తోంది. ఆమె చిరునవ్వు నవ్వి "రారేమో అనుకున్నాను. ఇంత పొద్దుపోయిందేం ఇవ్వాళ ?" అంటూ ఎదురు వచ్చింది అతనికి.

"కాస్త పనివుండి ఆగిపోయినాను శశీ !" అంటూ చంద్రశేఖరం ఆమె భుజంమీద చెయ్యివేసి గదిలోకి తీసుకెళ్లాడు.

ఆగది అదివరకే అతనికి పరిచయమైనా ఆ వేళ ఎందుకో చాలా అందంగా కనిపించింది. క్రొత్త క్రొత్త పరిమళాన్ని మోసుకు వస్తున్న చల్లగాలి అతన్ని ఉత్తేజ పరిచింది. లెవండర్ సువాసనలు వెదజల్లుతున్న ఆమె జుట్టు చేత్తో సవరిస్తో అతను పేము కుర్చీలో కూర్చొని ఆమెని వొళ్ళో కూర్చోబెట్టుకున్నాడు. "శశీ శశీ" అని పిల్చాడు మెల్లిగా ఆమె మొహం దగ్గర ... ముహం పెట్టి.

ఆమె వెన్నెల కాసినట్టు నవ్వింది. "నే నిక్కడే వున్నా" నంది అతని నొక్కుల క్రాపుసర్దుతూ.

"నువ్వింత దగ్గరలో ఉన్నా, ఇంకా ఈ బాధ పోదేమిటి శశీ!" అంటూ చంద్రశేఖరం ఆమె రక్తవర్ణపు పెదాలమీద వెచ్చగా ముద్దెట్టుకున్నాడు.

"అదంతా నీ పిచ్చి" అంది కిలకిల నవ్వుతూ ఆమె. పచ్చకర్పూరం వాసన వేసింది ఆమె నవ్వు. కిటికీ గుండా గాలి స్వర్గంనించి ఆనందాన్ని మోసుకు వస్తోంది ఆ యవ్వనులకోసం.

"శశీ."

"ఏమిటో చెప్పు."

"వెన్నెలా; వాన, చీకటి, అన్నీ అందంగానే వుంటాయి పక్కన నువ్వుంటే"

"నీదంతా కవిత్వం."

"కాదు—నిజం."

ఆమె మెల్లిగా లేచి మంచంమీద పడుకుంది ఒయ్యారంగా వొళ్ళు వెనక్కి విరుచుకుంటూ. చంద్రశేఖరం అక్కడే కూర్చుని ఆమెని కళ్ళతో ఫొటో తీసుకుని దాచుకుంటున్నాడు మనసులో.

"అబ్బ; అట్లా చూడకండి—నాకెట్లాగో ఉంటుంది." అంది శశి.

చంద్రశేఖరం, ఆమె దగ్గరకి వొచ్చి నుంచుని, "ఇవ్వాళ తెల్లారేదాకా ఉంటావా; వెళ్ళిపోతావా?" అంటూ ఆమె పక్కనే మంచంమీద వాలాడు.

"తెల్లారే దాకానే? ఇంకో గంటన్నరకల్లా వెళ్ళిపోవాలి. నేనేమన్నా...అనుకున్నారేం కొంపతీసి...?" అంది శశి అతన్ని వెచ్చని కౌగిట్లో బిగిస్తో. ఆ స్పర్శానందంలో తన్మయుడౌతూ, అతడు, "ఈ సుఖం, అనంతమూ, శాశ్వతమూ కాగూడదూ?" అన్నాడు.

"పాపం...ఎంతాశే" అంది శశి.

ఈ ప్రణయం అప్పటికి నాలుగు నెలల క్రితం నించి సాగుతున్నా, చంద్రశేఖరానికి తన ప్రియురాలెవరో పూర్తిగా తెలియదు. ఆమె ఎవరో, మంచి స్థితిగల కుటుంబ స్త్రీ అనిమాత్రం ఊహించుకున్నాడు. ఆమె పేరు శశి అని ఆమె చెప్పటమే ఋజువు. ఇంకోటి, ఆమె అతని దగ్గిర ఎన్నడూ దమ్మిడీ పుచ్చుకోలేదు. ఆ యింటామెకు మాత్రం అతను అప్పుడో పది అప్పుడో పదిహేనూ ఇచ్చాడు. శశి రాత్రి పన్నెండున్నరకి అతనితో కలిసి, ఊళ్ళోకి కొంత దూరం వొచ్చి తర్వాత విడిపోయింది పోలేక పోలేక.

వరసగా నాలుగు రోజులు, చంద్రశేఖరం అటు వేపు వెళ్ళలేక పోయినాడు, తన పెళ్ళి హడావుడితో.

పెళ్ళి కాకముందే అంత హడావుడీనూ. ఐదోరోజు శశి దగ్గ రకి వెళ్ళాడు.

"నాలుగు రోజుల్నించి తీరనేలేదా ?" అంది శశి నిష్ఠూరంగా. ఆమె ఆవేళ చాలా అందంగా అలంకరించుకు వొచ్చింది. ఆకాశ నీలపు రంగు సిల్కు చీరె, ఆకు పచ్చని రవికె, మల్లెపూలు. గదంతా మల్లెపూల సువాస నతో ఘుమ ఘుమ లాడుతోంది.

"చెబితే కోప్పడుతావు మరీ" అన్నాడు ఆమెగడ్డం కింద చెయ్యిపెట్టి బుజ్జగిస్తూ.

"నాకోపం ఏంచేస్తుంది మిమ్మల్ని ? చెప్పండి..." అంది మంచంమీద కొంచెం జరిగి అతనికి స్థలం ఇస్తూ.

"ఆ పక్కన ఏదో పల్లెటూళ్లో నాకు పిల్లని మాట్లాడారు మా వాళ్ళు. వంశ క్షేమంకోసం నేను పెళ్ళి చేసుకోవాలి" అన్నాడు నవ్వుతో అతను.

"పిల్లని చూశారా ?" అని అడిగిందామె కొంచెం జలసీతో బుంగమూతి పెట్టి.

"అదుగో అట్లా మూతిపెడితే నాకు కోరక బుద్ధవుతుంది. పిల్లని చూడలేదులే. అదిఎలాఘున్నా బాధ లేదు. సుబ్బలక్ష్మి అట పేరు. ఎవరో ఒకతే పెళ్ళా మంటూ ఉంటే, వంటకీ, దానికీ ఇబ్బంది ఉండదు

చూడు. ఏ వేళటికి పోయినా తలుపు తీస్తూ ఉంటుంది" అని పెద్దగా నవ్వాడు చంద్రశేఖరం.

శశికూడా నవ్వి "మీకు భార్య అంటే ఎంత విలువండీ! అది సరేగానిండి – నేనూ పెళ్ళిచేసుకుంటా ననుకోండి. మీ కిష్టమేనా ?" అని అడిగింది అతని వొళ్లో పడుకుని.

చంద్రశేఖరం నవ్వలేదుగాని, "వొద్దంటానికి నే నెవణ్ణిగాని, అందులో నీకు కొంత సుఖంవుంది, ఇబ్బందీ ఉంది. నీకుపుట్టే పిల్లలకి సాంఘికరక్షణ ఉంటుంది..." అని ఆపేశాడు నవ్వి.

శశి, అతన్ని పైన మాట్లాడనివ్వకుండా ముద్దులతో నింపేసింది.

చంద్రశేఖరం శుభలేక ఒకటి శశికిద్దామని పది రోజుల్నించి ప్రయత్నించికూడా, ఆమె అక్కడికి రాక పోవడం వల్ల కుదరలేదు. తల్లీ, చెల్లెలూ పెళ్ళికూతుర్ని చూసి వొచ్చారు కాని, అతనుపోలేదు. కారణం ఎవరైతే ఏమనే నిర్లక్ష్యమే. పిల్ల బాగానే ఉందిట. ఈడూ, జోడూ – అనివాళ్లు అభిప్రాయ పడ్డారు.

పెళ్ళి ముందురోజు అంతా ఆపల్లెటూరు వెళ్లారు. చంద్రశేఖరం, తన మామగారి ఐశ్వర్యానికే ముగ్ధుడై నాడు. అదీగాక తనభార్య చెల్లెల్నిచూసి తనభార్య

మంచి అందకత్తే అని ఊహించుకుని కొంచెం తృప్తిగూడా పడ్డాడు.

పెళ్ళిరోజు తెల్లారకట్ట ముహూర్తం. నిద్రకళ్ళతో చంద్రశేఖరం, పెళ్ళి పీటలమీద మొదటిసారిగా తన కాబోయే అర్థాంగిని చూశాడు. కళ్ళు నులుముకుని తేలుకుట్టిన వాడిలా మళ్ళీ చూశాడు. ఆ అమ్మాయి కూడా అట్లాగే చూసింది. తనకేమీ తోచడంలేదు. పురోహితుడు, మంత్రోచ్చారణ చేస్తూ, "ముహూర్తం సమీపిస్తోంది" అని మంగళసూత్రం అతని చేతికిచ్చాడు.

అతని మనస్సులో బాధతోకూడిన తుఫాను వీస్తోంది. తనతోటి రహస్యంగా వ్యభిచరించిన దాన్నే తను చూస్తూ ఎలా పెళ్ళాడడం? అయినా తనని అద్వితీయానందంలో ముంచెత్తిన శశిని తనకి శాశ్వతంగా అర్పిస్తున్న వివాహాన్ని తనెందుకు నిరాకరించాలి? అయితే తనుమాత్రం పవిత్రుడా? ఆ...ఆ...ఆ గదిలో తనకి శశి ఎంతో శశికి తనూ అంతేగద? ఆమె ప్రవర్తన తను ఇప్పుడు ఆమెని తిరస్కరిస్తేనే నేరమౌతుంది. లేకపోతే తామిద్దరమూ ఆ రోజునుండీ దంపతులే. ఇలా ఆలోచించుకొన్నాడు అతను.

చంద్రశేఖరం మంగళసూత్రం చేతపట్టుకుని వొంగి పెళ్ళికూతురు మెడలో కట్టబోతూ 'శశీ' అన్నాడు చాలా మెల్లిగా అనుభూతితో.

శశి తలెత్తి చాలాభయంగా అతన్నిలోకి చూసింది.

ఆ రాత్రి వూరేగింపు జరుగుతోంది. చంద్ర శేఖరం దృఢమైన మనస్సుతో మంగళవాయిద్యాల గోలలో ఇంకెవ్వరికీ వినపడకుండా మంత్రం చదువు తున్నట్టు "నీ అసలుపేరు అప్పుడే చెబితే ఈ గడబిడ కూడా ఉండేదిగాదు" అన్నాడు.

"మిమ్మల్ని ముఖాముఖి పెళ్ళిచేసుకోమని అడి గినా ఈ విచిత్రం ఉండేదిగాదు. మా పెద్దలచే మాట్లా డించి పెండ్లి చేయించబట్టే ఇంత బావుంది. అయితే ఇకమీదు నా వంటగదిలో నన్నొదిలి చెడతిరిగొచ్చి తెల్లవారు ఝామున తలుపు తియ్యమని అరవొచ్చు" అంది శశి. కళ్ళలో నీరు తిరిగాయి.

"సుబ్బలక్ష్మిని వంటింటిలోనూ శని పడక మంచంమీదా బంధిస్తాను" అంటూ చంద్రశేఖరం చేతిని ఆమె నడుముకి చుట్టాడు చిరునవ్వు నవ్వి.

•

—★—

8

క్రిస్టమస్ బహుమతి

క్రిస్టమస్ ఇంకా వారం రోజులుంది. తూర్పు సర్కిల్ ప్రాథమిక బాల బాలికా పాఠశాల మొదటి తరగతి విద్యార్థు లందరు తమ మేష్టరమ్మకు ఏదైనా బహుమతులు ఇవ్వాలి ఈ క్రిస్టమస్‌కి అని ఉబలాట పడ్డారు. కాని పంతులమ్మ దీన్ని గురించేమీ ఆలోచించనే లేదు అసలు. ఎందుకంటే, హాజర్ పట్టి తిరగేస్తే కనపడే చాలా మంది వాకబ్‌లు, రకేల్సు, ఇసివోర్లు మొదలైన వాళ్ళకి, క్రిస్టమస్ రోజుకి – మామూలు రోజుకీ ఏమీ భేదం లేదని తేలిపోయింది. కనక ఆమె దీనినేమీ పట్టించుకోకుండానే ఉండిపోయింది.

అయితే, మిగతా పిల్లలందరు కలిసి పంతులమ్మ యెడ కనపర్చే ప్రేమనంతా తను వొక్కడే వొలకపోస్తున్న మారిస్ మాఖలోవస్కీ-దగ్గిర పంతులమ్మ కివ్వడానికి-బహుమతిగా-ఏమీ లేదు. తనకన్న తక్కువగా-నిజమే-పంతులమ్మగారి యెడ వాత్సల్యలేశం వున్న ఇస్టారో విష్‌లెస్కీ, సాడికానో రావస్కీ, ఫిండక్ బెర్తా,

వీళ్ళందరి ప్రేమలూ ఏదో ఒక వస్తురూపంగా మారి తన్ను ఆశ్చర్య చకితుణ్ణి చేస్తున్నై. నిజంగా తనూ తన ప్రేమని క్రియారూపంలో చూపించలేక పోవటాన్ని ఆ లేత మనస్సు భరించకుండా ఉంది. ఇదే జాసలో అతను నిజంగా దిగులు పడ్డాడు. అతని మనోవ్యధని ఒకరకంగా గుర్తించి పంతులమ్మ అతన్ని వుషార్ పర్చటానికి, సంతోషంగా వుండటానికి చేసిన ప్రయత్నాలన్నీ, తన నిజమైన వ్యధని పంతులమ్మతో తెలియ జెయ్యలేకపోవటం వల్ల ఆ పసివాడికి పిచ్చెత్తించినాయి.

అతను పంతులమ్మని ఎట్లా ప్రేమించాడు! ఆమెను మొదట చూసినప్పుడు ఆ పసివాడు ఎంతో భయపడ్డాడు. ఆ తర్వాత ఇప్పుడో! ఆమె వాడి హృదయంలో ఒక దేవతగా మాతృస్థానాన్ని ఆక్రమించుకున్నది, మూడేళ్ళక్రితం—ఆరోజు అతనికెంతో జ్ఞాపకం వుంది.

ఆ వేళ వాళ్ళమ్మ వాడి ప్రాణంతీసి నీళ్లు పోసింది. తర్వాత ఆ ఎర్రటి బడికి తీసికెళ్ళింది. బయటనుంచి చూసిన ఆ భవనం వాడికి ఇదివరలో పరిచయమే. కాని దాని లోపలి భయంకరాలు వాడికి తెలియవు.

వాడు దుమ్ము నిండిన బూట్సుకాళ్ళతో ఆబళ్ళోకి ప్రవేశించి అన్నిగదులూ దాటి భీతితో తన క్లాస్ రూం

లోకి ప్రవేశించాడు. తనతల్లి వెళ్ళిపోయింది. ఒక పెద్ద కుర్రాడు వాణ్ణి చెయ్యి పుచ్చుకొని లాక్కుపోయి, మెల్లగా కూచోటం ఎట్లా బూట్లు విప్పడం ఎట్లా అని చెప్పి ఒకచోట కూర్చోబెట్టాడు. తనను, 'కేరిసీ' అని పిల్చాడతను.

తననిచూచి, తన భయంచూసి క్లాసులో పిల్లలు గొల్లుమని నవ్వారు. ఆ చిన్ని హృదయం గాయపడింది. క్రూర మృగాలున్న అడవిలో ఉన్నట్లు 'ఫీల్' అయి గొల్లున ఏడ్చాడు. కాళ్ళూ-చేతులూ తన్నుకున్నాడు.

అప్పుడే మొట్టమొదటి సారిగా, తను ఇప్పుడు చాలా ఇష్టపడే, ఆ గొంతును పరిచయం చేసుకున్నాడు. "ఏం అబ్బాయి! అట్లా ఏడవొచ్చా! తప్పు కదు!" అంటూ, నేలమీద కూర్చొనివున్న తన్ను లేవదీసింది ఆమె.

ఆ చెయ్యి ఎంతో మృదువుగా వున్నది. గొంతు కూడా ఎంతో ఆప్యాయంగా వినిపించింది. వీటిలోకూడా సన్నని సువాసనకూడా కలిసి తన మొహాన్ని కప్పుకున్న చేతిని తీసేసుకునేట్లు చేసింది. ఏడ్చిఏడ్చి ఎర్రబడ్డ కళ్ళలో తనపక్కనే కూర్చునివున్న ఆ 'పెద్ద' అమ్మాయిని చూశాడు. ఆ పెద్ద ఆకారాన్ని జాగ్రత్తగా పరిశీలించాడు ఆ అబ్బాయి-మొదట బూడ్సులవంక, తరవాత పూల

గవును వంక, ఆ తరవాత మొహం వంక, ఇంకా నమ్మకం కుదరని చూపుతోనే. కాని ఆ పంతులమ్మ కళ్ళల్లో ఆ పసివాడి భయ కంపిత నేత్రాలకి ఆదరణ లభించింది. అవి అక్కడే నిలచి పోయ్యాయి.

ఆమె, మార్కస్‌ని రెండు చేతుల్తో ఎత్తుకుని గుండెల్లో హత్తుకుంది. వాడి ఏడుపు, ఎక్కిళ్ళు తగ్గాక మెల్లిగా అడిగాడు—"నేను... చిన్నవాణ్ణి కాదూ? మా అమ్మ ఏదీ?' అని.

ఆ తరవాత తన కష్టాలు ఏకరువు పెట్టి ఎలాగో ఓ లాగున ఆ రోజుని తన జీవితంలో మొదటి బడి రోజును గడిపాడు.

అక్కణ్ణించి బడికి అందరికంటే ముందుగా హాజరయ్యేదే అతను. చివరకి పొయ్యేదీ వాడే. పంతులమ్మ గారి ప్రేమాదరాలతో అతని విద్యే కాక, ఆనందం వాత్సల్యం క్రమంగా అభివృద్ధి కాసాగాయి. పంతులమ్మ పట్ల వాత్సల్యమే అన్నిటికన్న పై అంతస్తులో వుంది. ఇప్పుడు, మిగతా పిల్లలందరూ పంతులమ్మకు ఆశ్చర్యం కలిగించే విధంగా బహుమతు లివ్వడానికి ప్లానులు వేస్తూ వుంటే, అతని హృదయం ఎంత నిండుగా వాత్సల్యా పూరితం ఐనా చేతులు మాత్రం ఖాళీగా వుండే బాధ పడవల్సి వచ్చింది. అమ్మతో చెప్పి చూశాడు; సమాధానం "అలాంటి దేమీ పనికిరాదు" అని తేలింది.

"నీ కెందుకురా ఈ గొడవ ? నాన్నకి తెలిస్తే కోప్పడుతాడు" అంది అమ్మ.

మారిస్ మొండిగా, "మిగతా పిల్లలందరూ పంతులమ్మ గారికి బహుమతులు ఇస్తున్నారే..." అని సణిగాడు. తనకి పంతులమ్మంటే ఎంత ప్రేమో వివరించడం ఆ కుర్రాడికి మాటల్లో సాధ్యం కాకుండా వుంది.

"సరె. సరె...ఏం కొనటానికీ మన దగ్గర డబ్బు లేదు. నాన్నకి డబ్బు ఎక్కువ దొరుకుతుందేమో నని భయం...నాన్న యజమాని..." ఆపైన ఆమె మాట్లాడ లేక కొడుకుని కావలించుకుని భోరున ఏడ్చింది. కనక మారిస్‌కు వేరే దారిలేదు. అమ్మా నాన్నా బీ వాళ్ళు. ఇవి పంతులమ్మకి తెలుస్తయ్యా !

ఇవ్వాళ ఆ క్రిష్టమస్‌కి ముందురోజు శుక్రవారం ఉదయం. బడి అంతా అల్లరిగా, ఆనందంగా ఉంది. ఎప్పుడూ నిశ్శబ్దంగాఉండే ఆ 18 వ నంబర్ క్లాస్ రూమ్ గూడా, ఒకళ్ళతో ఒకళ్ళు గుసగుసలాడే శబ్దాలతోనూ కొత్తగుడ్డలు నలిగే ధ్వనితోనూ నిండివుంది. అంతా గందరగోళం. రంగురంగుల దుస్తులు ధరించి బంతులల్లే గెంతే పసివాళ్ళ ఆనందం కోలాహలంతో అంతా శోభాయమానంగా ఉంది. వాళ్ళ చేతుల్లో ఏవేవో పొట్లాలుగూడా వున్నై. కొత్తవాళ్ళు రాగానే పాత

వారంతా వాళ్ళమీదికి ఎగబడి వాళ్ళు ఏం బహుమానం తెచ్చారో చూసేదాకా రగడ.

పంతులమ్మ తన శిష్యులవైపు ఆశ్చర్యంగా చూస్తూవుంది. పిల్లలు ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నారు? ఇంత కొత్తగా విచిత్రంగా కనపడుతున్నారేమిటి? ఒక్క రాత్రిలోగా ఎంతో పెద్దవాళ్ళుగా మారిపోయినట్టు కన్పిస్తున్నారేమిటి? ఇదంతా చూస్తూ పంతులమ్మకి నవ్వొచ్చింది. ఇంతలో, ఈగోల అంతటికన్న పెద్దగా కీచుగా ఓ ఆర్తనాదం వినిపించింది. రెండు డెస్కుల మధ్య రెండు తెల్లని సన్నని కాళ్ళు కన్పించినాయి. పంతులమ్మ పరిగెత్తింది, విషయం చెప్పటానికి. ఆ కాళ్ళ ప్రౌనురంగు మేజోళ్ళవల్ల పచ్చపూల గౌనువల్లనూ ఆ పిల్ల 'బెర్తా' అని ఊహించింది ఆమె. కాని తీరాచూస్తే ఇంకో లావాటి అమ్మాయి అని తేలింది. బెర్తా సన్నగా వుంటుంది. తర్వాత విచారిస్తే, 'బెర్తా' తొడిగే 'డ్రెస్సు' ఓ 'ఫాషనై' యుండట!

పంతులమ్మగూడా రోజుకన్న అందంగా కనపడు తోంది. మొట్టమొదటగా పంతులమ్మగారికి 'కానుక' సమర్పించటానికి వచ్చింది 'ఇస్టేర్' అనే అబ్బాయి. నవ్వుతూ, కొవ్వొత్తి అమర్చే పింగాణీ స్టాండుతో అతను టేబిల్ దగ్గిరనుంచి లేచివచ్చాడు. ఈ సలం కలి

కలిసిన తెలుపు పింగాణీస్టాండు తనకేనని పంతులమ్మ మొదట ఊహించలేక పోయింది అసలు?

ఇస్టార్ తనచేతిలో బహుమతిని టేబిల్ మీాదపెట్టి "కేవు కలవగదండీ!" మీామీాద మాకు చాలా ప్రేమ గదండీ! ... అందుకని ఈ బహుమతి తెచ్చాం. ఈ స్టాండు ఇరవై సెంట్లు ఖరీదుటండీ!" అన్నాడు.

"అబద్ధం అండి మేస్టారు! పదిసెంట్లకి 3 దొరు కుతై" అని ఇంకో కీచుగొంతు అరిచింది. కాని పంతులమ్మ గారు ఇస్టార్ని సమర్థించి "అవును. కొనవచ్చు కాని ఈ స్టాండు 20 సెంట్లుకూడా ఖరీదు ఉండవచ్చు. ఇదేనాకు కావాలి. నువ్వు మంచి బహుమతి తెచ్చావు ఇస్టార్!" అన్నది.

ఇస్టార్ తన బల్లదగ్గిరికి తిరిగి వెళ్ళుతూ, "అంతా రావొచ్చు" అన్నాడు. అంతే – మొదటి తరగతి పిల్ల లందరూ ఒక్కసారి గబ్బుంతుగావొచ్చి పంతులమ్మగారి టేబిల్ముందు నెట్టుకుంటున్నారు. ఎవరు తెచ్చిన బహు మతి వారు తాము ముందు ఇవ్వాలంటే తాము ఇవ్వా లని తోసుకోసాగారు. అంతేగాదు పంతులమ్మగారిని కావులించుకుని ఊపిరాడకండా చేస్తున్నారు.

నాదన్ ఓ కప్పు-సాసర్ సెట్ తెచ్చాడు. ఇంకో అబ్బాయి మూాడేళ్లనాటి పెద్దబొమ్మల కేలెండర్ని బహు

అర్థాలూ, ఆదర్శాలూ నాకేం జ్ఞాపకంలేవు. నా మనస్సులో విషయాలు చీకటికొట్లో తొక్కిసలాడినట్లు తొక్కిసలాడినై. నేను, ఏదో పోగొట్టుకున్న దానిలా నిశ్వాసలు తీస్తూ, అసమగ్రమైన జ్ఞానంతో ఉండిపోయి నాను. నేను స్వతంత్రురాలి నని ఎప్పుడూ భావించలేదు.

౨

నాన్న ముసలివాడయినాడు. ఆయనమాట వినే వాళ్లు ఇంట్లో నేనుతప్ప ఇంకెవ్వరూ లేకండా పోయి నారు. అన్నయ్య సంపాదనపరు డైనాడు. నాకు పెళ్ళి చేయాల్సిన ఈడు వొచ్చిందని అందరూ అనుకుంటు న్నారు. నాకు పెళ్ళంటే ఏమిటో అప్పట్లో అర్థం అయిందికాదు. ఈ సందర్భంలో అన్నయ్య నాకు ఏవో కొన్ని సంగతులు చెప్పాడు. అవి పెళ్లికంటే కూడా ఇంకేమో ఉన్నాయని నాకు తెలియజేసినై. నాకైతే పెళ్ళి ఎందుకు కావాలో, అసలు అక్కర్లేకపోతే ప్రమాదమేమిటో రెండూ తెలియలేదు గాబట్టి, అన్నయ్య చెప్పిందానికి తలూపటం తప్ప ఇంకేమీ చెయ్యలేదు.

నాకు పరికిణీలూ, వోణీలు వొచ్చినై. నాన్న నాకు కొద్దిగొప్పా ఇచ్చిన స్వేచ్ఛలాంటిదాన్ని చుట్టి

పక్కలవాళ్ల చూపులూ, మూతి విరుపులూ, అమ్మ తిట్లూ రద్దుచేసిన్నై. ఇవేగాక పొరుగింటబ్బాయి, ఎదురింటి కుర్రాడు సాకేసి చూసే చూపులూ, బహుశా, బంగినపల్లి మామిడిపండు వంక చూసినట్లు చూస్తం— నాలో నాకే ఏదో ఓ భయాన్ని రేకెత్తించి, ఇంట్లో నుంచి బైటికి రానివ్వలేదు. నేను ఎరిగిన లోకం, నేను చూసిన పరిసరం, దొడ్లో బాదంచెట్లూ, ఇంట్లో దూలాలూ, మాకు సంబంధించిన చుట్టాలున్ను.

ఇందుకు వ్యతిరేకంగా, ఏవో లోకాలుంటాయని, నాలో ఆసక్తిలేని వొట్టి ఊహల్ని కలిగించాడు అన్నయ్య. పెళ్లిని ఎందుకు వ్యతిరేకించాలో తెలీకండానే వ్యతిరేకించేట్లు చేశాడు. ఇంట్లో దుమారం రేగింది. నేను చూస్తూ ఊరుకున్నాను. నా అన్ని ఇబ్బందుల్ని అన్నయ్య ఆదుకున్నాడు ప్రేమతో. అయితే, నేను అన్నయ్యని అనుసరించటంలో మనస్ఫూర్తి ఏనాడు కనపరచలేక పోయినాను. హరిజనులకు సేవనీ, నూలు ఒడకడాలనీ, ప్రజాసేవ అనీ, అన్నయ్య ఊళ్లమీద తిప్పాడు నన్ను. నన్ను పొగడాడు. నాకు కొద్దిపాటిలోకం పరిచయమైంది. ఈ లోకంలో కొన్ని మాటలూ, కొన్ని చేష్టలూ, అదే పనిగా వినపడసాగిన్నై. వాటిని వల్లెవేశాను. కనిష్ట ఇతర సేవికలకూ, సేవకులకు వాటిని వొప్పచెప్పడం వొచ్చింది. అన్నయ్య నాకు స్వేచ్ఛ ఇచ్చానని సంతోషించాడు.

అయితే ఓ ఇబ్బంది వొచ్చింది. ఏవో కొన్ని గిరులు గీసి వాటిని దాటి పైకిపోవడానికి నాకు ఏమీ అవకాశం ఇవ్వలేదు అన్నయ్య. అయినా ఒకటి ఉన్నది. నాకూ, గిరి అవతల ఏమున్నదో తెలీలేదు. తెలుసుకోవాలన్న కోర్కె కలిగినప్పటికిన్నీ — కాంగ్రెసుకీ జై అనీ, ఇంకా వల్లమాలిన జైలూ, కొట్టాను. ఎందుకో తెలీదు. అన్నయ్య వెంట తిరగడంలోనే ఈ జైలన్నీనూ, లేకపోతే ఇట్టా తిరగడంగూడా ఉండదేమో — అనుకోసాగాను. నాకో భవిష్యత్తున్నదనిగాని, ఒక భర్తకి నేను అవసరం అనిగాని, తెలీకుండానే కొన్నేళ్ళు వెళ్ళిపోయినై. స్త్రీత్వం ఎంత తెలీని తనమైనా, పురుషుణ్ణి ఏదో ఒక స్థితిలో కోరుతుందిగావును. నాతో తిరుగుతూ నన్ను సదా గౌరవిస్తున్నట్టు కనపడ్డ ఓ యువకుడు తటస్థపడ్డాడు కొద్దికాలానికి. అన్నయ్య నేర్పకపోయినా, నాన్న బోధనలు నన్ను కొంతకాలం భయపెట్టినై. ఒకరోజు ఆ యువకుడు, అతని పేరు చక్రపాణి. ఎవరూ లేకుండా ముందే జాగ్రతపడి నా చెయ్యి పట్టుకున్నాడు. నేను కేక వెయ్యడానికి నోరు తెరవాలనుకున్నాను. కాని నోరు రాలేదు. అతను నష్టం చేస్తాడో అని తెలీకుండానే, అతనికి శరీరాన్ని వప్పజెప్పాను. భయపడ్డంతగా ఏమీ జరక్క-పోయినా, కొద్దిపాటి సుఖంవంటిది దక్కింది. చక్రపాణి, నాతో

అప్పుడు ఇంకోరకం మాటలు మాట్లాడాడు. అవి ఇది వరకు విననివిగాబట్టి జాగ్రత్తగా విన్నాను.

చక్రపాణి నా భుజం పట్టుకుని "సుగుణా! నిన్ను ఎంత ప్రేమిస్తున్నానో చెప్పలేను. నువ్వూ నేనూ పెళ్ళి చేసుకుందామంటే పాడుసంఘం ఒప్పుకోదు. మనం ఎటన్నా వెళ్ళిపోయి పెళ్ళి చేసుకుందాము" అన్నాడు. అతడు, నామీద కొంతయినా ఆసక్తి చూపిస్తున్నాడని అనుకోగలిగాను.

"అన్నయ్యకు చెబుతాను" అన్నాను. అన్నయ్య తనని సంస్కర్త అని పిలుచుకుంటున్నాడు నే నెరుగున్న ప్పట్నించి. వర్ణాంతర వివాహానికే అంగీకరంపడా అను కున్నాను.

"నీది అజ్ఞానం" అంటూ దిగులుపడ్డాడు చక్రపాణి. ఉలిక్కిపడ్డాను. అన్నయ్య నన్ను ఎంతో పొగుడుతాడు- నాలో చాలా జ్ఞానం వృద్ధయిందని. చక్రపాణి ఇలా అంటున్నాడేమిటి?

"అజ్ఞానం ఏమిటి?" అని అడిగాను ఆసుర్దాగా.

"మీ అన్నయ్యని అడగటమే! ఆయన ఎంత హరిజనోద్ధరణ అన్నా, గాంధీకీ జై అన్నా మనపెళ్ళికి ఒప్పుకోడు. నాకు తెలుసు. ఆయనికి తెలిస్తే ఈ కాస్త, మనం మాట్లాడుకోటం కూడా సున్నా అవుతుంది" అన్నాడు; ఒప్పించాడు నన్ను.

"నీకు ఏమీ తెలీదు. విశాలమైన ప్రపంచం ఉంది నువ్వు చూడంది. అదంతా చూపిస్తాను. నిజంగా స్త్రీకి స్వాతంత్ర్యం ఇవ్వాలేదు. నేను స్త్రీ-స్వాతంత్ర్య వాదిని" అన్నాడు చక్రపాణి ధీమాగా.

నేను, మైకం కమ్మిందానిలా అతనితో లేచి పోయినాను. "లేచిపోయినా"నని అన్నయ్యే ప్రచారం చేశాట్ట. తర్వాత తెలిసింది. "లేచిపోవడం" తప్పనిగూడా నాకు తెలీకుండానే చక్రపాణితో వెళ్ళాను ఇంతకీ.

3

చక్రపాణి, నన్ను యథావిధిగా నేనెరుగున్న పూర్వీక పద్ధతిలో వివాహం చేసుకోలేమగాని, అతని స్వగ్రామంలో అతని మాటల్ని వినే పదిమందిలో పూల మాలలు, ఉంగరాలు మార్పించి ఆ తతంగం పూర్తి జేశాడు. ఇతని దగ్గిర కొన్ని ఆదర్శాలుండినై అన్న సంగతి కొద్దిరోజుల్లోనే బయటపడింది. నేను చదవగలిగి ఉంటటంవల్ల ఏదో పుస్తకాన్ని చదువుతూ ఉండేదాన్ని. అట్లాంటి వాటిల్లో కొన్ని నా భర్తదగ్గిర దొరికినై. అవి, కథలసంపుటాలు. చలంవీ, కొవ్వలివీ అనుకుంటాను. ఒకనాడు నా భర్త, నాతో చాలాదయగా, "చలంవీ, కొవ్వలివీ పుస్తకాలు చదవకు. అవి అభివృద్ధి నిరోధక మైనవి. నేను మంచిపుస్తకాలు ఇస్తాను" అన్నాడు.

"సరే" అన్నాను. కాని ఆయన ఇంటిలో లే నప్పుడు వాటినే చదువుకుంటుండేది. అసలు అభివృద్ధే మిటో, దానికి ఈ పుస్తకాలు నిరోధక మెట్లానో ఎంత తన్నుకుని చచ్చినా అర్థమయ్యేదికాదు. పైగా ఆ పుస్త కాలు నాకు బావుండేవి.

రెండోసారి చక్రపాణి కొన్ని పుస్తకాలు పట్టు కొచ్చాడు నా కివ్వటానికి. నేను చదువుతున్న పుస్త కాల్ని లాగి అవతలపారేశాడు. కొద్దిగా మందలించాడు.

నేను సుఖపడుతున్నాననీ, కనీసం నా ఇష్టం వొచ్చినవి చదివే స్వేచ్ఛన్నా నా కుందనీ, అనుకున్న నేను, ఆ భావానికి దూరమైనాను. నా భర్త నా కిచ్చిన పుస్తకాలు కార్మికుల గురించి, నా కీనాటికీ తెలియని ఆర్థిక శాస్త్రంగురించి చెప్పినై. వాటిని కనీసం వల్లెవేయ లేకపోతే నాకీపాటి సుఖమున్నా దక్కదేమో అని చదవ సాగాను.

నా భర్త, నాకు చీరకట్టడం దగ్గరనుంచి, నడవడం వరకూ, క్రొత్తపద్ధతులు నేర్పాడు. బొట్టు వొద్దన్నాడు. అలంకారాలుండటం బూర్జువా లక్షణమట! బూర్జువా అంటే పురాణాల్లో రాక్షసులేమో అనుకున్నాను. పూలు మానేశాను.

మా యింటికి కొంతమంది వొచ్చేవారు. వాళ్ళకి నేను వల్లెవేసిన పదాలు వొప్పజెప్పేదాన్ని. వాటి

అర్థాలు తెలీకపోయినా, ఆ వొచ్చిన వాళ్ళకి నన్ను చూపి ఆత్మసంతృప్తి పొందేవాడు నా భర్త.

ఇక్కడ కులాలూ, మతాలు లేవు. అంతా ఒక్క చోటనే భోంచేసేవాళ్ళం. నాకుమల్లేనే కొంతమంది స్త్రీలుకూడా ఇక్కడికి వొచ్చేవాళ్ళు. వాళ్ళ మొహాల్లో యదార్థంగా మనుషుల కుండాల్సిన కళాకాంతులుగాక ఇంకేదో విషణ్ణత గోచరించేది. వాళ్ళమాటలు మామూలుగా ఉండక డొంకతిరుగుడుగా, అపసవ్యంగా ఉండేవి. ఒకరినొకరు అభినందించుకునే వారు. స్త్రీకి స్వాతంత్ర్యం లేదనీ, తాము ఇవ్వాలనీ చెప్పుకునేవాళ్ళు. నా కప్పుడప్పుడు నవ్వొచ్చేది.

రానురాను నాస్థితి దుర్భరం కాసాగింది. లోకం అంతా ఆకలితో, దోపిడితో నిండివుంది అంటూ, మా ఆయన లోకం మరమ్మత్తులో కొంపనే మరిచిపోయినాడు. నన్ను ఆయన అసలే గమనించలేడు. ఇంట్లో ఏమీ ఉండేవిగాదు. నాగాజులూ, గొలుసూ అమ్మాను. అవీ అయిపోయినై. ఆకలితో నేను తెల్లవాట్లూ అల్లాడి చస్తూవుంటే మా ఆయన, ఏ వూర్లోనో కరువులో చచ్చే వాళ్ళకోసం సానుభూతి సభలు పెట్టూండేవాడు. పైగా ఆ సభల్లో నేనుగూడా కరువుపాటలు పాడాల్సివచ్చేది. నేను ఆదర్శ భార్యనని పొగడబడ్డాను అనేకులచాత. అనేకమంది మా యింట్లో పోగై ఎప్పుడూ, వాస్తవిక

జీవితానికి సంబంధించని ఆదర్శపు ఊకదంపుడు సాగి స్తూండేవారు. దీనికి మా ఆయన అధ్యక్షుడు.

వాళ్ళు మాట్లాడేవేమిటో వింటూ ఉండేదాన్ని. నన్ను ఆ 'చర్చ' లలో పాల్గొనమనేవాళ్ళు. 'కళ, కళ కోసంగాదు' అని రాత్రులకి రాత్రులు తన్నుకు చచ్చే వాళ్ళు. బ్లాకుమార్కెట్ నశించాలనీ, ప్రభుత్వాలు మారాలనీ అరిచేవాళ్ళు.. నేనూ, ఆకలి మాడుస్తున్నా వాళ్ళతో అరిచేదాన్ని. అరవలేక ఊరుకున్న రోజుల్లో, చక్రపాణి నన్ను వాళ్ళంతా పోయింతర్వాత, 'నిస్పృహ' పనికిరాదని స్పృహవుంచి బాదేవాడు. నాలో పాతు కొనివున్న మూఢనమ్మకల్ని, పురాతన భావాల్ని ఆయన వొదలకొట్టున్నాట్ట! చెప్పుకుని సంతోషించే వాడు.

చక్రపాణివల్ల నిజంగా ఎవరికీ ఏ ప్రమాదమూ లేదు, ఊరికే అరవగలడుగాని. అయితే, పోలీసులు ఏదో ప్రమాదం వుందని ఆయన్ని రెండేళ్ళు జైల్లో వేశారు. నన్ను ఏమీ చెయ్యలేదు. ఇన స్పెక్టర్ నన్ను ఏదో అడి గితే నా కేమీ తెలియదని చెప్పాను. ఊరుకున్నాడు.

ఆ రోజు మొదలు మళ్ళీ అనాథనయినాను. నాతో పాటే ఏవో ఆదర్శాలని అరుస్తూ వచ్చిన ఒకాయన్ని సాయం చెయ్యమని కోరాను. ఆయన ఎప్పుడూ కాఫ్

స్టన్ సిగరెట్లు కాల్చేవాడు. మంచి పాప్లిన్ చొక్కాలు ట్వీడ్ లాగులు తొడిగేవాడు. కాస్త ఆస్థిపరుడే. ఆయన నిర్మొగమాటంగా లేదంటూ, "మీ ఇబ్బందికి చాలా సానుభూతి చూపిస్తున్నాను. కాని ఏం చెయ్యను? నా ఆర్థికస్థితి చాలా శోచనీయావస్థలో ఉంది" అంటూ వెళ్ళి పోయినాడు. నేను ఆ వూరు వొదలి ఏమీ నిర్ణయం లేకండా ఎటో వెళ్ళిపోయినాను.

౪

పర్యవసానం చెప్పేస్తున్నాను. చక్రపాణి ఈరోజు వరకూ నన్ను కలుసుకోలేదు. ఇప్పుడు నేనూ హాయి గానే వుటున్నా ననాలి. ఒకళ్ల ఇంటో ఈ ఊరిలో వంట చేస్తున్నాను. నన్నొక హోటలతను ఉంచుకున్నాడు. అతను నన్ను ఉంచుకున్నాడని నేను వంట చేస్తున్న ఇంట్లోవాళ్ళు ఎరుగుదురు. కాని నన్నేమీ అనరు. ఆ హోటలతను కూడా నన్ను సాధ్యమైనంత గౌరవంగానే చూస్తున్నాడు. అతనికి నేను అవసరం. అతనికేమీ ఆదర్శాలు లేవు. వాటి వెనకాల నేను తిరగక్కర్లేదు. నన్నేమన్నా అంటే ఇంకెక్కడికన్నా పోతానేమో అనే భయంతో నన్నేమీ అనకుండా ఊరుకుంటున్నాడతను. ప్రస్తుతం నేను పూర్వం ఏ రోజుకన్నా కూడా స్వేచ్ఛగా, కులాసాగా ఉన్నానని చెప్పగలను.

—…—

11

వింత ప్రకృతి

పొద్దుణ్ణుంచీ వానా, గాలీ, విపరీతంగా కమ్ముకుని సూర్యాగమనం కనిపించటంలేదు. వానతుంపరలు పంచలోకికూడా విసిరి విసిరి కొట్టున్నాయి. బైట పంచ వాకిలి ఓరగిలవేసి యానాది సుబ్బి చాపమీద కూచుని, స్వర్ణతో మాట్లాడుతోంది. రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు క్యాంపుకు పోయాడు; స్వర్ణ ఒక్కతే ఇంట్లో కూచుని టేబిల్ లైట్ ముందు ఏదో పుస్తకం చదువుతూ సుబ్బికి పరధ్యానంగా జవాబు లిస్తోంది.

సుబ్బి, "అమ్మగారూ, ఊర్లో ఏంటో అనుకుంటున్నారండీ, నిజమేనా!" అని అడిగింది, చలిగాలికి ముసుగు నెత్తిమీదికి లాక్కుంటూ.

"ఏమనుకుంటున్నారేమిటి ?" అని అడిగింది స్వర్ణ. ఆమెలో ఆదుర్దాగాని భయంగాని ఏమాత్రం వ్యక్తం కావటంలేదు. సుబ్బి, సాయంత్రపు సూర్యకాంతిలో నీడలో నీడగా కలిసి కూచుని అమ్మగారికేసి చూస్తూ,

చెప్పదామా, వొద్దా అని ఆలోచిస్తోంది. వాన నిమిష నిమిషానికీ ఎక్కువవుతోంది. స్వర్ణ, మళ్ళీ అడిగింది తన వెనకటి ప్రశ్నని. దీపం గాలికి ఊగుతోంది. పుస్తకం రెపరెపలాడుతోంది. ఏం రాత్రి...ఈ రాత్రి ఒంటరిగా వుండటం తన దురదృష్టం అనుకుంటోంది ఆమె లోపల లోపల. సుబ్బి మర్యాదగా, "అయ్యగారిని మీరు రెండో పెళ్ళి...." అని ఇంకేదో అనబోతుంటే స్వర్ణ ఆపి, "ఇదా ?" అంటూ, "ఓస్ ! మీ ఏనాదివాళ్ళల్లో మారుమనువు లేదుటే ? అంతే ఇదీను." అంది చాలా నిర్లక్ష్యంగా.

సుబ్బి ఆశ్చర్యంగా; "అయితే బ్రాహ్మల్లోగూడా మారుమనువు వుందా యేట్టా !" అంది గడ్డంకింద చెయ్యిపెట్టుకుని.

"అంతగా లేదు.. కాని అవసరమైతే మొగుణ్ణి వొదలెయ్యొచ్చు."

"అసలెందుకు వొదిలేరండి" వొదలటం అవినీతి అనికాదు. ఆ కారణం ఎంత బలవత్తరమో అని.

"అదా! లక్ష ! అతను వారాలకి వారాలు ఇంట్లో ఉండేవాడుకాదు. ఉన్న రెండురోజుల్లో కూడా, ఒక పూట కాళ్ళవాపులూ, ఒకపూట తలనొప్పీ, ఇవన్నిట్నీ మించి నిద్రమత్తు."

"సరే"

"అయ్యగారు ఆవూర్లో కొన్నాళ్ళున్నాడు, మా యింటి పక్కనే. అప్పుడే..."

ఇక పైకథంతా సుబ్బి విన్నదే. సుబ్బి అమ్మగారూ! పెందరాళే వణ్ణం తిని పడుకోరాదండీ, ఈ వానలో, ఇంకేం వస్తారండీ అయ్యగారూ" అంది.

"ఈ పూటకి వొట్టిదేనంటావా ?" అని అడిగింది నిరాశగా స్వర్ణ.

"ఆ !" అంది నిక్కచ్చిగా సుబ్బి.

౨

భోంచేసి తమలపాకులు నవులుతో పడకకుర్చీలో పడుకుని స్వర్ణ అదే పుస్తకాన్ని ఏమీ యిష్టం లేకపోయినా చదువుతోంది. బయట వాన తగ్గేసూచన లేమీ లేవు. గాలికూడా జోరుగానే వీస్తోంది, లోకాన్ని మింగుతానన్నట్టు. సుబ్బి, వాకిలి దగ్గరగా పడుకుంది. గోడ గడియారం 10 కొట్టింది. బయట బూట్లచప్పుడు వినపడ్డది ఆదుర్దాగా. కాని ఎవరూ తలుపు తట్టలేదు. స్వర్ణ ఉలిక్కిపడి "ఎవరో చూడవే, సుబ్బీ" అన్నది.

సుబ్బి తలుపుతీసి చూసింది. ఎవరో ఒకాయన వానకి దడిసి పంచలో నుంచున్నాడు. సూటూబూటూ

వేసుకున్నాడు. రూపం కనబడేంత వెల్తురు లేదు. సుబ్బి లోపలికివచ్చి "ఎవరోనమ్మా వానకి నుంచున్నారు" అంది.

స్వర్ణ పరధ్యానంగా, "పాపం పంచలో జల్లుకి తడుస్తారేమో; లోపలవేపు నుంచోమను" అంది.

సుబ్బి తలుపు తెరిచి, "ఇట్లా లోపలకొచ్చి నుంచోండి" అంది మర్యాదగా. అవతలవ్యక్తి ఒక నిమిషం ఆలోచించి లోపలికి వొచ్చాడు. లోపల వైపు నుంచి కనపడుతున్న స్వర్ణవైపుచూసి, అతను ఏదో జ్ఞాపకం తెచ్చుకునే ప్రయత్నంలో ఉంటూ, హాండ్ కర్చీఫ్‌తో తల తుడుచుకుంటున్నాడు. దీపపు మందమైన వెల్తుర్లో అతని మొహంలో సంవత్సరాల అనుభవం సినిమాలాగా దొర్లిపోతున్నది. స్వర్ణ ఇకపడుకుందామా, అనుకొని ఈ అతిథిని ఏంచెయ్యాలా అన్నట్టు, మళ్ళీ కూచోబడింది. ఆమె, నూతనుడి వైపు చూడలేదు సరిగ్గా.

నూతనుడు నీడలోంచి వెలుగులోకి వచ్చి,

"ఈ వానలో ఎటూ పోలేకుండా వున్నాను. అవసరమైనప్పుడు వానంటూ కురవదు" అన్నాడు, అవతలి వ్యక్తికి తనగొంతులో ఏదో స్ఫురించాలన్న ప్రయత్నంతో నాటకంగా వొత్తిపలుకుతూ.

స్వర్ణ ఉలిక్కిపడి, గడపలోనుంచున్న నూతనుణ్ణి తలెత్తిచూసింది. దీపపుకాంతిలో, సుబ్బి, గడప దిగువన నుంచుని యజమానురాలి మొహంలోకి చూస్తోంది అయోమయంగా.

"ఇక్కడే పడుకోనిస్తే మిమ్మల్ని జీవితంలో మర్చిపోను" అన్నాడు కొత్తమనిషి.

"భోంచేశారా?" అంది స్వర్ణ ఏదో ఆలోచిస్తూ.

"దానికేంలెండి" అని తేల్చేయాలని చూశాడు నూతనుడు.

స్వర్ణ సుబ్బివంకకు తిరిగి, "సుబ్బీ, ఫ్లాస్కు పట్టుకెళ్ళి కాఫీ, ఏదన్నా టిఫిన్ పట్రా. గొడుగు ఆమూల ఉంది వేసుకువెళ్ళు" అంది.

"ఎందుకూ? అక్కర్లేదు" అంటున్నాడు నూతన ఆయన.

"ఫర్వాలేదు. వెళ్ళవే సుబ్బీ!" అంది స్వర్ణ నూతనుణ్ణి, మంచంమీద కూర్చోమని చేత్తో సౌజ్ఞ చేస్తూ.

అపరిచితుడైన ఒకడికి యజమానురాలు చేసే ఈ మర్యాద సుబ్బికి చాలా ఆశ్చర్యం కలిగించినా, 'ఇది ఒకరకం ఉపకారం గామాలు' అనుకుంటూ ఫ్లాస్కూ, గొడుగూ పుచ్చుకుని గడప దిగింది.

3

"అయితే, స్వర్ణా, నువ్వేనా! ఇంకెవరో అనుకుని, ఈ మర్యాదకి అదిరిపోయినాను" అన్నాడు రాఘవరావు.

"నేనూ నన్ను ఒదిలేసి నువెక్కడున్నావో అని చాలా దిగులుపడ్డాను సుమా!" అన్నాడు రాఘవరావు, సహజంగా పురుషులు రాత్రి అవసరాలు కావాల్సినప్పుడు స్త్రీలతో మాట్లాడే ఔదార్యంతో ప్రదర్శిస్తో.

"ఓహో - ఓహో—ఎంతప్రేమో" అంది స్వర్ణ ఎగతాళిగా.

"నేనుచెబితే నమ్మవులే" అంటూనే స్వర్ణదగ్గరికి నడిచాను. స్వర్ణ, అతన్ని కాస్త తగ్గమని చేత్తో సౌజ్ఞ చేసి, "నీతో కాపరంచేసిన రోజుల్లో నా అందం నీకు కనిపించ లేదు కాబోలేం ?" అంది వెటకారంగా.

"నాలుగురోజులు ఇటీవల కాఫీ, సిగరెట్లూ మానాను. ఇవ్వాళ ఉండబట్టలేక కాఫీ, సిగరెట్లూ గూడా తాగాను. ఎంత బావుందనుకున్నావు!"

"అంతేనంటావా నేనూనూ" అని అడిగింది పూర్వపుభార్య.

"కాదూ మరి? ఏదైనా, ఎప్పుడూ ఎదురుగా వుంటే దానివిలువ తెలీదు."

"నాకూ అంతేననిపిస్తోంది."

"ఎవరికైనా అంతే. పొరుగింటి కూరంటే ఎగబడ్డం మానవ లక్షణం."

"వేదాంతాలు చెప్పకు ఇప్పుడు ఏమి చేస్తున్నావు! ఎక్కడ వుంటున్నావు?" అంటూ కనుక్కుంది స్వర్ణ.

"ఇదివరకేమి చేసేవాణ్ణో? అంతే ఇప్పుడూనూ. ఈ గుమాస్తాగాడికి ఎవ్వడూ మళ్ళీ పిల్ల నివ్వనన్నాడు. కలలు కంటూ హోటల్లో భోంచేస్తో బతుకుని ఈడుస్తున్నాను."

"పాపం!" అంది స్త్రీ, అనాదినుంచి ఎంత పోగొట్టుకుందామన్నా సంఘం నేర్పువల్ల వొదలని దయతో.

"కాఫీ తెస్తే తాగి పడివుంటా ఈ పూటకి. రేపట్నుంచీ మళ్లీ మొదలు వొంటరిబతుకు. నిన్ను సుఖపెట్టనందుకు ఇది నాకు శిక్షకాబోలు!" అవసరంకొద్దీ పశ్చాత్తాప పడుతున్నాడు పురుషుడు.

"మీకేం, మగాళ్ళు. జేబులో చెయ్యిపెట్టే వొంటరితనమేం ఖర్మం!" అంది ఎంత అణిచినా లోపల రగులుతున్న జలసీతో.

"అట్లా అనకు. నే నల్లాంటి వాణ్నయితే నిన్ను ఇంకోడితో లేచిపోనిచ్చి వుండేవాణ్ణే కాదు !" అన్నాడు రాఘవరావు.

సుబ్బి కాళ్ళ చప్పుడుతో సంభాషణకి ఫుల్‌స్టాప్ పడ్డది. కాఫీ గ్లాసులో పోసి పూరీలపొట్లం విప్పి, పరిచిత అభ్యాగతుడి ముందు పెట్టి స్వర్ణ లోపలికి పోయింది మంచి నీళ్ళు తేవడానికి. సుబ్బికి అయోమయం వొదలక పోయినా, గొప్పోళ్ళ సంగతి తనకెందుకని ఆలోచిస్తూ నడవాలో చాపమీద పడుకుంది నిశ్చింతగా.

౪

దీపం తగ్గించి స్వర్ణ మంచంమీద వాలింది రాఘవరావు సుబ్బివంక సందేహ నివారణకోసం ఒక సారిచూచి నిద్రపోతోందని తేల్చుకుని మెల్లిగా స్వర్ణ దగ్గిరికి నడిచాడు. స్వర్ణ అతన్ని ఏమీ అడ్డుపెట్టలేదు. మంచంమీద కూర్చుని, ఆమెవైపుగా వొంగి రాఘవ రావు ఆమె పెదాలలో మాట్లాడుతో, "నాతో వచ్చే స్తావా, నిన్ను పూజిస్తాను" అన్నాడు లాలనగా.

స్వర్ణ అర్థస్ఫూర్తిగా మెరిసే కనుపాపల్ని అటూ ఇటూ తిప్పుతో, "ఒక్కసారికన్న ఎక్కువసార్లు విషం

పుచ్చుకో నక్కర్లేదు చూడు?" అంది అతన్ని బాహు వుల్లో బంధిస్తో.

"మరినన్ను ఇంకే..." అని ఏదో బూతుమాట అన్నాడు రాఘవరావు.

"ఇది అవసరం. ఈ వానరాత్రి వొంటరితనం నాకు చాలా కష్టంగావుంది" అంది గర్వంగా స్వర్ణ.

రాఘవరావు నోరు పెగలక ఆమె వక్షాలమీద వెచ్చగా నిద్ర పోయినాడు ఆ రాత్రికి.

—...—

12

చిరంజీవి కథ

రామచంద్రరావు బీదవాడు అనటానికేమీ సందేహంలేదు. కాని చినిగిన చొక్కానైనా ఉతికి ఇస్త్రీ రుద్దించిగాని వెయ్యకపోవటంచాతనూ తిన్నా తినకపోయినా తిన్నట్టే నటించటంలో నేర్పు చూపించటంలోనూ అతనికి డబ్బున్న వాడల్లె బతకాలని ఉన్న వాంఛ నిస్సందేహంగా ఋజువైంది. రామచంద్రరావు ముప్ఫైరూపాయల సంపాదన పరుడైనా పెళ్ళాం ఏదో ఒకటి "లేదు" అనని రోజు క్యాలెండర్లో లేకపోయినా, ఆ లేమిని బైటికి కనపర్చకపోవడంచేత ఉన్నవాళ్ళల్లో జతకావాలని చూశాడు; లేనివాళ్ళల్లో కలవనూ లేకపోయినాడు.

ఇటువంటి ప్రవృత్తివలన అతడిజీవితం స్వర్గాన్నూహిస్తూన్న నరకంలో బతుకుతున్న వాడల్లే ఉంటూ వొచ్చింది. డబ్బుతో సాధించే సౌఖ్యాలు, డబ్బుతోటే సాధ్యమౌతాయిగాని మరొక రకంగా అందవని రామచంద్రరావుకి స్పష్టంగా తెలుసు; కాని వాటిని ఊహిస్తూ

పొందినట్టే నటించడంలో అతడి ఆత్మ పడేబాధ, అతడి ప్రతి వెకిలి నవ్వులోనూ, అస్పష్టంగా వ్యక్తమవాతూ వచ్చింది.

రామచంద్రరావు భార్యా ఇందుకు సరిపోయిన ఘటమే. కాని, ఆ పద్ధతి వేరు. ఆమెకి దాదాపుగా డబ్బు ఎలా వాస్తోందో ఆలోచించే సంస్కారం లేదు. ఎప్పుడూ గొప్పచీరెలు కట్టాలనీ, డబ్బున్న తన చుట్టాల తోటి తులతూగాలని, భర్తతో నిత్యం పోరాడేది. రామచంద్రరావు ఈ పోరును అణిచి ఉంచాడు అనేక రకాల. అయితే తన భార్య కోర్కెలు తీరాలని అతనికీ వుంది. ప్రయోజనమే లేదుగాని!

* * *

. రామచంద్రరావులో అకస్మాత్తుగా ఒక పరివర్తన వచ్చింది. ఎలాగైనా డబ్బు సంపాయించి తన ఊహాల్ని నిజం చేసుకోవాలని అతడు ప్రయత్నపట్టాడు, అందుకోసం తనేంజెయ్యాలో అతడికి తెలీలేదు. అందుకోసం అతడు ఇంకెవరినన్నా అడిగివుంటే ఎలా వుండేదో; అందుకు అతని పౌరుషం అడ్డం వొచ్చింది. భార్యని అడగడమైనా పౌరుష హీనమే. అతని కాలోచన లేదు. వెనకటి ఆలోచనలకి తోడు ఇదొక యావ తోడైంది. మనిషికి సామాన్యంగా ఏ నలభై ఏళ్ళకోగాని తల నెర

వము. రామచంద్రరావుకి ఆలోచనలతో తల సగం నెరిసింది పాతికేళ్ళకే. అసలు మనిషి కొంచెం చామన చాయగా వున్నప్పటికీ ఇదివరకు (చిన్నప్పుడు) నిగనిగ లాడుతూ వుండేవాడు. ఇప్పుడు మాడి మసిబొగ్గు అయినాడు.

రామచంద్రరావుకి కొంచెం భాషాజ్ఞానం వున్నది. అతను బడిపంతులు అయినప్పటికీ ఇంకా అతనిలో యాంత్రిక దృక్పథం రాలేదు. కొద్దిగా కల్పనాశక్తి కూడా అతనిలో మిగిలివుంది. కారణం అతనెప్పుడు వాస్తవిక జీవితంనించి వేరుపడి ఊహాప్రపంచంలో బతకడమే నేమో !

రామచంద్రరావు ఓ చిన్నకథరాసి పత్రికకు పంపించాడు. ఆ కథకి బహుమతిగా ఓపత్రిక పంపించారు. రామచంద్రరావుకి డబ్బుమీద మోజు రోజురోజుకూ ఎక్కువ కాసాగింది. అతను విరివిగా కథలు రాయటం సాగించాడు. ఓ పత్రిక అతనికి రెండు-మూడు-ఐదు ఇలా డబ్బు పంపసాగింది.

రామచంద్రరావుకి డబ్బుమీద మోజు, పత్రికలకి కథలు రాయటంవల్ల తీరకపోయినా, డబ్బు సంపాయించటానికి ఇదీ ఒక మార్గమేమో నని అతను భ్రమపడిన మాట మాత్రం వాస్తవం. అయితే డబ్బు ఎంతో

కొంత వొస్తున్నది కనుక కథలు రాయటాన్ని అతను ఓ వృషవృత్తిక్రింద జమచేసి కథలు వ్రాయసాగాడు.

* * *

ఒక్కొక్క మనిషియొక్క కొన్నికొన్ని ప్రత్యేక ప్రవృత్తులు ఆ వ్యక్తేగనక కథారచయిత అయితే ఆ రచనల్లో ప్రతిఫలించి తీర్తాయి. రామచంద్రరావు వ్రాసిన కథలు పాఠకులను ఏవో అనూహ్యమైన లోకాలకు తీసుకెళ్ళేవి. రామచంద్రరావు స్వతహాగా ఏనాడూ అనుభవించని సుఖాల్ని, తన పాత్రలచేత అనుభవింపచేసి, పాఠకుల్ని భ్రమింపచేసి, వాళ్ళ ఆదరణని చూరగొన్నాడు. రామచంద్రరావు పక్కింటి అమ్మాయి వంక చూడనైనా సాహసించలేక పోయినప్పటికీ; అతని కథానాయకులు పొరుగింటి అమ్మాయిల్ని, రైళ్ళల్లో, సినిమాల్లో తటస్థ పడ్డవాళ్ళనీ, చాలా ధైర్యంతో, లేవదీసుకు పొయ్యేవాళ్ళు.

రామచంద్రరావు వ్రాసే కథలు ఎల్లప్పుడూ జీవితంనుంచి దూరంగా వుంటూ, పాఠకులకు తియ్యటి కల లొచ్చేటట్టు చేసినై. అతని కథలకి మార్కెట్టు వాల్యూ ఏర్పడ్డది. ఇటువంటికథలు రాయటంలో అతనికున్న నైపుణ్యాన్ని ప్రతిపత్రికా మెచ్చుకుంది. అతని

"ఫాంటాస్టిక్" కథలకీ, "రొమాంటిక్" కథలకీ, ఎక్కడ లేని ఆదరణా ఏర్పడినై.

ఇటువంటి కథలు రాయటానికి అతనికున్న శక్తి ఏమిటా అని ఇతర రాయలేని రచయితలు ఆశ్చర్యపడ్డారు. అతన్నే అడిగారు కూడాను. రామచంద్రరావు మామూలుగా వెకిలినవ్వు నవ్వటంకన్న ఇంకేమీ చెప్ప లేక పోయినాడు.

అట్లాంటి కథలు రాయటానికి అతని ఊహాలన్నీ స్వర్గంలో ఉండటమే కారణం. ఇంకో కారణం, అతని జీవితం నరకప్రాయంగా నిత్యదారిద్ర్యంలో వుండటం. అందుచేతనే, ఆచరణలోనూ, స్వానుభవంలోనూ, సాధ్యంకానివాటిని తియ్యగా, అద్భుతంగా ఊహిస్తూ అతను తననీ, తనజీవితాన్నీ మరచిపోయి 'ఫాంటాస్టిక్' 'రొమాన్టిక్' కథలు రాయగలడేమో! ఈ సంగతి రామచంద్రరావుకి తెలీదు

* * *

అతని ఆదాయంలో చెప్పుకోతగినంత మార్పేమీ రాలేదు; బీడీలుపోయి సిగరెట్లు వచ్చినై; ఎవరికీ తెలియని రామచంద్రరావు అందరికీ తెలిసి అభినందనాలందుకోడం వొచ్చింది. కీర్తిలభించింది. కీర్తి పెరిగినకొద్దీ ఇంకా ఏ దేశంలోనైనా ఐతే రామచంద్రరావు ఆర్థికంగా

నైనా బాగుపడి, వేళకి తప్పకుండా అన్నమన్నా తిని వుంటాను. తిండిలేని జర్నలిజానికి పేరొందిన ఆంధ్ర దేశంలో పుట్టి రామచంద్రరావు కీర్తి మాత్రమే ఆర్జించాడు. ఇందుకోసం పత్రికల వాళ్ళని అనికూడా ప్రయోజనం లేదు. పత్రికలు సరదాకోసం పెట్టి వెట్టిచాకిరీ చెయ్యటమేకాని ఆదాయంకోసం నడుస్తున్నవి కాదు. కథకులకు ఈ మాత్రమైనా డబ్బిస్తున్నారంటే అందులో ఏదో పెద్ద రహస్యం ఉండి వుండాలి.

రామచంద్రరావు డబ్బు కావాలని ఎప్పుడూ పత్రికలకు ఉత్తరాలు రాస్తూ వుండేవాడు. రెండు నెలలకీ, మూడు నెలలకీ వాళ్ళూ పంపించేవాళ్ళు; ఆగిపోయిన పత్రికలు తప్ప.

*　　　*　　　*

రామచంద్రరావు వ్రాసిన ఓకథ చాలా బావుందని సంపాదకుడు వ్రాశాడు. దానికి రూ 15 లు పంపిస్తామనికూడా తెలియజేశాడు. రామచంద్రరావుకి అదే రోజుకి టైఫాయిడ్ ఉధృతంగా వొచ్చింది. అతను జ్వరంలోనూ, తన కథలగురించే కలవరించాడు. కథల్లో 'కళ' గురించి తీవ్రంగా ఉపన్యాసధోరణిలో వాగుతున్నాడు. అతడిభార్య అతనికేగనక ఆస్తి వుంటేవుంటాను, దస్తావేజు రాయించేందుకు ఆదుర్దా పడేవుండేది. అంత ప్రమాదంలో పడింది జ్వరం.

రామచంద్రరావుని చూట్టానికి కొందరు రచయితలు వొచ్చారు. అతనికి వైద్యంచేసే డాక్టరుకూడా అతని పాఠకుడే. ఉచితంగానే చేస్తున్నాడు వైద్యం.

రామచంద్రరావు కథ – గొప్పగా ప్రచురింపబడింది. ఆ పత్రిక కాపీ అతనికి అందిన రోజున రామచంద్రరావుకి వొంటిమీద స్మారకంకూడా లేదు.

స్నేహితులు తలాకాస్త డబ్బిచ్చి వెళ్లారు ఖర్చులకి. అతని కథల్లో పాత్రలు వాస్తవమైనవి కావని, ఆ స్నేహితులు అతనికి వినపడేట్టు అని వెళ్లారు. ఈ మాటలు రామచంద్రరావుకి వినపడ్డాయో లేదో చెప్పలేం. అతనికి టైఫాయిడ్ బహుశా నయంకాకపోవచ్చు. అతనికి డబ్బు అవసరమని అందరూ గుర్తించినా "ఎప్పుడూ డబ్బుడబ్బంటాడు" అని అన్నారు వాళ్లు. చుట్టుపక్కల వాళ్ళేకాదు; పత్రికలవాళ్ళు కూడాను. రామచంద్రరావుకు పంపిన కథ తాలూకు డబ్బు అతని ఉత్తరక్రియలకు అందితీరుతుందని అతనిభార్య ఎదురుచూస్తున్నది. రామచంద్రరావు జీవితంలో ఇంకే డబ్బున్నవాడూ అనుభవించని ఆనందాల్ని ఊహించాడు. అతనికి మరణంగూడా "మరణిస్తున్నాం" అని స్పృహ తెలిసిన స్థితిలో రాకపోవటంకూడా ఒక అదృష్టమనే అతడు భావిస్తాడు, తెలిస్తే.

—...



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA122B158
పుస్తకం పేరు	రక్తస్పర్శ
తారీఖు	29/10/24
ముందు అట్ట	no
వెనుక అట్ట	no
మొత్తం పేజీలు	175
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	186 ,A
లేని పేజీలు	145TO160
తయారు చేసినది	Triveni
పేజీలు విడదీసినది	Triveni
స్కాన్ చేసినది	thogin
పరీక్ష చేసినది	KASIMBI
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good